ప్రజాహితమే మా అభిమతం
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
Telangana
హైదరాబాద్
శనివారం, 22 ఫిబ్రవరి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.
సంపుటి: 16 | సంచిక: 52
పేజీలు: 08 | వెల: రూ.2:00
WWW.SAKSHYAM.COM



## రైతులకు అందుబాటులో ఎరువులు

యూరియా సరఫరాకు కేంద్రానికి తుమ్మల లేఖ
అధికారులతో పరిస్థితులపై సమీక్ష

హైదరాబాద్,ఫిబ్రవరి21(సాక్ష్యం): రైతులకు ఎరువుల కొరత రాకుండా అందుబాటులో ఉంచాలని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏయే ఎరువుల ఎంతెత మిగతా 2 లో..



## పదేళ్లుగా కృష్ణా వాటాల బీఆర్ఎస్ మౌనం

ఇప్పుడేమో విమర్శలు చేస్తున్న నేతలు
మండిపడ్డ ఎమ్మెల్సీ కోదండరామ్

హైదరాబాద్,ఫిబ్రవరి21(సాక్ష్యం): తెలంగాణకు న్యాయంగా దక్కాల్సిన నీటి వాటాను ఇవ్వకుండా కేందప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ, టీజేఎస్ చీఫ్ కోదండరాం ఫైర్ అయ్యారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, టీజేఎస్ తరపున గట్టిగానే నిలదీస్తామని స్పష్టం చేశారు. నాంపల్లిలోని ఆఫీసులో ఆయన మీడిఆయతో మాట్లాడిన మిగతా 2 లో..



# ఎవరి పాలన ఏందో తేలుద్దాం

## కేసీఆర్, మోడీ, నా పాలనపై చర్చచేద్దాం

- కేసీఆర్, కిషన్ రెడ్డిలకు సీఎం రేవంత్ బహిరంగ సవాల్
- పాలమూరు ప్రాజెక్టులను ఎండబెట్టిన ఘనత కేసీఆర్‌దే
- ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా
- మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు
- నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

నారాయణపేట,ఫిబ్రవరి21(సాక్ష్యం): పదేళ్ల బీఆర్ఎస్ పాలన ..11 ఏళ్లు మోదీ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సిఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు.చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావ్.. గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని కొట్టు..మమ్మల్ని మిగతా 2 లో..

మారుమూల ప్రాంతంలో మెడికల్ కాలేజీ నిర్మించుకోవడం ఆనందంగా ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ వైఖరి వల్ల 8 వైద్య కళాశాలల ఏర్పాటు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 వైద్య కళాశాలలు రద్దు కాకుండా కృషి చేశామని, అవసరమైన వసతులు కల్పించి మెడికల్ కాలేజీలను నిలబెట్టుకున్నామని వెల్లడించారు. మెడికల్ కాలేజీలకు అవసరమైన అన్ని వసతులు భవిష్యత్‌లోనూ మెరుగ్గా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నిత్యం మానవత్వంతో నడుచుకోవాల్సిన వృత్తి వైద్య వృత్తి అని, ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ప్రజలకు సేవ చేసేందుకు వినియోగించాలని అన్నారు. నారాయణపేట ఆస్పత్రికి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెడితే సముచితం అని భావిస్తున్నానని తెలిపారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

- నియోజకవర్గానికో పెట్రోల్ బంక్ కేటాయిస్తా
- ఏటా రెండు చీరలు పంపిణీ చేస్తాం
- నారాయణపేట జిల్లా పర్యటనలో సిఎం రేవంత్

నారాయణపేట,ఫిబ్రవరి21(సాక్ష్యం): కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఆలోచనగా చెప్పారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. నారాయణపేటలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోని పెట్రోల్ బంక్‌ను రేవంత్ ప్రారంభించారు. మహిళలో ముఖాముఖీ మాట్లాడిన రేవంత్.. కోటి మంది మహిళలను మహిళా సంఘాల్లో చేర్చుతామని చెప్పారు. ఇందిరా మహిళా శక్తిలో 67 లక్షల మిగతా 2 లో..

## ఇప్పటికే వాటాకు మించి నీటిని వినియోగించిన ఏపీ

- ఇకముందు వాడకుండా నిలువరించండి
- కృష్ణా బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం లేఖ
- కృష్ణా యాజమాన్య బోర్డు భేటీ వాయిదా
- ఏపీ హాజరుకాక పోవడంతో నిర్ణయం

హైదరాబాద్,ఫిబ్రవరి21( ): ఇప్పటికే వాటాకు మించి నీటిని ఉపయోగించుకున్న ఆంధ్రప్రదేశ్.. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయం నుంచి నీరు తీసుకోకుండా నిలువరించాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డును మిగతా 2 లో..



## ప్రపంచ శక్తి కేంద్రంగా భారత్

భారత్ నుంచి ప్రపంచస్థాయి నాయకులు తయారుకావాలి
ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్ష


న్యూఢిల్లీ,ఫిబ్రవరి21(సాక్ష్యం): భారతదేశం నుంచి ప్రపంచస్థాయి నాయకులు తయారుకావాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. రాజకీయాలు, క్రీడలు, కళలు, మీడియా, ఆధ్యాత్మికం, బ్యూరోక్రసీ, వ్యాపారం సహా అన్ని రంగాల నుంచి ప్రపంచ స్థాయి లీడర్లు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మిగతా 3 లో..




## ఫిర్యాదుదారు చనిపోతే విచారణ ఎలా చేస్తాం?

మేడిగడ్డ బ్యారేజీ ఘటనపై హైకోర్టు వ్యాఖ్యలు
భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలి
హైకోర్టును ఆశ్రయించిన కేసీఆర్, హరీశ్‌రావు

హైదరాబాద్,ఫిబ్రవరి21(సాక్ష్యం): మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనపై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను సవాలు చేస్తూ కేసీఆర్, హరీశ్ రావులు ఈ పిటిషన్ దాఖలు చేశారు. గతంలో మేడిగడ్డ బ్యారేజీ లోపాల విషయంలో ఫిర్యాదు చేసిన రాజలింగమూర్తి మృతి చెందినట్లు మీడియా ద్వారా తెలిసిందని, ఫిర్యాదుదారు చనిపోయిన తర్వాత విచారణ ఎలా నిర్వహిస్తామని తెలంగాణ హైకోర్టు వ్యాఖ్యానించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా విచారణ నిర్వహించొచ్చని మిగతా 3 లో..



## జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం

పోటీ నుంచి తప్పకున్న బీఆర్ఎస్

హైదరాబాద్,ఫిబ్రవరి21(సాక్ష్యం): జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు నామినేషన్‌ను ఉపసంహరించుకోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. బలం లేకపోవడంతో స్టాండింగ్ కమిటీ ఎన్నికలకు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీలో 15 మంది సభ్యులకు గాను 17 నామినేషన్లు దాఖలయ్యాయి. ఎఐఎంఐ నుంచి 8 మంది, మిగతా 2 లో..

## తాజ్ బంజారాకు జీహెచ్ఎంసీ షాక్

పన్ను కట్టనందకు హోటల్ సీజ్

హైదరాబాద్,ఫిబ్రవరి 21(సాక్ష్యం): హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన తాజ్ బంజారా హోటల్‌కు జీహెచ్ఎంసీ అధికారుల షాక్ ఇచ్చారు. హైదరాబాద్ బంజారాహిల్స్ తాజ్ బంజారా హోటల్‌ను జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. గత రెండేళ్లుగా పన్ను చెల్లించకపోవడంతో ఈ మేరకు అధికారులు సీజ్ చేశారు. పన్ను చెల్లించాలని పలు మార్లు నోటీసులు ఇచ్చినా హోటల్ యాజమాన్యం స్పందించలేదు. దీంతో అధికారులు హోటల్‌ను సీజ్ చేశారు. మొత్తం రూ. కోటి 47 లక్షల టాక్స్ పెండింగ్ ఉందని, పన్ను చెల్లించాలని.. జీహెచ్ఎంసీ అధికారులు 5 సార్లు మిగతా 2 లో..



## కాంగ్రెస్‌కు భారీ షాక్

పార్టీకి కోనేరు కోనప్ప రాజీనామా

హైదరాబాద్,ఫిబ్రవరి21(సాక్ష్యం): తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు ఇమడలేకపోతున్నారు. బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన కోనేరు కోనప్ప.. కొన్ని నెలలకే ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. ఇక నుంచి స్వతంత్రంగా ఉంటానని ప్రకటించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతకు ప్రకటించలేదు. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్నకు మిగతా 2 లో..

## పదేళ్లపాటు తెలంగాణను దోచకున్న కేసీఆర్

తన కుటుంబాన్ని బంగారు మయం చేసుకున్నారు
మార్పు తెస్తానని హామీలిచ్చిన రేవంత్.. అమలులో విఫలం
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే విజయమన్న కిషన్ రెడ్డి

మెదక్,ఫిబ్రవరి21(సాక్ష్యం): ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం తథ్యమని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. బిజెపి మాత్రమే తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను కేసీఆర్ కుటుంబమంతా దోచుకుందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చేసుకున్నారని విమర్శించారు. మిగతా 2 లో..





## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

- గాంధీభవన్ దాకా వచ్చిన వారు మీ ఇంటికీ వస్తారు
- ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు
- మాజీమంత్రి హరీష్‌రావు విమర్శలు

హైదరాబాద్,ఫిబ్రవరి21(సాక్ష్యం): అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ మిగతా 3 లో..

## సంపాదకీయం

### నేతల విద్యుత్ పాపాలు !

మసిపూసి మారేడుకాయ చందంగా ఇప్పుడు విద్యుత్ వ్యవస్థ తయారయ్యింది. పట్టణం, గ్రామాల్లో విద్యుత్ కోతలతో రైతులు, సామాన్య ప్రజానీకం నిత్యం కష్టాలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సి ఉంది. అప్పుడే సమస్యలు తీరుతాయి. గత కెసిఆర్ ప్రభుత్వం నిరంతర విద్యుత్ పేరుతో ఊదరగొట్టింది. అప్పులు చేసి విద్యుత రంగాన్ని కుప్పచేసిన వారు ఇప్పుడు మొసలు కన్నీరు కారుస్తు న్నారు నిజానికి విద్యుత్ బిల్లులు,విద్యుత్ కోతలు ముందునుంచీ తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఇరు తెలుగు రాష్ట్రాల్లో వివిధ విద్యుత్ సమస్యలు వేధిస్తున్నాయి. గతంలో ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోలేదు.లోపాలు బయటకు రాకుండా... లోపాల వార్తలను ప్రచురించ కుండా కట్టడి చేయించింది. ఇప్పుడేమో గతంలో అధికారంలో ఉన్న పార్టీ గగ్గోలు పెడుతున్నది. విద్యుత్ అందక ఆందోళనలు చేసిన రైతులు అప్పుడూ ఉన్నారు.. ఇప్పుడు కూడా ఉన్నారు. ఇప్పుడు అవే వార్తలను బలంగా ప్రచారం చేస్తున్న తీరు గత పాలకుల దుర్నీతిని తెలియ చేస్తోంది. తెలంగాణలో బెటర్‌మెంట్ ఛార్జీలతో షాక్‌లు ఇచ్చారు. విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచేశారు. ఇక ఎపిలో వ్యవసాయ మోటర్లకు మీటర్లు బిగించడంతో పాటు..విద్యుత్ కోతలు ఆందోళనకు గురి చేస్తున్నాయి.. ఛార్జీల పెంపు ఇప్పటికే తడిసి మోపెడు చేశారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పినా నష్టాలను తట్టుకోలేని విధంగా తయారు చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు ఆందోళన కలిగించేలా ఉన్నాయి. వినియోగదారులకు దిమ్మతిరిగేల బిల్లులు వస్తున్నాయి. ఒక్కసారిగా వేల రూపాయల విద్యుత్ బిల్లులు చూసి వినియోగదారులు షాక్‌కు గురవుతున్నారు. కోలుకోలేని విధంగా విద్యుత్ చార్జీలు అప్పుడే పెంచేసారు.. విద్యుత్ వినియోగంలో పెరిగిన లోడ్‌కు సంబంధించి డెవలప్‌మెంట్ చార్జీల రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌లు వసూలు చేయడం వంటివన్నీ చేసేశారు. దీనిని కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సవరించాల్సి ఉంది. కిలోవాట్ లోడ్ జీఎస్‌టీతో కలుపుకుని సుమారు రూ.1500 డెవలప్‌మెంట్ చార్జీలు వడ్డించినట్లు నాటి విద్యుత్‌శాఖ అధికారులు చెప్పారు. బాయిలకాడ మీటర్లు పెట్టమని చెబుతూ వచ్చిన కెసిఆర్..ఇలా గృహ వినియోగ దారులపై ఎడాపెడా ఛార్జీలు వేసి ముక్కు పిండి వసూలు చేయించారు. ఘనత వహించిన పాలకుల కాలంలో వందల్లో వచ్చే బిల్లులు వేల రూపాయల్లో వచ్చాయి. వివిధ ఛార్జీల పేరుతో అదనపు బాదుడు సామాన్య, మధ్య తరగతి ప్రజలను షాక్‌కు గురిచేసాయి. వీటిని సవరించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎపిలో కూడా జగన్ హయాంలో విద్యుత్ చార్జీల భారం మోపారు. వాటిని కూడా అధికారంలోకి వచ్చిన టిడిపి సవరించడం లేదు. ఇళ్లలో ప్రతినెల రూ.200 నుంచి రూ.500లోపు విద్యుత్ బిల్లులు వస్తుండేవి. డెవలప్‌మెంట్ చార్జీలు ఒక్కసారి మాత్రమే వస్తాయని అవి తప్పనిసరిగా కట్టాల్సి ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ భారం ఇప్పటికీ పడుతూనే ఉంది. ఇక ఎపిలో పరిస్థితి మరోలా ఉంది. పల్లెల్లో ఎప్పుడంటే అప్పుడు విద్యుత్ కట్ అవుతోంది. 9గంటల వ్యవసాయ విద్యుత్ అమలు కావడం లేదని రైతులు వాపోతున్నారు. విద్యుత్ కోసం రాత్రిళ్లు రైతులు పొలాల వద్ద పడిగాపులు పడుతున్నారు. లోడ్ పెరగడమే కారణం అంటున్న అధికారులు జిల్లాల్లో అనధికార విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో ... ఎప్పుడు పోతుందో తెలియక ప్రజలు అల్లాడుతున్నారు. ముఖ్యంగా సమాచారం ఇచ్చేవారు లేకపోవడం తో విద్యుత్ మోటార్ల వద్ద రైతులకు కాలం గడుపుతున్నారు. వేసవి ప్రారంభం కాకుండానే ఇలా ఉంటే మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కాలం కావడంతో పట్టించుకునే వారు కరువయ్యారు. చిన్న పరిశ్రమలకూ విద్యుత్ కష్టాలు తప్పడం లేదు. పూర్తిస్థాయిలో వరిసాగుకు నీరు అందటం లేదు. రాత్రిపూట ఫీడర్లు, సబ్‌స్టేషన్ల వారీగా కరెంటు ఇవ్వడంతో రైతులు వంతుల వారీగా రాత్రిపూటే పొలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇకపోతే గ్రామీణ ప్రాంతాల్లో అనధికార విద్యుత్ కోతలను అమలు చేశారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగం అనూహ్యంగా పెరిగిన సందర్భాల్లో గృహ విద్యుత్ వినియోగదారులకు సాయంత్రం, రాత్రి సమయాల్లో గంటనుంచి రెండుగంటల పాటు అనధికార కోతలు విధిస్తున్నారు. విద్యుత్ లోడ్ పెరిగిన సమయంలో అందుకు అనుగుణంగా డివిజన్ల వారీగా కోతలు విధిస్తున్నారు. రాబోయే రోజుల్లో ఈ కోతలు మరింత పెరిగే అవకాశముందని అధికార వర్గాల సమాచారం. వ్యవసాయ సర్వీసులకూ గంటనుంచి రెండు గంటలపాటు అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు పగటిపూట 9 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న ప్రభుత్వ ప్రకటనలు క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండటం లేదని చెబుతున్నప్పటికీ చిన్నతరహా పరిశ్రమలకు కోతల బెడద తప్పటం లేదు. దీనితో రైతులకు తీవ్ర ఇక్కట్లు తప్పడం లేదు. రబీలో మొక్కజొన్న, జొన్న పంటలూ అధికంగా సాగు చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 5గంటలకే కుదిస్తే ఎలాగని రైతులు మండిపడుతున్నారు. గ్రామీణ ప్రాంతంలో 5 గంటల నుంచి 8 గంటలపాటు విద్యుత్ కోత విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు గ్రామాల్లో లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. వ్యవసాయపంపు సెట్లకు ఉదయం 9గంటల విద్యుత్ సరఫరా చేయాల్సివుంది. అది సక్రమంగా అమలు కాకపోవడంతో మొక్కజొన్న, తెల్లజొన్న, అపరాల సాగుకు వ్యయ ప్రయాసలకోర్చి నీరు పెట్టుకోవాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పట్టణ ప్రాతాల్లో రోజుమార్చి రోజు ఏదో ఒక ప్రాంతంలో విద్యుత్ లైన్ల మరమ్మతులు చేస్తున్నారు. దీనితో ఐదు గంటలపాటు సరఫరా నిలిపివేస్తున్నారు. వేసవి ప్రారంభం ముందే కోతలు మొదలయ్యాయని ముందు ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఎవరి పాలన ఏందో తేలుద్దాం

మొదటిపేజీ తరువాయి..

కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాద్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నె÷-టటెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు. ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాదని సీఎం అన్నారు. ఇకపోతే ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని వేల కోట్లయినా ఖర్చుచేస్తానన్నారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో మెడికల్ కాలేజీ,హాస్టల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..70 ఏండ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లా వ్యక్తికి సీఎం అయ్యే అవకాశం వచ్చింది. జిల్లా అభివృద్ధి కోసం చేయాల్సినవన్నీ చేస్తా. నా జిల్లా అభివృద్ధి కోసం ఎన్నివేల కోట్ల రూపాయలైనా రాష్ట్ర బడ్జెట్లో కేటాయిస్తా. జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా. ఇక్కడి మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని అదేశిస్తున్నా అని రేవంత్ అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పర్ణికా ఓ డాక్టర్ కావడం ఇక్కడి మెడికోల అదృష్టమన్నారు. మీ అవసరాలు ఎంఎల్ఏ కు చెప్పాల్సిన పనిలేదు. ఈ వృత్తి ఓ మానవీయ దృక్పథంతో చేయాల్సిన పని. ఇక్కడి పారా మెడికల్ సిబ్బందికి మిడిల్ ఈస్ట్ లో చాలా డిమాండ్ ఉంది.. ఆ కోవలో కూడా మీ ఉపాధి కోసం ప్రభుత్వం ఆలోచిస్తుంది. జీవితంలో ఇది చాలా కీలక సమయం.. మీరు వినియోగించుకుని చదువులో రాణించాలి. పేదలకు నాణ్యమైన వైద్యంఅందాలి. మారుమూల గ్రామాల పేదలకు వైద్య సేవలందిస్తాం. టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ లేకుండా గొప్ప డాక్టర్లు కాలేరు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని అంబేద్కర్ చెప్పారు. మెడికల్ కాలేజీలకు నిధుల లోటు రానివ్వం అని రేవంత్ అన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

మంది ఉన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం. 1000 మెగావాట్ల సోలార్ పవర్ ను మహిళా సంఘాలకు అప్పగించాం. మహిళా సంఘాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తాం. శిల్పారామం పక్కనే పెద్ద వ్యాపార కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. మహిళా సంఘాలు ఆర్థికంగా మరింత ఎదగాలి. గత ప్రభుత్వం మహిళా సంఘాలను పట్టించుకోలె. 1000 కోట్లతో మహిళా సమాఖ్య సభ్యులకు చీరలు ఇస్తాం. మహిళలు ఆత్మగౌరవంతో బతకాలనే ఏడాదిలో రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించాం. గత ప్రభుత్వం మామూలు చీరలు ఇచ్చేది..మేం నాణ్యమైన చీరలు ఇస్తాం అని రేవంత్ అన్నారు. రాష్ట్ర,కేంద్రం ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో ఉండాలి. ఎన్నికలప్పుడే రాజకీయాలు..మిగతా టైంలో అభివృద్ధి కోసం కలిసి పనిచేయాలన్నారు. నియోజకవర్గానికి ఒక్కమహిళా సమాఖ్యకు పెట్రోల్ బంక్ ఇస్తాం అన్నారు. కోటి మంది మహిళలతో ఓఆర్ఆర్ దగ్గర భారీ ప్రదర్శన చేద్దాం రండి అని రేవంత్ పిలుపునిచ్చారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఏడాదికి రెండు చీరలు అందజేస్తామని ప్రకటించారు. నారాయణపేట జిల్లా పర్యటనలో భాగంగా అప్పక్‌పల్లెలో మహిళా సమాఖ్య పెట్రోల్ బంక్‌ను సీఎం ప్రారంభించారు. అనంతరం మహిళలతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళా సమాఖ్యలో మొత్తం 67లక్షల మంది ఉన్నారు. ఈ సభ్యులకు ఇకపై రూ. 1000 కోట్ల ఖర్చుతో ఏడాదికి రెండు మంచి చీరలు ఇస్తాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. శిల్పారామం వద్ద మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ఏర్పాట్లు చేశాం. వెయ్యి మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంటును మహిళలు నిర్వహించబోతున్నారు. తొలుత ప్రతి జిల్లాలో ఒక చోట ప్రభుత్వ భూముల్లో మహిళా సమాఖ్యలకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తాం. ఆ తర్వాత అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక్కటైనా ఉండేలా చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో స్కూళ్ల నిర్వహణ బాగుండేలా మహిళలు చర్యలు తీసుకోవాలి. ఉపాధ్యాయులు లేకపోయినా, వసతులు సరిగా లేకపోయినా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లండి. నిధులు నేనిస్తా.. నిర్వహణ మీ చేతుల్లో ఉంటుంది. నిధులు ఇచ్చినా నిర్వహణ బాగాలేకపోతే ప్రయోజనం ఉండదు. గుడిని ఎంత పవిత్రంగా నిర్వహిస్తున్నామో బడి కూడా అలాగే నిర్వహించాలని రేవంత్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి, జూపల్లి, సీతక్క, దామోదర రాజనర్సింహ, సిఎస్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్లపాటు తెలంగాణను దోచకున్న కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో మార్పు తెస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చినా,ఆచరణలో అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. ప్రకటనలు ఫస్ట్ పేజీల్లో ఉన్నాయి.. పనులు మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మంత్రుల్లో సఖ్యత లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుందని జోస్యం చెప్పారు. శుక్రవారం మెదక్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాత్రమే అన్ని స్థానాలకు పోటీచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని ఆరోపించారు. రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని.. మిగిలిన యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని మండిపడ్డారు. ప్రతి దళిత కుటుంబానికి రూ 12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డీఏలపై రేవంత్ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పోయి రేవంత్ వచ్చిన కూడా ప్రజల బతుకులు మారడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అవినీతికి పెద్దపీట వేశారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో మంచి పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో మంచి పాలన రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఇప్పటికే వాటాకు మించి నీటిని వినియోగించిన ఏపీ

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ప్రభుత్వం మరోమారు కోరింది. శుక్రవారం తలపెట్టిన బోర్డు ప్రత్యేక సమావేశం వాయిదా పడిన తరుణంలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, నాగార్జున సాగర్ చీఫ్ ఇంజినీర్ అజయ్ కుమార్.. జలసౌధలో కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రాహుల్ బొజ్జా.. బోర్డుకు లిఖితపూర్వకంగా లేఖ అందించారు. ఏపీ ఇప్పటికే వాటాకు మించి నీటిని వాడుకొందన్న తెలంగాణ అధికారులు.. ఇక నుంచి ఉమ్మడి జలాశయాల నుంచి ఏపీ నీటిని తీసుకోరాదని తెలిపారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి ఏపీ నీటిని తీసుకోకుండా నిలువరించాలని డిమాండ్ చేశారు. మే నెల వరకు తెలంగాణకు 107 టీఎంసీల నీరు ఇవ్వాలని బోర్డుకు ఇండెంట్ ఇచ్చారు. ఇవాళ జరగాల్సిన ప్రత్యేక సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ కోరినందున, ఆ రోజు సమావేశంలో చర్చించే వరకు శ్రీశైలం, సాగర్ నుంచి ఏపీ నీటిని తీసుకోకుండా చూడాలని తెలంగాణ అధికారులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పదేపదే విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ బోర్డు తగిన విధంగా స్పందించడం లేదని తెలంగాణ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. కేంద్ర మంత్రి నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ అమలు చేయడం లేదని వ్యాఖ్యానించినట్లు సమాచారం. కృష్ణా నది యాజమాన్య బోర్డు ప్రత్యేక, అత్యవసర సమావేశం వాయిదా పడింది. సమావేశానికి తాము హాజరుకాలేమని, వాయిదా వేయాలని ఏపీ అధికారులు కోరారు. దీంతో సమావేశాన్ని సోమవారానికి బోర్డు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరుగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించామని అధికారులు వెల్లడించారు. కాగా, శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి కృష్ణా నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా తరలిస్తున్నదని, వెంటనే అడ్డుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేశారు. రెండు ప్రాజెక్టుల పరిధిలో 35 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో బోర్డు చైర్మన్ అతుల్



జైన్ అధ్యక్షతన శుక్రవారం మధ్యాహ్నం సమావేశం ఏర్పాటు చేసింది. అయితే ఏపీ విజ్ఞప్తితో సమావేశం వాయిదాపడింది. అయితే కృష్ణా, గోదావరి జలాలను ఏపీ తరలించుకుపోతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించిన విషయం తెలసిందే. 666 టీఎంసీలకు గాను ఏపీ ఇప్పటికే 657 టీఎంసీలను వినియోగించుకున్నదని, తెలంగాణకు 343 టీఎంసీలకు గాను 220 టీఎంసీలు మాత్రమే వినియోగించుకోవడం ప్రభుత్వ అసమర్థతేనని మండిపడ్డారు. ఇప్పటికైనా సర్కారు కండ్లు తెరిచి రైతుల పంటలు కాపాడలంటే తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు నీటి విడుదలను వెంటనే బంద్ చేయించాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌కు భారీ షాక్

మొదటిపేజీ తరువాయి..

మద్దతుగా ఉంటానని ప్రకటించారు. గతేడాది మార్చి 6న సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కోనప్ప ఆ పార్టీలో ఇమడలేకపోయారు. కాంగ్రెస్ లో అంతర్గత రాజకీయాలు ఎక్కువగా ఉండటం.. తనను పట్టించుకోకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఓ సారి బీఎస్పీ తరపున కూడా గెలిచిన ఆయన తర్వాత బీఆర్ఎస్ లో చేరి మరోసారి గెలిచారు. అయితే గత ఎన్నికల్లో బీజేపీ సిర్పూర్ లో విజయం సాధించింది. బీఎస్పీ తరపున ప్రవీణ్ కుమార్ పోటీ చేయడంతో భారీగా ఓట్లు చీలి ఆయన ఓడిపోయారు. ప్రవీణ్ కుమార్ కూడా పరాజయం పాలయ్యారు. తర్వాత ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ చేరడంతో అసంతృప్తికి గురైన కోనేరు కోనప్ప.. కాంగ్రెస్ లో చేరారు. అయితే కాంగ్రెస్ లో చేరినప్పటికీ.. తాను చెప్పిన పనులను మంజూరు చేయకపోవడంతో పాటు గతంలో నియోజకవర్గానికి తాను తీసుకువచ్చిన పనులు సైతం రద్దు చేస్తుండటంతో ఆయన అసంతృప్తికి గురయ్యారు. కాంగ్రెస్ నేత ఎమ్మెల్సీ దండే విఠల్ సైతం ఇక్కడ రాజకీయంగా పాగా వేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప, దండే విఠల్ మధ్య

మొదటిపేజీ తరువాయి..

ప్రచ్ఛనయుద్ధం సాగుతోంది. నిన్న మొన్నటి వరకు ఉప్పు, నిప్పులా ఉన్న కోనేరు కోనప్ప, ఆయన అల్లుడు శ్రీనివాస్ కలిసిపోయారు. కోనప్ప రాజకీయంగా ముందుకు సాగాలని చూసినా దండే విఠల్ కు పదవి ఉండటం, కోనప్పకి అలాంటిదేమీ లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది. అదే సమయంలో అధిష్టానం నుంచి సరైన మద్దతు లేకపోవడంతో ఏం చేయాలో ఆలోచనలో పడ్డారు. ఇటీవల ఓ సభలో తాను వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఏ రాజకీయ నిర్ణయమైనా ప్రజల ముందే తీసుకుంటానని స్పష్టం చేశారు. కేసీఆర్ దేవుడిలా వంతెన, రోడ్లు, అభివృద్ధి పనులు మంజూరు చేస్తే వాటిని రద్దు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వంలోని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేరు కోనప్ప తిరిగి బీఆర్ఎస్ పార్టీకి దగ్గరయ్యే అవకాశం ఉందంటూ రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. అయితే ఆయనకు టిక్కెట్ గ్యారంటీ ఉంటేనే ఆ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నాయి. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వస్థలం సిర్ఫూర్ కాకపోయినా అక్కడి నుంచే రాజకీయం చేస్తున్నారు. ఆయనను వేరే ప్రాంతానికి పంపించి తనకు సిర్ఫూర్ ఇస్తే బీఆర్ఎస్ లో చేరుతానని ఆయన ప్రకటించే అవకాశం ఉంది. ఈ అంశంపై బీఆర్ఎస్ నేతలు నిర్ణయం తీసుకోనున్నారు.

## ట్రంప్ ఆరోపణలపై కూపీ లాగుతున్న ప్రభుత్వం

ఎ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి21(సాక్ష్యం): భారత్‌లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ రూ.182 కోట్ల నిధులను కేటాయించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారయి. దీనిపై ప్రభుత్వం కూపీ లాగే పనిలో పడింది. ఈ వ్యవహారంపై తాజాగా భారత ప్రభుత్వం స్పందించింది. ఓటింగ్‌ను పెంచడం ద్వారా భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు యూఎస్ఎయిడ్ ప్రయత్నించిందనే వార్తలు తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయని పేర్కొంది. దీనిపై సంబంధిత విభాగాలు దృష్టి సారించాయని వెల్లడించింది. యూఎస్ కార్యకలాపాలు, నిధులకు సంబంధించి అమెరికా ప్రభుత్వ యంత్రాంగం వెల్లడించిన సమాచారాన్ని చూశాం. అవి తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం ఆందోళనలకు దారితీశాయి. ఈ దశలో దీనిపై బహిరంగంగా మాట్లాడటం తొందరపాటే అవుతుంది. సంబంధిత అధికారులు ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్నారు. పూర్తి సమాచారం వచ్చిన తర్వాతే దీనిపై మరిన్ని వివరాలు వెల్లడిస్తాం' అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు.ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత వివిధ దేశాలకు అమెరికా చేసే సాయంపై పునఃసమీక్ష చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా యూఎస్ఎయిడ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు

అవసరమో స్టాక్ పెట్టుకోవాలన్నారు. అరాష్ట్రంలో ఎరువుల సరఫరా లభ్యతపై రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయశాఖ సంచాలకులు మాట్లాడుతు, గత 5 సంవత్సరాల్లో అత్యధికంగా 2022-23 యాసంగిలో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం ఉన్నదని, దానిని ప్రామాణికంగా తీసుకొని, అంతకంటే ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంచేటట్టు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 1 నుండి ఇప్పటిదాకా కేంద్రం నుండి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా ప్రణాళికలు ఇవ్వగా, కేవలము 6.73 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా కాబడినదని, ఇదే విషయాన్ని సీజన్ ఆరంభములో కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లగా, మన రాష్ట్ర అవసరాలను పరిగణలోకి తీసుకొని ఎప్పటికప్పడు సరఫరా చేసే బాధ్యత తమదని కేంద్రం నుండి భరోసా వచ్చినప్పటికి కేవలం ఫిబ్రవరి మాసములోనే 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా రావడం జరిగిందని తెలిపారు. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్1 న ప్రారంభనిల్వలు 3.08 లక్షల మెట్రిక్ టన్నులను జాగ్రత్తగా సరఫరా చేస్తు, రాష్ట్రం మొత్తం మీద రైతుల అవసరాలకు తగ్గట్టు ఇప్పటిదాకా సరఫరా చేయడం జరిగిందని, ఇకముందు కూడా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 1.30 లక్షల మెట్రిక్ టన్నులను అవసరాల మేరకు ఆయా జిల్లాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదే సమయంలో మన రాష్టానికి ఈ నెలలో రావాల్సిన యూరియాను వెంటనే ఇతర కంపెనీల ద్వారా సరఫరా చేయుటకు కేంద్ర రసాయనాలు ఎరువుల శాఖ మంత్రిని లేఖ ద్వారా తిరిగి కోరడం జరిగింది. మన రాష్టానికి కేటాయించిన ఎరువులను సరఫరా చేయుటకు కేంద్రంతో ఎప్పటికప్పడు సంప్రదింపులు జరుపుతున్నామని, కావున రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి అవసరం మేరకే కొనుగోలు చేయాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి రైతులను కోరడం జరిగింది. సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు శ్రీ గోపి , కమిషనరేట్ అధికారులు పాల్గొన్నారు.

## పదేళ్లుగా కృష్ణా వాటాల బీఆర్ఎస్ మౌనం

మొదటిపేజీ తరువాయి..

ఆయన.. 'తెలంగాణ ఉద్యమానికి మూల కారణాలైన వాటిలో నీళ్ల పంపకం ఒకటి. కృష్ణాజలాల నీటి వివాదంపై గత పదేండ్లు అధికారంలో ఉండి కూడా మాట మాట్లాడకుండా ఉన్న బీఆర్ఎస్ నేతలు.. ఇపుడు ప్రతిపక్షంలోకి వచ్చేసరికి తాము పోరాటం చేస్తామని ముందుకు రావడం హాస్యాస్పదంగా ఉంది.. . గత పదేండ్లలో మీరు మౌనం వహించడం వల్లే.. ఈరోజు ఈ పరిస్థితి ఏర్పడింది' అని మండిపడ్డారు.తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని ఎమ్మెల్సీ, టీజేఎస్ చీఫ్ కోదండరాం తెలిపారు. కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీగా అశోక్ కు, నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానంలో గోపాల్ రెడ్డికి మద్దతిస్తామన్నారు.

## తాజ్ బంజారాకు జీహెచ్ఎంసీ షాక్

మొదటిపేజీ తరువాయి..

నోటీసులు ఇచ్చిన హోటల్ యాజమాన్యం స్పందించక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా హోటల్ నిర్వాహకులు జీహెచ్ఎంసీకి పన్ను బకాయిలు చెల్లించలేదు. దీనిపై పలుమార్లు నోటీసులు ఇచ్చారు. అయినా హోటల్ నిర్వాహకుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పరిస్థితి గమనించిన జీహెచ్ఎంసీ అధికారులు శుక్రవారం ఉదయం హోటల్‌ను సీజ్ చేశారు. హైదరాబాద్ సిటీలో ఫేమస్ అయిన.. నిత్యం బిజీగా ఉండే తాజ్ బంజారా హోటల్‌కు సెలబ్రెటీలు ఎక్కువగా వస్తుంటారు. క్రికెటర్లు ఎప్పుడు వచ్చినా ఈ హోటల్‌లో బస చేస్తుంటారు. అలాగే దేశంలోని కీలక రాజకీయనేతలు హైదరాబాద్ వచ్చినప్పుడు ఇక్కడే స్టే చేస్తారు. పార్టీ సమావేశాలకు అనుకూలంగా ఉండడంతో ఎక్కువ మంది ఈ హోటల్ వైపు మొగ్గుచూపుతారు. అటాంటి హోటల్ సీజ్ కావడం గమనార్హం..

## జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం

కాంగ్రెస్ నుంచి ఏడుగురు, బీఆర్ఎస్‌కు చెందిన ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే ఇద్దరు బీఆర్ఎస్ కార్పొరేటర్లు తమ నామినేషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. దీంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. 15 మంది స్టాండింగ్ కమిటీలో ఎంఐఎం నుంచి 8, కాంగ్రెస్ నుంచి 7 సభ్యులు ఉండనున్నారు.గతంలో బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేయగా....అధిష్టానం ఆదేశంతో నామినేషన్లు విత్ డ్రా చేసుకున్నారు. గత పదేళ్లుగా స్టాండింగ్ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం అవుతూ వస్తున్నాయి. అలాగే గత పదేళ్లలో తొలిసారి కాంగ్రెస్ కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో చోటు దక్కించు కున్నారు. ÷ూగా.. జీహెచ్ఎంసీలో మొత్తం 150 మంది కార్పొరేటర్లు ఉంటే అందులో 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులను ప్రతీ ఏడాది ఎన్నుకోవడం జరుగుతుంది. జీహెచ్ఎంసీలో పాలనాపరంగా, కొత్త ప్రాజెక్ట్‌లకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలని అనుకున్నా మేయర్, డిప్యూటీ మేయర్ అనంతరం ఈ 15 మంది స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎంతో కీలకం. గడిచిన పదేళ్ల వ్యవధిలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగలేదు.

# ఫిర్యాదుదారు చనిపోతే విచారణ
# ఎలా చేస్తాం?

**మొదటిపేజీ తరువాయి..**

ఈ మేరకు కర్ణాటక హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులున్నాయని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. వాదనలు వినిపించడానికి గడువు కావాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావు కోరడంతో తదుపరి విచారణను హైకోర్టు సోమవారానికి(ఫిబ్రవరి 24)కి వాయిదా వేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవడానికి నాసిరకం నిర్మాణాలు, సరైన డిజైన్ లేకపోవడమే కారణమని భూపాలపల్లికి చెందిన రాజలింగమూర్తి అనే వ్యక్తి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణను స్వీకరిస్తున్నట్లు జిల్లా కోర్టు గతేడాది జులై 10న ఉత్తర్వులు జారీ చేసింది. కేసీఆర్, హరీశ్ రావుతో పాటు మరికొంత మందికి నోటీసులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేసీఆర్, హరీశ్ రావులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఫిర్యాదుదారు రాజలింగమూర్తి మొదట భూపాలపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రైవేటు పిటిషన్ దాఖలు చేయగా దానిని కొట్టేశారని, ఆ తర్వాత జిల్లా కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారని కేసీఆర్ తరఫు న్యాయవాది గత విచారణ సందర్భంగా కోర్టుకు తెలిపారు. జిల్లా కోర్టుకు విచారణ పరిధి లేకున్నా ఉత్తర్వులు జారీ చేశారని వాదించారు. కేసీఆర్ తరఫు న్యాయవాది వాదనతో ఏకీభవించిన హైకోర్టు, జిల్లా కోర్టు ఉత్తర్వులను సస్పెండ్ చేసింది. కేసీఆర్ పిటిషన్‌పై ఈరోజు హైకోర్టులో జరిగిన వాదనల సందర్భంగా జిల్లా కోర్టులో ఫిర్యాదుచేసిన రాజలింగమూర్తి మృతి చెందినట్లు కేసీఆర్ తరఫు న్యాయవాది కోర్టుకు దృష్టికి తీసుకెళ్లారు. ఈ పిటిషన్‌పై ఇక విచారణ అవసరం లేదని న్యాయమూర్తి అన్నారు.ఒకవేళ కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసినా తిరిగి భూపాలపల్లి జిల్లా కోర్టులో విచారణ నిర్వహించాల్సి ఉంటుందని ప్రస్తావించగా, అక్కడ ఫిర్యాదు చేసిన వ్యక్తే మృతి చెందినప్పుడు ఇక విచారణ ఎలా? నిర్వహిస్తారని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఫిర్యాదుదారు మృతి చెందినా విచారణ కొనసాగించిన తీర్పులున్నాయని పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించడంతో హైకోర్టు తదుపరి విచారణను 24వ తేదీకి వాయిదా వేసింది.మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తుపై స్టే ఎత్తివేయాలని పంజాగుట్ట పోలీసులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. స్థిరాస్తి వ్యాపారి చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో హరీష్‌రావు, రాధాకిషన్‌రావులపై గతంలో కేసు నమోదైంది. ఫోన్ ట్యాపింగ్ చేశారన్న చక్రధర్ ఫిర్యాదుతో పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్ కొట్టివేయాలని హరీశ్‌రావు, రాధాకిషన్ రావు వేర్వేరు పిటిషన్లు వేశారు.హరీశ్‌రావు, రాధాకిషన్ రావులను అరెస్ట్ చేయొద్దని ఇప్పటికే హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసులో గతంలో పంజాగుట్ట పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. హైకోర్టులో విచారణ ఉండగానే అరెస్టు చేస్తున్నారని హరీష్ రావు లాయర్ కోర్టులో వాదనలు వినిపించారు. దర్యాప్తుపై స్టే ఎత్తివేయాలన్న పోలీసుల పిటిషన్‌పై విచారణను హైకోర్టు 27వ తేదీకి వాయిదా వేసింది. బంజారాహిల్స్, ముషీరాబాద్ పీఎస్‌లలో నమోదైన కేసులపై విచారణను కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యే ముఠా గోపాల్ దాఖలు చేసిన పిటిషన్లపై హైకోర్టు శుక్రవారం విచారణ చేపట్టింది. బిల్డర్, కాంట్రాక్టర్ల నుంచి సీఎం రేవంత్ రెడ్డి రూ. 25 వందల కోట్ల వసూలు చేసి ఢిల్లీకి పంపారని కేటీఆర్ ఆరోపించారు. కేటీఆర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ కార్యకర్త శ్రీనివాస్ రావు ఫిర్యాదుతో బంజారాహిల్స్ పీఎస్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో విచారణను కొట్టివేయాలని కేటీఆర్, ముఠాగోపాల్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై విచారణను హైకోర్టు మార్చి 18వ తేదీకి వాయిదా వేసింది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో భారాస అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. రాజలింగ మూర్తి ఫిర్యాదు మేరకు భూపాలపల్లి కోర్టు విచారణకు స్వీకరించి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. భూపాలపల్లి జిల్లా కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. విచారణ సందర్భంగా కేసీఆర్, హరీశ్‌రావు తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ జిల్లా కోర్టుకు విచారణార్హత లేకున్నా ఉత్తర్వులు జారీచేసినట్లు చెప్పారు. భూపాలపల్లి జిల్లా కోర్టులో ఫిర్యాదు చేసిన రాజలింగమూర్తి మృతి చెందినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మీడియా ద్వారా తనకు ఈ విషయం తెలిసిందని న్యాయమూర్తి చెప్పారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి మృతిచెందితే ఈ పిటిషన్‌పై ఎలా విచారణ చేపడతామని ప్రశ్నించారు. ఫిర్యాదుదారు మృతి చెందినా విచారణ కొనసాగించాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. ఈ మేరకు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పులు ఉన్నాయన్నారు. వాదనలు వినిపించేందుకు గడువు ఇవ్వాలని కోరారు. అనంతరం తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

**మొదటిపేజీ తరువాయి..**

చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు. ఈరోజు గాంధీ భవన్ దాకా వచ్చిన వారు, రేపో మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాక వస్తరు. ప్యాలెస్ పాలన వదిలి ప్రజా పాలన కొనసాగించు. ఏడు పదుల వయస్సులో రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగిండు, అధికారులను వేడుకున్నడు. అయినా వెనకడుగు వేయకుండా గాంధీ భవన్ దాకా వచ్చి పోరాటం చేస్తున్న రైతు యాదగిరి పట్టుదలకు అభినందనలు. ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని, హామీలు అమలు చేసే దాకా కొట్లాడాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## అక్రమణ చెరలో దేవాలయ భూములు

### కోట్లు విలువ చేసే భూములకు పట్టాలు కదలని దేవాదాయ శాఖ అధికారులు

నల్లగొండ,ఫిబ్రవరి21(సాక్ష్యం): జిల్లాలో అనేక దేవాలయ భూములు ఆక్రమణకు గురయ్యాయి. కౌలుకు తీసుకున్న వారు కూడా చెల్లించడంలేదు. అలాగే అధికారులు కూడా గట్టిగా చర్యలు తీసుకోవడం లేదు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కూడా దేవాలయ భూములపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇంత జరుగుతన్నా దేవాదాయ శాఖ అధికారుల దృష్టి పెట్టడం లేదు. సర్వే నంబర్లు మార్చి రైతుబంధు సహా అనేక పథకాలు పొందారు. దేవాదాయ భూముల పక్కనే ఉన్న సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతుబంధు పథకం కూడా పొందారు. భూములను స్వాధీనంచేస్తే ఆయా దేవాలయాల్లో దూప, దీప నైవేద్యాలతో పాటు మహోత్సవాలను నిర్వహించేందుకు అవకాశం లభిస్తుందని పూజారులు ఆశపడుతున్నారు. ఆత్మకూర్(ఎస్) మండలం కందగట్ల లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం పరిధిలో 654 ఎకరాల భూమి ఉంది. ముందుగా కౌలుకు చేశారు. ఆ తర్వాత కౌలు చెల్లించడం మానేశారు. ఏకంగా పక్కా భూముల సర్వే నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దేవాలయం మొత్తం శిథిలావస్థకు చేరింది. అక్కడ దేవాలయ భూములను పరిరక్షించే వారు కరువయ్యారు. అర్వపల్లి మండల కేంద్రంలోని యోగానంద లక్ష్మీనర్సింహ్మాస్వామి ఆలయం పరిధిలో 750 ఎకరాల భూమి ఉండగా 650 ఎకరాల భూమి కౌలుకు తీసుకొని సేద్యం చేస్తున్నారు. సంవత్సరానికి రూ.500 మాత్రమే చెల్లించి కౌలు చేస్తున్నారు. మరో 100 ఎకరాలు అక్రమణకు గురయ్యాయి. ఎంతోమంది ఇళ్లు కట్టుకొని నివాసముం టున్నారు. రిజిస్ట్రేషన్లు కూడా మారిపోయాయి. మోతె మండలం ఉంద్రుగొండ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం కింద 100కు పైగా ఎకరాలు ఉండేది. కౌలుకు తీసుకున్న వారు ఏకంగా ఆక్రమించుకున్నారు. మద్దిరాల మండలం గోరెంట్ల వేంకటేశ్వరస్వామి, శివాలయాల కింద 150 ఎకరాల భూమి ఉంటే సుమారు 30 ఎకరాల భూమి అన్యాక్రాంతమైంది. నాగారం మండలంలోని ఫణిగిరి లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం, శ్రీరామ ఆలయానికి సంబంధించిన భూముల ను కూడా పట్టాలు చేసుకున్నట్లు సమాచారం. చివ్వెంల మండలం దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి గుడి కింద 26 ఎకరాల దేవాలయ భూమి ఉండగా 15 గుంటలు సబ్‌స్టేషన్ నిర్మాణానికి అందజేశారు. అది పోనూ మిగిలిన భూమిలో 5 ఎకరాల దాకా అన్యాక్రాంతమైనట్లు తెలుస్తుంది. చివ్వెంల మండలం ఉంద్రుగొండ ఫారెస్టు భూమి 2వేల ఎకరాలకు పైగా ఉండగా 100 ఎకరాల దాకా చుట్టు పక్కలా వారు అక్రమించు కున్నారు. పెన్‌పహాడ్ మండలంలోని నాగులపహాడ్ త్రికుటేశ్వర దేవాలయం కింద 4 ఎకరాల భూమి ఉండాల్సి ఉంది. కేవలం ఎకరం మాత్రమే ఉంది. పక్కా రైతులు అక్రమించుకొని పట్టాలు చేయించు కున్నారు. హుజుర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని వేణుగోపాలస్వామి దేవాలయం పరిధిలో 650 ఎకరాలుంటే 350 మంది రైతులు సేద్యం చేస్తున్నారు. ఎకరానికి రైతులు రూ.3వేలు కౌలు చెల్లిస్తున్నారు. దీనిలో కూడా 100 ఎకరాలు అన్యాక్రాంత మైనట్లు తెలుస్తుంది. మోతె మండలంలోని ఉర్లుగొండ లక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం పరిధిలో 80 ఎకరాల భూమి ఉండాలి. 15 ఎకరాల భూమి అన్యాక్రాంత మైంది. ఎస్సారెస్పీ కాల్వల కింద 6 ఎకరాల భూమి పోయింది. కౌలు కూడా కొంత మంది చెల్లించడం లేదని తెలుస్తుంది. అయితే వరుసగా విమర్శలు రావడంతో దేవాదాయ శాఖ ఇప్పుడిప్పుడే మేల్కొంటుంది. కబ్జాకు గురైన భూములను సంరక్షించు కోవాలని రాష్ట్ర వ్యాప్తంగా చర్యలు చేపట్టింది. దేవాలయాల సమీపంలో భూముల సర్వే నెంబర్లు బోర్డులపై రాసే కార్యక్రమం కొనసాగుతుంది.


**Bank of India** Relationship beyond banking
**హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్**
పోస్ట్ బాక్స్ నం. 134,5-8-659, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001 ఫోన్: 040 2320 2041/2320 4225/2320 3478, ఫ్యాక్స్: 2320 3225

RefNo :HYDM /ADV/REC/AS/2024-25/ తేది:30-12-2024

**బంగారం రుణ గ్రహీతకు రీకాల్ నోటీసు (రిజిస్టర్డ్ అక్నాలెడ్జ్ డ్యూ/కొరియర్)**

టు శ్రీమతి ప్రియాంక సహ (రుణగ్రహీత) 13-1-754/2, మంగళ్‌హాట్, మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ సమీపంలో, హైదరాబాద్, తెలంగాణ-500006. మొబైల్ నెం: 9515651784
డియర్ సర్/ మేడమ్,
**మీ బంగారం రుణ ఖాతా నెం: 860077610000398 (శ్రీమతి ప్రియాంక సాహ్) మా వద్ద మంజూరు చేయబడిన మొత్తం: రూ.1,00,000/-, మంజూరు చేయబడిన తేదీ: 03-05-2023**
**ప్రస్తుత బకాయి బ్యాలెన్స్: రూ. 1,00,000/-**
**ఖాతా ప్రస్తుత స్థితి: NPA కేటగిరి, NPA తేదీ: 14-03-2024**
దయచేసి గమనించండి, మీ బంగారు ఆభరణాలు/ఆర్నమెంట్స్/నాణేలను మొత్తం బరువు 25.70 గ్రాములు తాకట్టు పెట్టి మా బ్రాంచ్ మీకు 03-05-2023న రూ.1,00,000/- (ఒక లక్షా మాత్రమే) రుణం మంజూరు చేసింది,
పైన పేర్కొన్న రుణం మరియు ఇతర ఛార్జీలు, చట్టపరమైన ఖర్చులు మొదలైన వాటి కారణంగా 03-11-2023 నుండి రూ.1,00,000/- (ఒక లక్షా మాత్రమే) మరియు ఛార్జ్ చేయని వడ్డీ ఇప్పుడు బ్యాంకుకు బకాయి ఉంది మరియు చెల్లించాలి. ఈ నోటీసు తేదీ నుండి 15 రోజులలోపు బ్యాంకు బకాయిలను తిరిగి చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరడం జరుగుతుంది. లేకుంటే పైన పేర్కొన్న తాకట్టు పెట్టిన ఆభరణాలు/ఆర్నమెంట్స్/నాణేలు లేదా వాటిలో తగినంత భాగాన్ని బ్యాంక్ విక్రయించడం జరుగుతుంది లేదా బ్యాంక్ క్లెయిమ్‌ను నెరవేర్చాలి మరియు లోటు ఏర్పడితే, లోటు మొత్తాన్ని బ్యాంక్ మీ నుండి తిరిగి రాబడుతుంది. బంగారు ఆభరణాలు/ఆర్నమెంట్స్/నాణేల అమ్మకాన్ని ఈ ప్రయోజనం కోసం నిర్ణయించిన ఏదైనా ఇతర తేదీని మీకు ఎటువంటి నోటీసు లేకుండా బ్యాంక్ నిర్వహించవచ్చు.

ప్రదేశం: హైదరాబాద్ తేది: 30-12-2024
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా



**Bank of India** Relationship beyond banking
**హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్**
పోస్ట్ బాక్స్ నం. 134,5-8-659, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001 ఫోన్: 040 2320 2041/2320 4225/2320 3478, ఫ్యాక్స్: 2320 3225

RefNo :HYDM /ADV/REC/AS/2024-25/ తేది :30-12-2024

**బంగారం రుణ గ్రహీతకు రీకాల్ నోటీసు (రిజిస్టర్డ్ అక్నాలెడ్జ్ డ్యూ/కొరియర్)**

టు శ్రీమతి ప్రియాంక సహ (రుణగ్రహీత) 13-1-754/2, మంగళ్‌హాట్, మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ సమీపంలో, హైదరాబాద్, తెలంగాణ-500006. మోబ్ నెం: 9515651784
డియర్ సర్/ మేడమ్,
**మీ బంగారం రుణ ఖాతా నెం: 860077610000435 (శ్రీమతి ప్రియాంక సాహ్) మా వద్ద మంజూరు చేయబడిన మొత్తం: రూ.1,40,000/-, మంజూరు చేయబడిన తేదీ: 23-05-2023**
**ప్రస్తుత బకాయి బ్యాలెన్స్: రూ. 1,40,000/-**
**ఖాతా ప్రస్తుత స్థితి: NPA కేటగిరి, NPA తేదీ: 14-03-2024**
దయచేసి గమనించండి, మీ బంగారు ఆభరణాలు/ఆర్నమెంట్స్/నాణేలను మొత్తం బరువు 37.90 గ్రాములు తాకట్టు పెట్టి మా బ్రాంచ్ మీకు 23-05-2023న రూ.1,40,000/- (ఒక లక్షా నలభై వేలు మాత్రమే) రుణం మంజూరు చేసింది,
పైన పేర్కొన్న రుణం మరియు ఇతర ఛార్జీలు, చట్టపరమైన ఖర్చులు మొదలైన వాటి కారణంగా 23-11-2023 నుండి రూ.1,40,000/- (ఒక లక్షా నలభై వేలు మాత్రమే) మరియు ఛార్జ్ చేయని వడ్డీ ఇప్పుడు బ్యాంకుకు బకాయి ఉంది మరియు చెల్లించాలి. ఈ నోటీసు తేదీ నుండి 15 రోజులలోపు బ్యాంకు బకాయిలను తిరిగి చెల్లించాలని ఇందుమూలంగా మిమ్మల్ని కోరడం జరుగుతుంది. లేకుంటే పైన పేర్కొన్న తాకట్టు పెట్టిన ఆభరణాలు/ఆర్నమెంట్స్/నాణేలు లేదా వాటిలో తగినంత భాగాన్ని బ్యాంక్ విక్రయించడం జరుగుతుంది లేదా బ్యాంక్ క్లెయిమ్‌ను నెరవేర్చాలి మరియు లోటు ఏర్పడితే, లోటు మొత్తాన్ని బ్యాంక్ మీ నుండి తిరిగి రాబడుతుంది. బంగారు ఆభరణాలు/ఆర్నమెంట్స్/నాణేల అమ్మకాన్ని ఈ ప్రయోజనం కోసం నిర్ణయించిన ఏదైనా ఇతర తేదీని మీకు ఎటువంటి నోటీసు లేకుండా బ్యాంక్ నిర్వహించవచ్చు.

ప్రదేశం: హైదరాబాద్ తేది: 30-12-2024
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా



**Bank of India** Relationship beyond banking
**హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్**
పోస్ట్ బాక్స్ నం. 134,5-8-659, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001 ఫోన్: 040 2320 2041/2320 4225/2320 3478, ఫ్యాక్స్: 2320 3225

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్థి కోసం)**

దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) మరియు రూల్ 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి 12-07-2023న రుణగ్రహీత **మెస్సర్స్ విజయదుర్గ టెక్నో సిస్టమ్స్ (యజమాని పేరు: శ్రీమతి సత్య శ్యామల మంగమాంబ)**, ప్లాట్ నెం. 326, బ్లాక్ నెం. 4, ఫేజ్ I, బి.ఎన్.రెడ్డి నగర్, చెర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ - 500051 శ్రీమతి సత్య శ్యామల మంగమాంబ W/o శ్రీ I కళ్యాణ చక్రవర్తి, హౌస్ నెం. 6-31/1/1, అయ్యప్ప కాలనీ, దమ్మాయిగూడ, ECIL రోడ్, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500083 మరియు హామీదారు శ్రీ చిరంజీవి గంగరాజును కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు. S/o. శ్రీ Ch. P.R.B. రాజు, ఇంటి నంబర్ 7-5-121/8/B, లక్ష్మీనగర్ కాలనీ, మహబూబ్ నగర్, తెలంగాణ - 509001 క్రింద పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి1) 860030110000123 : రూ. 99,54,012.26 ప్లస్ అదనపు వడ్డీ @11.85% ప్రతి సంవత్సరం 21-12-2023 నుండి నెలవారీ రెస్ట్‌లతోతో కలిపి మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు, బ్యాంక్ చేసిన ఖర్చులు మొదలైనవి. 2) 860070410000054 : రూ. 35,42,877.05 ప్లస్ తదుపరి వడ్డీ @11.85% సంవత్సరానికి 30-11-2023 నుండి నెలవారీ విశ్రాంతి మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు, బ్యాంక్ చేసిన ఖర్చులు మొదలైనవి. విజయదుర్గ టెక్నో సిస్టమ్స్ (యజమాని పేరు: శ్రీమతి సత్య శ్యామలా మంగమాంబ), ప్లాట్ నం. 326, బ్లాక్ నం. 4, ఫేజ్ I, బి.ఎన్.రెడ్డి నగర్, చెర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ - 500051 శ్రీమతి సత్య శ్యామలా మంగమాంబ W/o శ్రీ I కళ్యాణ చక్రవర్తి, ఇంటి సంఖ్య 6-31/1/1, అయ్యప్ప కాలనీ, దమ్మాయిగూడ, ECIL రోడ్, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500083 మరియు హామీదారు శ్రీ చిరంజీవి గంగరాజు S/o శ్రీ Ch. P.R.B. రాజు, ఇంటి నెం. 7-5-121/8/B, లక్ష్మీనగర్ కాలనీ, మహబూబ్ నగర్, తెలంగాణ - 509001 ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **ఫిబ్రవరి 20, 2025న** సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని సెక్షన్ 13లోని సెక్షన్ సబ్-సెక్షన్(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.
మెస్సర్స్ విజయదుర్గ టెక్నో సిస్టమ్స్ (యజమాని పేరు: శ్రీమతి సత్య శ్యామల మంగమాంబ), ప్లాట్ నం. 326, బ్లాక్ నం. 4, ఫేజ్ I, బి.ఎన్.రెడ్డి నగర్, చెర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ - 500051
శ్రీమతి సత్య శ్యామల మంగమాంబ, శ్రీ ఐ. కళ్యాణ చక్రవర్తి, ఇంటి నం.6-31/1/1, అయ్యప్ప కాలనీ, దమ్మాయిగూడ, ఇసిఐఎల్ రోడ్, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500083 మరియు హామీదారు శ్రీ చిరంజీవి గంగరాజు, S/o శ్రీ Ch. P.R.B. రాజు, ఇంటి నం. 7-5-121/8/బి, లక్ష్మీనగర్ కాలనీ, మహబూబ్ నగర్, తెలంగాణ - 509001, ముఖ్యంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న మొత్తానికి బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము.
1) 860030110000123 : రూ. 99,54,012.26 ప్లస్ తదుపరి వడ్డీ @11.85% వార్షికంగా 21-12-2023 నుండి నెలవారీ రెస్ట్ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు, బ్యాంక్ చేసిన వ్యయాలు మొదలైనవి.
2) 860070410000054 : రూ. 35,42,877.05 ప్లస్ తదుపరి వడ్డీ @11.85% వార్షికంగా 30-11-2023 నుండి నెలవారీ రెస్ట్ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు, బ్యాంక్ చేసిన వ్యయాలు మొదలైనవి.
సెక్యూర్డ్ ఆస్తి(ల)ను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను రుణగ్రహీతలు మరియు హామీదారులు నిబంధనలను గమనించాల్సిందిగా మీకు విజ్ఞప్తి.

**స్థిరాస్తి యొక్క పూర్తి వివరణ**

గాజుల రామారాం, మండలం మరియు మునిసిపాలిటీ: కుత్బుల్లాపూర్, ఉప జిల్లా: మేడ్చల్, జిల్లా & రిజిస్ట్రార్: రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం (సేల్ డీడ్ డాక్యుమెంట్ నంబర్:8274/2005, తేదీ 27-06-2005, SRO: మేడ్చల్, శ్రీ చిరంజీవి గంగరాజుకు చెందినది, మెస్సర్స్ విజయదుర్గ టెక్నో సిస్టమ్స్ హామీదారు) సర్వే నంబర్ 285లోని మొత్తం 150.0 చదరపు గజాలు లేదా 125.4 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నంబర్ 6, (వార్డు & బ్లాక్ పరిధిలోకి రాదు), మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: సరిహద్దులు: ఉత్తరం ప్లాట్ నం 5, దక్షిణం: ప్లాట్ నం 7, తూర్పు: పొరుగువారి ల్యాండ్, పడమర: 30'' వైడ్ రోడ్

ప్రదేశం: హైదరాబాద్ తేది: 20-02-2025
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా



**Bank of India** Relationship beyond banking
**హైదరాబాద్ మెయిన్ బ్రాంచ్**
పోస్ట్ బాక్స్ నం. 134,5-8-659, నాంపల్లి స్టేషన్ రోడ్, హైదరాబాద్-500001 ఫోన్: 040 2320 2041/2320 4225/2320 3478, ఫ్యాక్స్: 2320 3225

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్థి కోసం)**

దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) మరియు రూల్ 3తో చదవబడిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి 12-07-2023న రుణగ్రహీత **మెస్సర్స్ విజయదుర్గ టెక్నో సిస్టమ్స్ (యజమాని పేరు: శ్రీమతి సత్య శ్యామల మంగమాంబ)**, ప్లాట్ నెం. 326, బ్లాక్ నెం. 4, ఫేజ్ I, బి.ఎన్.రెడ్డి నగర్, చెర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ - 500051 శ్రీమతి సత్య శ్యామల మంగమాంబ W/o శ్రీ I కళ్యాణ చక్రవర్తి, హౌస్ నెం. 6-31/1/1, అయ్యప్ప కాలనీ, దమ్మాయిగూడ, ECIL రోడ్, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500083 మరియు హామీదారు శ్రీ చిరంజీవి గంగరాజును కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు. S/o. శ్రీ Ch. P.R.B. రాజు, ఇంటి నంబర్ 7-5-121/8/B, లక్ష్మీనగర్ కాలనీ, మహబూబ్ నగర్, తెలంగాణ - 509001 క్రింద పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి1) 860030110000123 : రూ. 99,54,012.26 ప్లస్ అదనపు వడ్డీ @11.85% ప్రతి సంవత్సరం 21-12-2023 నుండి నెలవారీ రెస్ట్‌లతోతో కలిపి మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు, బ్యాంక్ చేసిన ఖర్చులు మొదలైనవి. 2) 860070410000054 : రూ. 35,42,877.05 ప్లస్ తదుపరి వడ్డీ @11.85% సంవత్సరానికి 30-11-2023 నుండి నెలవారీ విశ్రాంతి మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు, బ్యాంక్ చేసిన ఖర్చులు మొదలైనవి. విజయదుర్గ టెక్నో సిస్టమ్స్ (యజమాని పేరు: శ్రీమతి సత్య శ్యామలా మంగమాంబ), ప్లాట్ నం. 326, బ్లాక్ నం. 4, ఫేజ్ I, బి.ఎన్.రెడ్డి నగర్, చెర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ - 500051 శ్రీమతి సత్య శ్యామలా మంగమాంబ W/o శ్రీ I కళ్యాణ చక్రవర్తి, ఇంటి సంఖ్య 6-31/1/1, అయ్యప్ప కాలనీ, దమ్మాయిగూడ, ECIL రోడ్, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500083 మరియు హామీదారు శ్రీ చిరంజీవి గంగరాజు S/o శ్రీ Ch. P.R.B. రాజు, ఇంటి నెం. 7-5-121/8/B, లక్ష్మీనగర్ కాలనీ, మహబూబ్ నగర్, తెలంగాణ - 509001 ఈ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **ఫిబ్రవరి 20, 2025న** సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని సెక్షన్ 13లోని సెక్షన్ సబ్-సెక్షన్(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది.
మెస్సర్స్ విజయదుర్గ టెక్నో సిస్టమ్స్ (యజమాని పేరు: శ్రీమతి సత్య శ్యామల మంగమాంబ), ప్లాట్ నం. 326, బ్లాక్ నం. 4, ఫేజ్ I, బి.ఎన్.రెడ్డి నగర్, చెర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ - 500051
శ్రీమతి సత్య శ్యామల మంగమాంబ, శ్రీ ఐ. కళ్యాణ చక్రవర్తి, ఇంటి నం.6-31/1/1, అయ్యప్ప కాలనీ, దమ్మాయిగూడ, ఇసిఐఎల్ రోడ్, కీసర మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500083 మరియు హామీదారు శ్రీ చిరంజీవి గంగరాజు, S/o శ్రీ Ch. P.R.B. రాజు, ఇంటి నం. 7-5-121/8/బి, లక్ష్మీనగర్ కాలనీ, మహబూబ్ నగర్, తెలంగాణ - 509001, ముఖ్యంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు క్రింద పేర్కొన్న మొత్తానికి బ్యాంక్ ఆఫ్ ఇండియా ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము.
1) 860030110000123 : రూ. 99,54,012.26 ప్లస్ తదుపరి వడ్డీ @11.85% వార్షికంగా 21-12-2023 నుండి నెలవారీ రెస్ట్ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు, బ్యాంక్ చేసిన వ్యయాలు మొదలైనవి.
2) 860070410000054 : రూ. 35,42,877.05 ప్లస్ తదుపరి వడ్డీ @11.85% వార్షికంగా 30-11-2023 నుండి నెలవారీ రెస్ట్ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు, బ్యాంక్ చేసిన వ్యయాలు మొదలైనవి.
సెక్యూర్డ్ ఆస్తి(ల)ను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, SARFAESI చట్టం 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను రుణగ్రహీతలు మరియు హామీదారులు నిబంధనలను గమనించాల్సిందిగా మీకు విజ్ఞప్తి.

**స్థిరాస్తి యొక్క పూర్తి వివరణ**

జియపల్లి గ్రామం మరియు గ్రామపంచాయతీ, బీబీనగర్ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెంలు. 114/U1 (సేల్ డీడ్ డాక్యుమెంట్ నంబర్ 3752/2018 ప్రకారం), 114/U 1/2 (పాస్‌బుక్ నంబర్ T30060030337, ఖాతా నంబర్ 60001) & 114/U 1/3 (పాస్‌బుక్ నంబర్ T30060030338, ఖాతా నంబర్ 60002)లో భాగమైన AC.2.10 GTS పరిధిలోని భూమిని కలిగి ఉన్న ఆస్తి అంతా
ఎ) సర్వే నం. 114/U1 1/4లో ఉన్న శ్రీమతి సత్య శ్యామల మంగమాంబకు చెందిన Ac 1-05 Gts ఉన్న ఆస్తి మొత్తం.
బి) శ్రీమతి చిరంజీవి అనంతలక్ష్మి సత్యవతికి చెందిన సర్వే నం. 114/U1 1/5 లో ఉన్న ఆస్తి అంతా, Ac 1-05 Gts వరకు (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3752/2018, తేదీ 04-మే-2018 SRO: బీబీనగర్, శ్రీమతి సత్య శ్యామల మంగమాంబ, మెస్సర్స్ విజయదుర్గ టెక్నో సిస్టమ్స్ యజమాని & శ్రీమతి చిరంజీవి అనంతలక్ష్మి సత్యవతి, మెస్సర్స్ విజయదుర్గ టెక్నో సిస్టమ్స్ హామీదారు) మరియు సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి భూమి, దక్షిణం: పానాధి, తూర్పు: దుండిగల్ల రామకృష్ణ వ్యవసాయ భూమి, పశ్చిమం: దుండిగల్ల సత్యనారాయణ మరియు ఇతరుల వ్యవసాయ భూమి.

ప్రదేశం: హైదరాబాద్ తేది: 20-02-2025
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా


## ఒక్కరోజు కూడా కాలేదు...అప్పుడే విమర్శలా

న్యూఢిల్లీ,ఫిబ్రవరి21(సాక్ష్యం): భాజపా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ దిల్లీ మాజీ సీఎం ఆతిశీ చేసిన విమర్శలను కొత్త సీఎం రేఖా గుప్తా తిప్పికొట్టారు. ఒక్కరోజుకే విమర్శలు చేయడం దారుణమని అన్నారు. కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు దిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేశారో చూసుకోకుండా.. అధికారంలోకి వచ్చి ఒక్కరోజు కూడా కానీ మాపై విమర్శలు చేస్తారా.. మొదటిరోజే మేం క్యాబినెట్ సమావేశం జరిపాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చాం. దాంతో ప్రజలకు రూ.10లక్షల మేర వైద్యసహాయం అందనుంది. ఈ పథకాన్ని ఆప్ అమలు చేయలేదు. మమ్మల్ని ప్రశ్నించే హక్కు వారికి లేదు. ప్రధాని మోదీ నాయకత్వంలో దిల్లీ తన హక్కులన్నీ పొందుతుంది. ముందు మీరు మీ పార్టీ గురించి చూసుకోండి. ఎంతోమంది మీ పార్టీని వీడాలని చూస్తున్నారు. కాగ్ రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెడితే అందరి జాతకాలు బయటపడతాయని ఆందోళన చెందుతున్నారని రేఖ దుయ్యబట్టారు. దిల్లీలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం అందించే పథకాన్ని మొదటి క్యాబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని భాజపా హామీ ఇచ్చిందని, కానీ మొదటిరోజే దానిని ఉల్లంఘించిందని ఆతిశీ విమర్శించారు. దీనిపైనే సీఎం స్పందన వచ్చింది. నిన్న రామ్‌లీలా మైదానంలో భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో దిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణ కార్యక్రమం ముగిసిన వెంటనే ఆమె సచివాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8 నాటికి అర్హులైన మహిళల బ్యాంకు ఖాతాల్లో నెలవారీ ఆర్థిక సహాయం రూ.2,500 జమ చేస్తామని తెలిపారు. దిల్లీ అభివృద్ధి కోసం ఒక్కరోజు కూడా వృథా చేయకుండా శ్రమిస్తామన్నారు.


**కెనరా బ్యాంక్** A Government of India Undertaking — सिंडिकेट Syndicate
**స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్**
స్పెషలైజ్డ్ స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, సికింద్రాబాద్, టిఎస్ఆర్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, 1-7-1, ఎస్‌పి రోడ్, సికింద్రాబాద్-500003
ఇ-మెయిల్: cb7619@canarabank.com

**Ref: 7619-Transstroy-REDEMPTION NOTICE-2025** తేది: 19.02.2025

**రిడెంప్షన్ నోటీస్**

**మెస్సర్స్ ట్రాన్స్‌స్ట్రాయ్ ఇండియా లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్న రుణగ్రహీత** 8-3-833-104, మెయిన్ రోడ్, కమలాపురి కాలనీ, హైదరాబాద్, 500073. రిజి. ఆఫీస్: ఇం. నెం. 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. ప్లాట్ నెం. 201, 202A & 202B, గుట్టల బేగంపేట, కావూరి హిల్స్, హైదరాబాద్-500081. **ప్రిన్సిపల్ ఆఫీస్:** 8-2-293182/N6111, పి నెం. 60 & 61, A.R నెం. 1 & 5, జూబ్లీ హిల్స్, కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్., హైదరాబాద్ 500033. **శ్రీ శ్రీధర్ చెరుకూరి [ట్రాన్స్‌స్ట్రాయ్ ఇండియా లిమిటెడ్ యొక్క పూర్వ ఛైర్మన్ & MD & హామీదారు] శ్రీ చెరుకూరి జగన్నాధ రావు,** R/o ఫ్లాట్ నం. 202, శారద రెసిడెన్సీ, రోడ్ నం. 12, బంజారా హిల్స్, హైదరాబాద్-500034.
**శ్రీమతి ఆర్ లీలా కుమారి మరణించినప్పటి నుండి (మునుపటి డైరెక్టర్/ గ్యారెంటర్) కింది వారు Lrs ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు:**
**శ్రీ ఆర్ సాంబశివ రావు (LRగా భర్త)** H నం: 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522007. **శ్రీమతి మార్ని దేవికా రాణి (LR గా కుమార్తె) W/o శ్రీ నారయ్య చౌదరి,** హెచ్. నం. 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్- 522007. **శ్రీమతి ముత్తవరపు లక్ష్మి (LRగా కుమార్తె)** W/o **శ్రీనివాస బాబు,** హెచ్.నెం: 5-91-125, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522007 **శ్రీ రాయపాటి రంగారావు (LR గా కుమారుడు)** S/o **శ్రీ R సాంబశివ రావు,** హెచ్. నెం: 5-91-25, లక్ష్మీపురం, గుంటూర్, ఆంధ్రప్రదేశ్-522007. **శ్రీ రాయపాటి రంగారావు (తనఖా)** S/o**శ్రీ R సాంబశివ రావు,** హెచ్. నం: 5-91-25, 4వ లేన్, లక్ష్మీపురం, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522007.
**విషయం: SARFAESI యాక్ట్ 2002 సెక్షన్ 13 (8) కింద విమోచన హక్కును వినియోగించుకోవడానికి నోటీసు.**
**తెలంగాణ రాష్ట్రం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం హైదరాబాద్‌లోని గౌరవనీయ హైకోర్టు న్యాయవ్యవస్థ నిర్దేశించిన ప్రతిపాదనకు అనుగుణంగా, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు, తనఖాదారునికి సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకోవడానికి 30 రోజుల విడి నోటీసు ఇవ్వడం ద్వారా, ఈ నోటీసు జారీ చేయబడింది.**
**మీకు తెలుసు, సికింద్రాబాద్‌లోని కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి 23.01.2019న ఫాలో-అప్ కోసం డిమాండ్ నోటీసు జారీ చేశారు, మీరు రూ.936,07,46,480/- (తొమ్మిది వందల ముప్పై ఆరు కోట్ల ఏడు లక్షల నలభై ఆరు వేల నాలుగు వందల ఎనభై మాత్రమే) మొత్తాన్ని వడ్డీతో పాటు రియలైజేషన్ అయ్యే తేదీ వరకు చెల్లించాలని కోరడం జరిగింది.**
**పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సికింద్రాబాద్‌లోని కెనరా బ్యాంక్, లార్జ్ కార్పొరేట్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి 30.10.2019న గుంటూరు ఆస్తులకు మరియు 31.10.2019న హైదరాబాద్ ఆస్తులకు సింబాలిక్ స్వాధీనం చేసుకున్నారు మరియు దానిని 01.11.2019న ఈ క్రింది వార్తాపత్రికలలో ప్రచురించారు:**
**అందువల్ల మేము మళ్ళీ ఈ నోటీసు జారీ చేస్తున్నాము మరియు 23.01.2019 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా లయబిలిటీని డిశ్చార్జ్ చేయడానికి మీకు చివరి మరియు ఆఖరి అవకాశం ఇవ్వబడింది. పైన పేర్కొన్న డిమాండ్ నోటీసులో పేర్కొన్న విధంగా పూర్తిగా వడ్డీతో మరియు ఖర్చు మొదలైన వాటితో, బ్యాంకు ఛార్జీలు మరియు ఖర్చులను ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు తిరిగి చెల్లించాలి మరియు బ్యాంకు స్వాధీనం చేసుకున్న ఆస్తులను తిరిగి పొందాలి, లేకుంటే క్రింద పేర్కొన్న పద్ధతుల్లో ఒకదాన్ని పేర్కొంటూ అమ్మకపు నోటీసు వార్తాపత్రికలో ప్రచురించబడుతుంది.**
**(ఎ) ఇలాంటి సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే వ్యక్తుల నుండి లేదా ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి కొటేషన్లు పొందడం ద్వారా; లేదా (బి) ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారా; లేదా (సి) ఇ-వేలం మోడ్ ద్వారా సహా బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా; లేదా (డి) ప్రైవేట్ ఒప్పందం ద్వారా.**
SARFAESI **చట్టంలోని సెక్షన్ 13 (8) ప్రకారం, వార్తాపత్రికలలో అమ్మకపు నోటీసు ప్రచురించబడిన తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి మీరు అర్హులు, లేకుంటే సెక్షన్ 13 (8) ప్రకారం ఆస్తిని రీడీమ్ చేసుకునే మీ హక్కు రద్దవుతుంది. ఇది పేర్కొన్న చట్టం లేదా అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టం కింద బ్యాంకుకు అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు ఎటువంటి భంగం కలిగించదు.**

**వివరాలు మరియు స్థిరాస్తుల పూర్తి వివరణ**

**లాట్ నం.1. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, దుర్గానగర్ కాలనీ పంజాగుట్టలో మున్సిపల్ నం. 6-3-900/6 to 9 శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరు మీద ఉన్న డా. నెం.1736/02 ప్రకారం వీరు క్యాసల్ రెండవ అంతస్తులోని ఫ్లాట్ నం.203లోని 1400 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరియు సెల్లార్‌లో ఒక కార్ పార్కింగ్‌తో పాటు 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1050 చదరపు గజాల స్థలంలో 40 చదరపు గజాల భూమిని విభజించని వాటాతో పాటు మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నం.204, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఫ్లాట్ నం.201 మరియు 202 కారిడార్.**

**2. హైదరాబాద్‌లోని దుర్గానగర్ కాలనీ పంజాగుట్టలో శ్రీమతి ఆర్.లీలా కుమారి పేరు మీద ఉన్న డాక్యుమెంట్ నెం.1735/02 ప్రకారం వీరు క్యాసల్ రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.204, 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో 1400 చదరపు అడుగుల విస్తీర్ణంలో, సెల్లార్‌లో ఒక కార్ పార్కింగ్ స్థలం, 1050 చదరపు గజాల స్థలంలో 40 చదరపు గజాల భూమిని విభజించని వాటాతో సహా మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.203, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.201 మరియు 202 కారిడార్.**

**N.B: ఫ్లాట్ నెం.203 & 204 అనే రెండు ఫ్లాట్‌లను కలిపి ఒక యూనిట్‌గా చేశారు.**

**1. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.O.7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వెంకటేశ్వర ఎస్టేట్స్ మరియు శ్రీమతి ఆర్. లీలా కుమారి Doc.No.5880/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో 48 చదరపు గజాలు లేదా 40.13 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న 4 (ఫ్లాట్ పోర్షన్) ఫ్లోర్ ఏరియాతో పాటు ఉన్న మరియు నాల్గవ అంతస్తులో 1422 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో RCC విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటాతో ఉన్న ఈజ్‌మెంట్ మరియు ఉపకరణాలు హక్కులతో సహా సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు మరియు దీని సరిహద్దు: తూర్పు: సాధారణ మార్గం, దక్షిణం: కె. శివ ప్రసాద్ నుండి కొనుగోలు చేసిన విక్రేతకు చెందిన ఆస్తి, పడమర: సాధారణ మార్గం, ఉత్తరం: శ్రీ. జి.శ్రీనివాస రావు నుండి కొనుగోలు చేసిన విక్రేతకు చెందిన ఆస్తి.**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**లాట్ నెం.2. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.o.7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వెంకటేశ్వర ఎస్టేట్స్ మరియు శ్రీమతి ఆర్. లీలా కుమారి డాక్యుమెంట్ నెం.5881/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో 64 చదరపు గజాలు లేదా 53.51 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఫ్లోర్ ఏరియా బేరింగ్ 1 (ఫ్లాట్/భాగం)తో ఉన్న నాల్గవ అంతస్తు యొక్క దక్షిణ భాగంలో 1970 చదరపు అడుగుల వైశాల్యంతో RCC విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు ఈజ్‌మెంట్ మరియు ఉపకరణాలు హక్కులతో సహా సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు ఉంది. తూర్పు: కామన్ పాసేజ్, దక్షిణం: ఓపెన్ ఏరియా ఇన్ గ్రౌండ్, పడమర: కామన్ పాసేజ్, ఉత్తరం: శ్రీ. జె. రమేష్ కుమార్ నుండి కొనుగోలు చేసిన విక్రేతకు చెందిన ఆస్తి.**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, వెస్ట్: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్. (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**లాట్ నెం.3. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.o.7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వెంకటేశ్వర ఎస్టేట్స్ మరియు శ్రీమతి ఆర్. లీలా కుమారి Doc.No.5882/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో లేదా 1110.38 చదరపు మీటర్లలో 26 చదరపు గజాలు లేదా 21.74 చదరపు మీటర్లతో పాటు ఫ్లోర్ ఏరియా బేరింగ్ 2 (ఫ్లాట్ పోర్షన్) విస్తీర్ణంలో నాల్గవ అంతస్తులో 1000 చదరపు అడుగుల RCC ఉన్న విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలతో సహా సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు మరియు సరిహద్దులు: తూర్పు: సాధారణ మార్గం, దక్షిణం: జి. వెంకటేశ్వర రావు ఆస్తి, పశ్చిమం: సాధారణ మార్గం, ఉత్తరం: పి. గీతవాణి ఆస్తి మరియు కామన్ స్టెయిర్ కేస్.**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి. వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం) 1000 చదరపు అడుగుల RCC.**

**లాట్ నెం.4. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.0.7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితులు, వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీమతి ఆర్. లీలా కుమారి పేరిట, Doc.No.5883/03 ప్రకారం 1328.13 చదరపు గజాలలో 32 చదరపు గజాలు లేదా 26.75 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఫ్లోర్ ఏరియా 5 (ఫ్లాట్ పోర్షన్) ఉన్న నాల్గవ అంతస్తు యొక్క ఉత్తర భాగంలో 952 చదరపు అడుగుల RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు, సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలతో సహా మరియు సరిహద్దు: తూర్పు: కామన్ పాసేజ్, దక్షిణం: శ్రీ బాలాజీ పర్మినెంట్ ఫండ్ లిమిటెడ్ నుండి కొనుగోలు చేసిన విక్రేతకు చెందిన ఆస్తి. పడమర: కామన్ పాసేజ్, ఉత్తరం: కామన్ పాసేజ్,**
**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య & ఇతరుల ఆస్తి దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పడమర: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దుల్లో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**గమనిక: **ప్రాథమిక అనుమతి నిబంధనల ప్రకారం, 4వ అంతస్తులో 6344 చదరపు అడుగుల విస్తీర్ణంలో అంతర్నిర్మిత ప్రాంతంతో కూడిన వాణిజ్య ఆస్తి, విభజించబడని మరియు పేర్కొనబడని 196 చదరపు గజాల భూమిని డి.నెం. 7/సి, డి.నెం. 5-87- 86/4, వెంకటేశ్వర ఎస్టేట్స్ 4వ లేన్, మెయిన్ రోడ్, లక్ష్మీపురం గుంటూరులో ఆర్ లీలా కుమారి పేరుతో నిర్దేశించబడింది. అయితే, 170 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో 5344 చదరపు అడుగుల వాణిజ్య స్థలాన్ని బ్యాంకుకు తనఖా పెట్టారు. 1000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఒక ఫ్లాట్‌ను 26 చదరపు గజాల భూమిలో విభజించబడని వాటాతో తనఖా పెట్టలేదు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, 05 యూనిట్లతో కూడిన మొత్తం ఆస్తి (దీనిలో 04 యూనిట్లు మాత్రమే మా వద్ద తనఖా పెట్టబడ్డాయి) మొత్తం వాణిజ్య యూనిట్‌గా ఉపయోగించబడుతుంది మరియు అందువల్ల సరైన సరిహద్దును గుర్తించడం సాధ్యం కాదు.**

**1. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, గుంటూరు గ్రామంలోని బేరింగ్ D.O. 7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో, వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీ ఆర్. రంగారావు Doc.No.6070/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో 62 చదరపు గజాలు లేదా 51.84 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఫ్లోర్ ఏరియాతో 1 (ఫ్లాట్/భాగం) పాటు దిగువ గ్రౌండ్ ఫ్లోర్ యొక్క దక్షిణ భాగంలో 2044 చదరపు అడుగులప్లింత్ ఏరియాతో RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా మరియు అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో సహా సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలతో సహా మొదలైన వాటి హక్కులు (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 5123/N) మరియు దీని సరిహద్దులు: తూర్పు: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా దక్షిణం: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, పడమర: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా: ఉత్తరం: విక్రేతకు విక్రయించిన విక్రేత యొక్క మిగిలిన ఆస్తి**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**2. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, బేరింగ్ D.O. 7/c, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో గుంటూరు గ్రామంలోని A.C. 5.87 సెంట్లు, వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీ ఆర్. రంగారావు Doc.No.6071/03 ద్వారా 1328.13 చదరపు గజాల లేదా 1110.38 చదరపు మీటర్లలో 50 చదరపు గజాలు లేదా 41.81 చదరపు మీటర్లు ఉన్న ఫ్లోర్ ఏరియాతో 2 (ఫ్లాట్ పోర్షన్) దిగువ గ్రౌండ్ ఫ్లోర్‌లో 1660 చదరపు అడుగుల RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో సహా సౌలభ్య హక్కులు మరియు ఉపకరణాలతో మొదలైనవి (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 5123/N) మరియు సరిహద్దు: తూర్పు: దక్షిణాన గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా: ఆస్తి వెస్ట్, వెస్ట్‌కు చెందినది: ఉత్తరాన గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా: విక్రేతకు విక్రయించిన విక్రేత యొక్క మిగిలిన ఆస్తి**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, వెస్ట్: జి.వి. స్థలం. చౌదరి ఇతరులకు విక్రయించారు, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**3. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, బేరింగ్ డి.ఓ. 7/c Ac.5.87 సెంట్లు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు గ్రామంలోని వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీ ఆర్. రంగారావు Doc.No.6072/03 ద్వారా 45 చదరపు గజాలు లేదా 1328.13 చదరపు గజాలలో 37.62 చదరపు మీటర్లు లేదా 1110.38 చదరపు మీటర్ల ఉన్న ఫ్లోర్ ఏరియాతో 3 (ఫ్లాట్/భాగం) తో పాటు దిగువ గ్రౌండ్ ఫ్లోర్‌లో 1500 చదరపు అడుగుల RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటా ఏరియాతో ఉన్న అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో పాటు ఈజీమెంట్స్ మరియు ఉపకరణాలతో హక్కులు మొదలైనవి (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 5123/N) మరియు సరిహద్దులు: తూర్పు: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, దక్షిణం: కామన్ స్టెయిర్ కేస్ మరియు కామన్ కారిడార్, తూర్పు: కామన్ స్టెయిర్ కేస్ అండ్ ఓపెన్ టు స్కై, దక్షిణం: వెండికి చెందిన ఆస్తి , పశ్చిమం: గ్రౌండ్‌లోని ఓపెన్ ఏరియా, ఉత్తరం: విక్రేత యొక్క మిగిలిన ఆస్తి,**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

**4. గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం ప్రధాన రహదారి, బేరింగ్ D.O. 7/c, Ac.5.87 సెంట్లు గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ పరిమితుల్లో ఉన్న గుంటూరు గ్రామంలోని వెంకటేశ్వర ఎస్టేట్స్ శ్రీ. ఆర్. రంగారావు పేరు మీద Doc.No.6073/03 ద్వారా 1328.13 చదరపు గజాలలో లేదా 1110.38 చదరపు మీటర్లలోని 62 1/2 చదరపు గజాలు లేదా 52.26 చదరపు మీటర్లు ఉన్న ఫ్లోర్ ఏరియాతో 4 (ఫ్లాట్ పోర్షన్) పాటు దిగువ గ్రౌండ్ ఫ్లోర్‌లో 2066 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో RCC తో పాటు విభజించబడని, పేర్కొనబడని మరియు విభజించలేని వాటాతో పాటు అన్ని సాధారణ మరియు ఉమ్మడి హక్కులతో సహ ఈజ్‌మెంట్‌లు మరియు ఉపకరణాలతో హక్కులు మొదలైనవి (మునిసిపల్ అసెస్‌మెంట్ నం. 5123/N)మరియు సరిహద్దు: తూర్పు: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా దక్షిణం: వెండికి చెందిన ఆస్తి, పశ్చిమాన: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా, ఉత్తరాన: గ్రౌండ్‌లో ఓపెన్ ఏరియా.**

**మొత్తం ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: వేదులపురపు సైదయ్య మరియు ఇతరుల ఆస్తి, దక్షిణం: మున్సిపల్ కార్పొరేషన్ రోడ్, పశ్చిమం: ఇతరులకు విక్రయించిన జి.వి. చౌదరి స్థలం, ఉత్తరం: మహేశ్వరి టవర్స్ (సరిహద్దులలో 1328.13 చదరపు గజాలు లేదా 1110.38 చదరపు మీటర్ల స్థలం)**

తేది: 19.02.2025 ప్రదేశం: సికింద్రాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

## సొసైటీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :**వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలంలోని నల్లబెల్లి గ్రామం పర్వతగిరి మండలంలోని చౌటుపల్లి లలో గల కర్షక సేవ సహకార సంఘాలను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద శుక్రవారంఆకస్మికంగా తనిఖీ చేశారు.సహకార సంఘాలఎరువులను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లు మందులను,కోపరేటివ్ సొసైటీ రికార్డులను పరిశీలించారు. రైతులకు ఎంఆర్ పీ ధరలకే ఎరువులను విక్రయించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా అక్కడే ఎరువులు కొనుగోలుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని,యూరియాను ఎక్కువగా వినియోగించకుండా అవసరం మేరకేఉపయోగించాలని సూచించారు.అనంతరం నల్లబెల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు.మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు.ఈసందర్భంగా ఇష్టపడి చదవి భావి భారత పౌరులుగా ఎదగాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల ప్యాడ్ లు నోట్ బుక్స్ లను కలెక్టర్ అందించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి, అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## తారా ప్రభుత్వ కళాశాలలో అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవము




**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో తెలుగు విభాగము మరియు ఆంగ్ల విభాగము ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి జగదీశ్వర్ తెలిపినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి నాలేశ్వరం శంకరం మాట్లాడుతూ భాషకు, ధ్వనికి భేదం ఉండడము జరుగుతున్నదని, భాష మాతృ తల్లి వంటిదని, ఇతర జీవరాశులకి మానవునికి భేదము ఈ భాషనేనని, భాషా ద్వారా మన అభిప్రాయ మరియు భావవ్యక్తీకరణ సాధ్యమవుతుందని తెలిపినారు. భాష పుట్టుక వివిధ ప్రాంతాలలో దాని అస్తిత్వాల గురించి, వివిధ భాషలలో ధ్వనిలో వచ్చే వైవిధ్యాల గురించి వివరంగా వివరించడం జరిగింది. ప్రపంచంలో ఆయా దేశాల ప్రజలకు వారి మాతృభాష ప్రధానమైనదని అంతర్జాతీయ భాషగా ఆంగ్లము గుర్తించబడుతున్న ప్రతి ఒక్కరూ తమ అమ్మ నుండి వచ్చిన మాతృభాషను మరువరాదని తెలిపినారు. మాతృభాష మనకు కుటుంబంలో, సమాజంలో గుర్తింపు రావడానికి తోడ్పడిందని, అటువంటి మాతృభాషను ఎవరు కూడా వదులుకోరాదని తెలిపినారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వక్తలు ఆంగ్ల విభాగ అధిపతి డాక్టర్ సుచిత్ర సింగ్, తెలుగు విభాగధిపతి డాక్టర్ సుమతీదేవి, అధ్యాపకులు డాక్టర్ సదయ కుమార్ డాక్టర్ వాణి డాక్టర్ సంధ్య మాట్లాడుతూ మాతృభాష యొక్క గొప్పతనాన్ని వివరించడం జరిగింది. ప్రపంచంలో ఆయా దేశాలు ఆయా ప్రాంతాలలోని ప్రజలు వారి మాతృభాష ద్వారా మాత్రమే భావవ్యక్తీకరణ చేయడం ద్వారా తమ అస్తిత్వాన్ని కొనసాగించుకోవడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ముందుగా తమ మాతృభాషకు ప్రాధాన్యతను ఇవ్వాలని, తర్వాతనే ఇతర బాషలను నేర్చుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు చర్యలు

*ఎంపిడివో సునీల్ కుమార్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్):** వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలనివరంగల్ జిల్లా ఖానాపురం ఎంపిడీవో అంబటి సునీల్ కుమార్ రాజు పంచాయతీ గ్రామకార్యదర్శులను ఆదేశించారు.ఖానాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తాగునీరు, విద్యుత్ పారిశుధ్యం, ట్యాంకుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులపై సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అంబటి సునీల్ కుమార్ రాజ్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయాలని తెలిపారు. ఖానాపురం మండలంలో ఎక్కడైనా విద్యుత్ అంతరాయం వల్ల తాగునీటికి ఇబ్బంది ఏర్పడితే వెంటనే వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే సంబంధిత విద్యుత్ అధికారులకు అసిస్టెంట్ ఇంజినీర్లు కు సమాచారం అందించాలని తెలిపారు. వనమహోత్సవం భాగంగా నాటిన మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా నీరు పోయాలన్నారు. తాగునీటి, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం , వైకుంఠధామలకు నీటి సౌకర్యం పారిశుద్ధ పనులు నిర్వహణలో గ్రామపంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది నిర్లక్ష్యం వహించొద్దని చెప్పారు. విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించిన గ్రామపంచాయతీ కార్యదర్శులు,సిబ్బందిపై శాఖ పరమైన చర్యలకు ఉపక్రమిస్తామని తెలిపారు.

## అన్ని ఆరోగ్య కేంద్రాలకు సకాలంలో మందుల సరఫరా



**మెదక్ జిల్లా ప్రతినిధి 21 ఫిబ్రవరి సాక్ష్యం** శుక్రవారం జిల్లా కేంద్రంలోని డ్రగ్ స్టోర్, మెదక్ ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డ్రగ్ స్టోర్ ను పరిశీలించి , స్టోర్ ద్వారా ఏ ఏ మందులు సరఫరా అవుతున్నాయి, మందుల స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.. మెదక్ ఏరియా ఆసుపత్రిలో వ్యాధి నిరోధక టీకాల నిలువ చేయు గదిని ప పరిశీలించారు, 18 సంవత్సరాల నిండిన వారికి కంటి పరీక్ష చేయు విధానాన్ని స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు, కలెక్టర్ స్వయంగా కంటి పరీక్ష చేయించుకుని ఆదర్శంగా నిలిచారు. అనంతరం ఫిజియోథెరపీ సెంటర్ సేవలను సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు, డిప్యూటీ కార్యాలయాన్ని పరిశీలించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు, డెంటల్ విభాగాన్ని పరిశీలించి సమర్థ నిర్వహణకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య సేవలు ప్రణాళిక బద్ధంగా విస్తృత పరచాలని, అన్ని వ్యాధులకు సంబంధించిన మందులు నిల్వ ఉంచుకోవాలని, జిల్లా డ్రగ్ స్టోర్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాలకు మందులు సరఫరా జరుగుతుందని తెలిపారు, జిల్లాలోని అన్ని పీహెచ్ లలో 100% ఇమ్యునైజేషన్ సేవాలందించాలన్నారు.. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలన్నారు.PHCలలో డెలివరీలను మెరుగుపరచాలని, ప్రభుత్వ డెలివరీలను పెంచడం ద్వారా సాధారణ ప్రసవాల శాతం పెంచేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ శివదయాల్, డాక్టర్ శివరాం, యునైజేషన్ అధికారిని మాధురి, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన్, సంబంధిత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు



**మెదక్ జిల్లా ప్రతినిధి 21 ఫిబ్రవరి సాక్ష్యం** శుక్రవారం మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం మరియు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించిన ఏర్పాట్లుపై అన్ని ఆయా జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ స్లిప్పులు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. జిల్లాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటరు పాటించాల్సిన నియమాలు వివరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్, ఎస్పి ఉదయ్ కుమార్ రెడ్డి , అదనపు కలెక్టర్ నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ స్లిప్పులు పంపిణి సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని మెదక్ జిల్లా వ్యాప్తంగా ,ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు-21 ఉండగా ,1347 మంది ఓటర్లు, తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈనెల 11 వ తారీఖున పీవోస్, ఏపీవోస్ ట్రైనింగ్ నిర్వహించుకున్నామని, 21-02-2025 రోజునరెండో విడతగా పీవోస్ ఏపీవోస్ఓపిఓస్ ట్రైనింగ్ పూర్తి అయిందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్స్ విషయంలో 22 మందినినియమించుకున్నామని తెలిపారు.మైక్రో అబ్జర్వర్కు శిక్షణ ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో సంబంధిత, ఎన్నికల విభాగం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు



*బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరి వీరేశం!!

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని ఉసిరికపల్లి రోడ్డు మొదటి విడుతలో రోడ్డు పనులు పూర్తి కావడంపై తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిలకు ప్రత్యే కృతజ్ఞతలు తెలుపుతున్నామని బీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలువేరు వీరేశం అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఈ రోడ్డు బీటీ రోడ్డు శిథిలావస్థకు చేరి గుంతలతో కొన్నేళ్లుగా అవస్థలు ఎదురుకున్న ప్రజలు, ప్రయాణికులు మొదటివిడుత రోడ్డు పూర్తి కావడంతో అవస్థలకు స్వస్తి పలికారన్నారు. గత బీఆర్ఎస్ హాయంలో తెలంగాణ తొలిసీఎం కేసీఆర్ హాయంలో నిధులు మంజూరు కావడంతో శివ్వంపేట మండలం ఉసిరికపల్లి, భీమ్ల తండా, శంకర్అండా, పాంబండ, పోతులబొగుడ గ్రామాల ప్రజలకు అప్పటి ఎమ్మెల్యే మదన్ రెడ్డి, అప్పటి రాష్ట్ర మహిళా కమీషన్ ఛైర్పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి చేతులమీదుగా పనులకు శంఖుస్థాపన చేసిన విషయం విధితమే. మొదటి విడుతలో రోడ్డు పనులు ప్రారంభమై నత్తనడకన సాగడంతో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పై అధికారులను ఎప్పటికప్పుడు రోడ్డు పనులపై ఆరాతీసి పనులను వేగవంతం అయ్యేలా కృషి చేసినందుకు పరిసర గ్రామాల ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. అదేవిధంగా బీఆర్ఎస్ హాయంలోనే మండలంలోని తౌర్యతండాకు బీటీరోడ్డు నిర్మాణ పనులకు రూ. కోటి54లక్షలు మంజూరు కాగా పనులు జరుగుతున్నాయని వారు తెలిపారు. రెండవ విడుతలో చండి గ్రామం నుంచి గోమారం మీదుగా అనంతారం చౌరస్తా వరకు రోడ్డు పనులు పూర్తి చేసేందుకు ఎమ్మెల్యే ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉసిరికపల్లి మాజీ సర్పంచ్ మర్రి గోపాల్ రెడ్డి ,మాజీ వార్డు సభ్యులు పోతరాజు లింగం బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను పగడ్బందీగా అమలు చేయాలి

* యోగితా రానా హైదరాబాద్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా ఆదేశించారు.



**మెదక్ జిల్లా ప్రతినిధి 21 ఫిబ్రవరి సాక్ష్యం** శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ జూమ్ మీటింగ్లో పాల్గొన్నారు. విద్యాశాఖ సెక్రటరీ యోగితారాన కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం పై పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన 06 జిల్లాల జిల్లా కలెక్టర్లకు జూమ్ మీటింగ్ ద్వారా పలు సూచన చేస్తూ కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నారాయణపేట, మేడ్చల్, భూపాలపల్లి, ఈ ఆరు జిల్లాల్లో ఒకో జిల్లాకు ఆరు పాఠశాలను ఎంపిక చేసి అమలు చేయాలన్నారు.ప్రాథమిక స్థాయిలో అభ్యసనా సామర్థ్యాలు పెంపుకై పిల్లలు చదవడం రాయడం సంబంధించి కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కార్యక్రమం పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి ఈ ల్యాబ్ లో కుత్రిమ మేధా సాఫ్ట్వేర్ను పొందుపరిచి విద్యార్థిని, విద్యార్థులు చదవడం రాయడం ఇటువంటి సామర్థ్యాలు పెంపొందించుటకై విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. కృత్రిమ మేధతో విద్యార్థులు ఎలా ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోగలిగే లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ను కూడా నిర్మించవచ్చని చెప్పారు.ఈ జూమ్ మీటింగ్లో పాల్గొన్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ కృత్రిమ మేధా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలు చేసే విధానం దీనికి కావలసిన వసతులు సమీకరించుకుని జిల్లాలోని 06 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలైన తూప్రాన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మనోరాబాద్ మండలం కాళ్ల కళ్ళు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నర్సాపూర్ నెంబర్ -02 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నిజాంపేట్ మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల, మాసాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసిన ఆరు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసుకుని మానిటరింగ్ చేయడం జరుగుతుందని విద్యాశాఖ సెక్రటరీ యోగితా రానా కు కలెక్టర్ వివరించారు.

## చంద్రబాబుని విమర్శించే హక్కు కేసీఆర్‌కి లేదు



* టిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్

**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 21 (సాక్ష్యం న్యూస్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొమ్మిది ఏళ్లు సేవలందించిన శ్రీ నారా చంద్రబాబునాయుడు హైదరాబాద్ నగరానికి ఇంటర్నేషనల్ బిజినెస్ స్కూల్స్, ఫ్లైఓవర్ బ్రిడ్జిలు ,మాదాపూర్ లోని హైటెక్ సిటీ, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం, అలాగే శివారు ప్రాంతాలలో ఇండస్ట్రియల్ పార్కులు ,ఫార్మా కంపెనీలు ,ఫార్మా కంపెనీలలో ఎంతమంది ఉద్యోగాలు ,ఐటి రంగంలో ఎంతోమందికి ఉపాధి కల్పించి, అలాగే 2019-20 సంవత్సరాలలో సంభవించిన కరోనా మహమ్మారికి వ్యాక్సిన్ కనిపెట్టిన ఘనత మన హైదరాబాద్ ఫార్మా కంపెనీలకు దక్కిందని ఈ ఘనత శ్రీ నారా చంద్రబాబునాయుడు కి దక్కిందని ఇటువంటి ప్రజా నాయకుడిని విమర్శించే హక్కు స్థాయి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి లేదని టిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్ అన్నారు. కెసిఆర్ మీరు మీ పార్టీ నాయకులు అభివృద్ధి విషయంలో అనేకసార్లు చంద్రబాబు నాయుడు ని పొగిడిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు ఇచ్చిన మాటల్ని ఇవాళ మేము ప్రశ్నిస్తూ ఇంటింటికి ఒక ఉద్యోగం ఇస్తా అన్నారు, లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తా అన్నారు ,లేదు .దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానన్నారు, చేశారా లేదు. మరి ఇలాంటి మాటలు మాట్లాడి చంద్రబాబు నాయుడు అట్లాంటి ని విమర్శించడం మీకు తగదని మరొకసారి మీకు గుర్తు చేస్తూ అలాగే బీఆర్ఎస్ లో ఉన్న ప్రతి ఒక్క నాయకుడు ఎవరైతే ఉన్నారో ఆ ప్రతి ఒక్క నాయకుడు అంతా తెలుగుదేశం పార్టీ అనే స్కూల్ నుంచి వచ్చిన వాళ్లే అన్నారు ఎదుగుదలకు సహకరించిన వ్యక్తిని నీడనిచ్చిన చెట్టుని మరచిపోవడం తగదు అన్నారు.

## బిజెపిని తుదముట్టించేది కమ్యూనిజం మాత్రమే

యువతరంలో రెడ్ బుక్ డే స్ఫూర్తి నింపాలి..




**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 21 ,(సాక్ష్యం న్యూస్);** భారతదేశంలో విభజించు పాలించు విధానంతో పరిపాలన కొనసాగిస్తూ కార్పొరేట్ సంస్థలను పోషిస్తూ మతాల పేరుతో చిచ్చు పెడుతున్న బిజెపిని తుద ముట్టించేది కమ్యూనిజం మాత్రమేనని,నేటి యువతరం ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని రెడ్ బుక్ డే తో స్ఫూర్తిని పొందాలని ,నేడు పెట్టుబడిదారీ వ్యవస్థ సంక్షోభం నుండి బయట పడాలంటే సోషలిజం మాత్రమే మార్గం చూపుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ అన్నారు .శుక్రవారం స్థానిక శ్రామిక భవనంలో మండల కమిటీ సభ్యులు శాఖ కార్యదర్శులు సిపిఎం సీనియర్ నాయకులు నెల్లూరు నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రెడ్ బుక్ డే అధ్యయనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారల్ మార్క్స్ ఎంగిల్స్ సంయుక్తంగా రచించిన కమ్యూనిస్టు మేనిఫెస్టో 1848 ఫిబ్రవరి 21 న ముద్రించి సందర్భంగా ప్రతి సంవత్సరం రెడ్ బుక్ డే నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పెంచే ఉత్పత్తిని కొనే శక్తి ప్రజలకు సన్నగిల్లుతుందన్నారు 2024 -25 లో ప్రజలకు కొనుగోలు శక్తి తగ్గిందని, ఆర్థిక వ్యవస్థ మందగించిందని వాపోయారు దేశంలో ప్రజలు ముఖ్యంగా యువతరం ఆశలను నెరవేర్చడంలో విఫలమైన మోడీ యువత ఆలోచనలను మతం వైపు మళ్ళించి రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కుంభమేళా సహా అనేక అవకాశాలను దుర్వినియోగం చేస్తున్నారని అన్నారు .కారల్ మార్క్స్ ఎంగిల్స్ రచించిన కమ్యూనిస్ట్ మేనిఫెస్టో ఒక్కరోజు కాదని ఏడాది పొడవునా జీవితాంతం అధ్యయనం చేయడానికి స్ఫూర్తి నిస్తుందన్నారు ఈ సమావేశం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న ,మండల కార్యదర్శులు సత్రపల్లి సాంబశివరావు, కొమరం కాంతారావు ,దుబ్బ గోవర్ధన్ ,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు దామల్ల వెంకన్న, మడి నరసింహారావు, బొల్లం రాజు, కుంజా రాజు, కొండ్రు గౌరీ ,రాజేశ్వరి, జర్పుల కళావతి ,పల్లపు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టండి

* వరంగల్ జిల్లా కలెకర్ డాకర్ సత్య శారద



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** సాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపటట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.శుక్రవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట ఎస్ ఆర్ ఎస్ పీ ప్రధాన కాలువను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో నీటి లభ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ ప్రధాన కాలువ ద్వారా వర్ధన్నపేట రాయపర్తి మండలాల్లోని రావూరు ధూప తండా కల్లెడ పర్వతగిరి తదితర తదితర గ్రామాలలోని నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొంటూ రైతుల పంటలు నీటి సరఫరా చేయాలనిఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ ఇరిగేషన్ ఇంజనీర్ శంకర్ చౌహాన్ డీఈలుకిరణ్ కుమార్ ఎన్ రాజు ఏఈలు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ బహుకరించిన కవిత



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ జిల్లాసీరోలు మండలం కొత్తూరు(సి) శివారు గుజిలితండాలోని అంగన్వాడీకేంద్రంలో ఫ్యాన్ లేక పిల్లలు ఇబ్బంది పడుతుండటాన్ని గమనించిన కొత్తూరు(సి) గ్రామానికి చెందిన మలిశెట్టి వేణు తన క్లాస్మెట్ తాళ్ళసంకీస కు చెందిన రేషన్ డీలర్ తుమ్మలపల్లి కవిత కు విషయాన్ని, అవసరాన్ని తెలిపారు. చిన్నారుల ఇబ్బందిని గమనించిన కవిత తక్షణమే స్పందించి, ఆమె వారి నాన్న దివంగత కొండపల్లి రాంచంద్రయ్య జ్ఞాపకార్థం సీలింగ్ ఫ్యాన్ ను అంగన్వాడీ కేంద్రానికి తన స్నేహితుడైన మలిశెట్టి వేణు చేతుల మీదుగా బహుకరించారు. దాంతో కవితను తండావాసులు అభినందించారు.. ఈ కార్యక్రమంలో బాదావత్ రవీందర్, రాయభారపు వినయ్, అంగన్వాడీ టీచర్ జాటోతు సరిత, ఆయా దారావతు ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పగటి కలలు కనడం మానుకోవాలి

* మెదక్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మోల్సాబ్



**సాక్ష్యం న్యూస్ (మెదక్ ప్రతినిది)** రాష్ట్రము లో మళ్ళీ అధికారం లోకి వస్తా నని కెసిఆర్ పగటి కలలు కంటున్నారని మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మొల్సాబ్ అన్నారు, 14నెలలు గా అజ్ఞతం లొ ఉన్న ఆయనకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ఎలా కనబడుతుందని ప్రశ్నించారు, కెసిఆర్ కు ఎన్నికల అప్పుడే మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారు, ప్రజలు కష్ట పడి ప్రతి పక్షం లొ కూర్చోబెడితే ప్రజా తీర్పును గౌరవించ లేదు, అసెంబ్లీ వైపు రాలేదు అని విమర్శించరు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయాలి




ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 21(సాక్ష్యం న్యూస్) రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఫిబ్రవరి 27న నిర్వహించనున్న ఉపాధ్యాయ పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. శుక్రవారం మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గం వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు సంబంధించిన ఏర్పాట్లుపై అన్ని ఆయా జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలింగ్ స్లిప్పులు పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.జిల్లాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ స్లిప్పులు పంపిణీ 70 శాతం జరిగిందని, శనివారం వరకు మిగిలిన 30 శాతం పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లా లో 9 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, 12 పీవో లు, 12 ఏ పీవో లు,12 ఓ పీవో లు , 11 మైక్రోఆబజర్వర్లు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. సిబ్బందికి మొదటి విడత, రెండో విడత శిక్షణ నిర్వహించామని తెలిపారు. పోలింగ్ మెటీరియల్ పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 25 పోలింగ్ బాక్స్ లు సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలింగ్ మెటీరియల్ రవాణాకు రెండు రూట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ వీడియో సమావేశంలో తహసీల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సలీమ్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా ఇసీ మెంబర్‌గా తాటి ధనాకర్ నియామకం



*బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 21(సాక్ష్యం న్యూస్) బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు నూగూరు వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన తాటి దనాకర్ నీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమించడం జరిగిందని ములుగు జిల్లా బీఎస్పీ అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ అన్నారు. ములుగు జిల్లా లో ఉన్న ప్రతి మండలం,,గ్రామం లో పార్టీ నీ బలోపేతం చేసి రాజ్యాధికారం సాధించే దిశగా ప్రయాణం చేస్తామని అన్నారు. అగ్రకుల పార్టీ లు మనలను బానిసలుగా వాడుకొని మద్యం,డబ్బు,,ఆశ చూపెట్టి మన ఓట్లను వారి గెలుపుకు ఉపయోగిస్తున్నారు. జనాలలో ఓటు చైతన్యం చేసి,, అధికారానికి దూరంగా ఉన్న కులాలకు అధికారం అందచేయడమే బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య ఉద్దేశం అని అన్నారు.రానున్న స్థానిక ఎన్నికలలో అగ్రకుల పార్టీలకు ఓటు రూపకంగా బుద్ధి చెప్పి బహుజన్ సమాజ్ పార్టీ నీ గెలుపే దిశగా ప్రయాణం కొనసాగిస్తామన్నారు. తదనంతరం నూతనంగా బహుజన్ సమాజ్ పార్టీ లో చేరబోయే కార్యకర్తలు మహేష్,సమ్మయ్య,,కుమార్, సాయిరాం, బాబూరావు,విజయ్,పవన్ కుమార్,లకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# అంగరంగ వైభవంగా శివుని విగ్రహ ప్రతిష్టాపన..



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 21,( సాక్ష్యం న్యూస్ ); శివుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించా రు . శుక్రవారం మణుగూరు మండలం కట్టు మల్లారం గ్రామపంచాయతీ గిన్నెబోయిన గుంపులో శివ భక్తి మహాపీఠం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ గురూజీ ఆధ్వర్యంలో మూల చిన్న ఆదిరెడ్డి ఉపాధ్యక్షులు , కార్యదర్శి కట్ట గోజుల శ్రీనివాసాచారి ట్రెజరర్ పర్యవేక్షణలో ప్రాతకాల పూజ ,గోపూజ, విగ్నేశ్వర పూజ, పుణ్య ఆవాసము, గురున్యాసము, దత్తున్యాసము, బీజన్యాసము, రత్నాన్యాసము,యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవము, జీవకల న్యాసము ,గజ్వేల్ దర్శనం ,మహా పూర్ణాహుతి హోమం, శివపార్వతుల శాంతి కల్యాణం, మహర్దశి వచనం ,పండిత సత్కారం, అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ జిల్లాలకు చెందినటువంటి వేద పండితులు కాలేవల్లి భాస్కర్ ,శర్మ భాస్కర్ ,నరేష్ కుమార్ ,శర్మ పూజల భాస్కర్, శర్మ మంత్రోత్సవాలతో మేల తాళాలతో మంగళ వాయిద్యాలతో 12 అడుగుల ఎత్తయిన శివుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు రేగా కాంతా రావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బొల్లోజు అయోధ్య చారి ,మణుగూరు పట్టణ పురప్రముఖులు ,భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పోలీసులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 21,( సాక్ష్యం న్యూస్ );ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీసు అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు . శుక్రవారం ఆయన ఇల్లందు సబ్ డివిజన్లోని ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులను అల్ ప్రజల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అధికారులకు సూచించారు.సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. నిషేధిత మావోయిస్టుల కదిలికల పై ఎప్పటి కప్పుడు సమాచారం సేకరించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.రాబోయే ఎన్నికల దృష్ట్యా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అధికారులు ,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,టేకులపల్లి సీఐ సురేష్,ఎస్సై రతీష్, టిఎస్ఎస్పీ అధికారులు, సిబ్బంది , తదితరులు, పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డిపై జగదీష్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు



కోదాడ ఫిబ్రవరి 21 (సాక్ష్యం)మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని తెలంగాణ ఉద్యమ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయపూడి వెంకటనారాయణ అన్నారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ నీటి కేటాయింపులో తెలంగాణకు దక్కాల్సిన వాటాపై ఉత్తంకుమార్ రెడ్డి అలుపెరగని పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. తెలంగాణలో నీటి విషయంలో తెలంగాణ సెంటిమెంటును రెచ్చగొట్టి అధికారంలోకి రావాలని దిగజారిన రాజకీయాలు చేస్తున్నది మీరని ప్రజలు ఇకపై మీ మాటలను వినేపరిస్థితిలో లేరని పేర్కొన్నారు. ఇటువంటి ఆరోపణలు చేస్తే సహించేది లేదని తక్షణమే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై చేసిన వ్యాఖలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి



సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి 21 దంతాలపల్లి ప్రతినిధి రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి పొందాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న తెలిపారు.శుక్రవారం దంతాలపల్లి మండలంలో సాగు లో ఉన్న మామిడి, ఆయిల్ పామ్ తోటలను సందర్శించి మేలైన యాజమాన్య పద్ధతులు గురించి తెలిపారు. ప్రస్తుతం రాబోయే వేసవి కాలంలో మామిడి తోటలలో, ఆయిల్ పామ్ తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు, వేసవి కూరగాయలు సాగు మరియు మామిడి తోటల్లో సస్య రక్షణ చర్యలు తెలియజేశారు.ఈ సందర్శనలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు,మరియన్నతో పాటు బిందు సేద్య అధికారులు కిషోర్, ప్రసాద్, అశోక్, రైతులు పాల్గొన్నారు.

# దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్‌కు భవిత కేంద్రాలు తోడ్పాటు..

భవితను సందర్శించిన కలెక్టర్ ..



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 21,(సాక్ష్యంన్యూస్); దివ్యాంగ బాలల ఉద్యమ భవిష్యత్తుకు భవిత కేంద్రాలు తోడ్పాటును అందిస్తున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు .శుక్రవారం కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని (భవిత) ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రకాల వైకల్యాల గల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడియాలజిస్ట్ అవసరాన్ని, జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు కలెక్టర్ కు వివరించారు.భవిత పాఠశాల ఆవరణలో గల పాత భవన నిర్మాణాన్ని తొలగించి వారికి ఆట స్థలం ఏర్పాటు అయ్యేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అనంతరం పాల్వంచ భవిత కేంద్రాన్ని సందర్శించి దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లల ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రం లో అందించిన ఫిజియో థెరపి ద్వారా, మంచానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయంగా నిలబడి, నడవగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి సక్సెస్ స్టోరీని స్వయంగా విని సంతోషం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఐటిఐ చదువుతున్న అబ్దుల్ అజీజ్ ను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరంగా భావించాలని, వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది, స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్ కు మెయిన్ స్ట్రీమ్ చేయడానికి ఇక్కడున్న సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న కాలంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను భవిత కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అందించేందుకు చేపట్టవలసిన కార్యకలాపాలపై పక్కా ప్రణాళిక ను రూపొందించి దివ్యాంగ పిల్లలకు మంచి భవిష్యత్ ను అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి , సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ య స్. కె. సైదులు, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, రిసోర్స్ పర్సన్ శ్రీరామ్, కనక దుర్గా, అరుణ కుమారి, అనిత తదితరులు, పాల్గొన్నారు.

# పాయం గురించి విమర్శించే స్థాయి రేగాకు లేదు

* అసత్యాల వేదికగా బిఆర్ఎస్ సోషల్ మీడియా

గొడిశాల..



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి,ఫిబ్రవరి 21,(సాక్ష్యంన్యూస్): అసత్యాల వేదికగా బీ ఆర్ఎస్ సోషల్ అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వారి స్థాయిని దిగజార్చుకుంటున్నారని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడీశాల రామనాథం ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం బయ్యారం క్రాస్ రోడ్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తన స్థాయిని దిగజార్చుకుంటున్నాడని విమర్శించారు. పినపాక నియోజకవర్గంను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పాయం గురించి మాట్లాడే నైతిక అర్హత రేగాకు లేదన్నారు. కెసిఆర్ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలు, దౌర్జన్యాలు, ఇసుక మాఫియా, దళితబంధు దగా, మూడేకరాలు భూమి గోవిందా, లంచాలే రాజ్యమేలాయని, దళితులపై ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెట్టి నిర్బంధించారని, అందుకే నియోజకవర్గ ప్రజలు రేగాకు తగిన బుద్ధి చెప్పారన్నారు. అభివృద్ధి సంక్షేమం దిశగా పినపాక నియోజకవర్గంను ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్యే పాయంపై ఆరోపణలు చేస్తూ, కళ్ళున్నా చూడలేని వారిలా తయారయ్యారని ఆయన విమర్శించారు. ప్రజాక్షేత్రంలో ప్రశ్నించడం చేతకాక సోషల్ మీడియాలో కారుకూతలు కూయడం వల్ల ప్రయోజనం ఏమి ఉండదని, ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు బుద్ధి తెచ్చుకొని ప్రజల కోసం పనిచేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య ఉందా ? ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి



కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 21,(సాక్ష్యం న్యూస్ ); త్రాగునీరు రాకపోయినా, పైప్ లీకేజీ ఉన్న ఫోన్ చేయడం ద్వారా సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి , మంచినీటి సమస్య తలెత్తి అధికారులు నిర్లక్ష్యం వహించినా , అధికారులకు తెలియక నీళ్లు రాకపోయినా ప్రజలు ఇబ్బంది పడవద్దని ఐ డి ఓ సి కార్యాలయంలో ప్రత్యేకంగా 08744241950 ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఫోన్ కాల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ ను ఆదేశించారు. రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ 18005994007 నెంబర్ కు కూడా ఫిర్యాదు చేయొచ్చని ఆయన తెలిపారు. ఏదైనా గ్రామంలో త్రాగునీటి సమస్య ఏర్పడితేస్థానిక అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయవచ్చు అన్నారు. మీ ఫిర్యాదు రాష్ట్ర కార్యాలయంలో రికార్డ్ అవుతుందని తర్వాత అక్కడి అధికారులు ఆ సమస్యను సంబంధిత జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారికి తెలుపుతారు. ఆ అధికారి సంబంధిత అధికారిని క్షేత్రస్థాయికి పంపి సమస్య పరిష్కారానికి కృషిచేస్తారన్నారు. సమస్య పరిష్కారమైన తర్వాత ఆ విషయాన్ని జిల్లా అధికారి తిరిగి రాష్ట్ర కార్యాలయానికి తెలుపుతారు.టోల్ ఫ్రీ నంబర్ కార్యాలయం అధికారులు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారమైందా లేదా? అని ధ్రువీకరించుకుంటారని ఆయన తెలిపారు.

# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 21(సాక్ష్యం న్యూస్) ములుగు మండలం జాకారం లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కళాశాల బాలుర వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించా రు. విద్యార్థులకు వండిన భోజనాన్ని పరిశీలించారు. టీచర్స్, మెస్ కమిటీతో భోజనం ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. రోజూ వారీగా భోజనాన్ని ఎవరెవరు రుచి చూస్తున్నారని అడిగారు. అలాగే బియ్యం బస్తాలలో ఉన్న బియ్యాన్ని చూసి, బియ్యం స్టాక్ రిజిస్టర్ ను చెక్ చేశారు. బియ్యాన్ని ఎప్పుడెప్పుడు శుభ్రం చేస్తున్నారని వంట ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. ఏ రోజుకారోజు బియ్యాన్ని శుభ్రం చేస్తామని వారు తెలిపారు. బియ్యంలో పురుగులేమీ రావడం లేదు కదా అని ఆరా తీశారు. రావడం లేదని నిర్వహకులు తెలిపారు. అలాగే నిల్వ ఉంచిన కూరగాయలను కలెక్టర్ పరిశీలించారు. తర్వాత విద్యార్థులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. భోజనం చేస్తూ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. అంతకముందు విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు. పదో తరగతి పరీక్షలకు ఎలా సిద్ధం అవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి వత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. పది ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రాజలింగమూర్తి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం



ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 21సాక్ష్యం (న్యూస్) ఆర్టిఐ కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్యను జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాజయ్య మాట్లాడుతూ ఈ దారుణానికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి ఎస్పిని కోరారు. ఈ హత్యకాండను సిబిసిఐడితో విచారణ చేయించి ఈ దారుణానికి సంబంధం ఉన్న ప్రత్యక్ష, పరోక్ష కారకులను వెంటనే తేల్చాలని వారు విజ్ఞప్తి చేశారు. పోలీస్ శాఖలో నిందితులను గుర్తించడానికి ఎంతో టెక్నాలజీ ఉందని జాప్యం చేయడానికి వీలు లేదని వారు అన్నారు. మేడిగడ్డతో పాటు పలు ప్రభుత్వ భూముల విషయాల్లో పలు పిటిషన్లు వేయడం, పలు భూసమస్యలకు సంబంధించిన వివాదాల్లో అతను కీలకంగా వ్యవహరించిన దరిమిలా ఆయనను హత్య చేయడం పలు అనుమానాలకు తావిస్తుందని వారు పేర్కొన్నారు. అవినీతి, అక్రమా ర్కులు దాడులను, హత్యలను ప్రోత్సహించడం వల్లనే ఇలాంటి దారు ణాలు జరుగుతున్నాయని వారు అన్నారు. మనిషిని చంపడం, దాడు లు చేయడం అనేది ఇది మంచి సంస్కృతి కాదని ఇలాంటి విషయాల్లో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని వారు రాష్ట్ర ప్రభు త్వానికి సూచించారు. దోషులు ఏ స్థాయిలో ఉన్న కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, జిల్లా ప్ర ధాన కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి డాక్టర్ నిశాంత్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 21 ,(సాక్ష్యం న్యూస్ ); ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని డాక్టర్ నిశాంత్ అన్నారు .శుక్రవారం మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల లంక మల్లారం టిటిడబ్ల్యుయు ఆర్జెసి బాలికల వసతి గృహంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తప్పకుండా వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ కార్యక్రమంలో హెచ్ ఈ పరంగిని, రాంప్రసాద్, కృష్ణ, సుమ,రవి,శైలజ , తదితరులు, పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



చిట్యాల ఫిబ్రవరి 21(సాక్ష్యం); చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ ఉత్సవాలలో విద్యార్థులు పుస్తకాల ప్రదర్శన,పొడుపు కథలు,సామెతలు, పోతరాజు,పిట్టలదొర,గౌడు,బటులు లాంటి వేషధారణలో విద్యార్థులు అలరించారు.అంతేకాకుండా విద్యార్థులు నాటికలు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. ఉత్తమ ప్రదర్శనలు కనబరిచిన విద్యార్థులకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు అనంతరం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మాతృభాష ను సంరక్షించుకోవాలని తెలిపారు.హిందీ ఉపాధ్యాయులు బాలయ్య మాట్లాడుతూ ప్రస్తుతము ఆంగ్లభాషపై మక్కువ చూపడం మానేసి తెలుగు భాషను బాగా నేర్చుకోగలిగితే అన్ని భాషలు చాలా సరళంగా నేర్చుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నైముద్దీన్,సాయిబాబా, మాధవి,నవ్య,సుశ్విత,శ్రీలత,తెలుగు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గుడిబండలో వానరానికి దినకర్మ చేసిన గ్రామస్తులు



కోదాడ ఫిబ్రవరి 21 (సాక్ష్యం) కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో గత తొమ్మిది రోజుల క్రితం అనారోగ్యంతో వానరకం మంగళ సీతారాములు ఇంటికి వచ్చిందని, దానికి అన్ని విధాల చికిత్స చేసినప్పటికీ గురువారం రోజు మృతి చెందింది. అయితే గ్రామస్తులు కలిసి ఘనంగా ఊరేగింపులతోటి ఖననం చేశారు. శుక్రవారం గ్రామస్తుల సహకారంతో మనిషికి ఏ విధంగా అయితే అర్చకులతో పిండాలు పెడతారో ఆ విధంగా అర్చకులతో పూజలు జరిపించి దిన కార్యక్రమం నిర్వహించారు. కాగా 1500 మందికి భోజనాలు ఏర్పాటు చేశారు. దాంతో కమిటీ వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి..

* సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు

కారింగుల అంజన్ గౌడ్



కోదాడ ఫిబ్రవరి 21 (సాక్ష్యం) ఆధారాలతో వార్తలు రాస్తే జీర్ణించుకోలేక మీడియాపై కావాలని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, పత్రికలను కించపరిచే విధంగా మాట్లాడడం రామగుండం ఎమ్మెల్యే అనుచరులకు తగదని తక్షణమే వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కోదాడ పట్టణంలో మాట్లాడుతూ ప్రజా సమస్య ఉంటేనే ఆధారాలతో పత్రికలు వార్తలు రాస్తాయన్నారు. రాజకీయంగా పరంగా ఏమైనా ఉంటే మీరు మీరు చూసుకోవాలి కాని, పరిధి దాటి మీడియాపై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. తక్షణమే మీడియాపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా మీడియా పవర్ ఏంటో చూపిస్తామని హెచ్చరించారు.



# విద్యార్థీ.. విజయీభవ!

**పండగలు వస్తున్నాయంటే కొత్త దుస్తులు ఎంత మామూలో.. పరీక్షలు వస్తున్నాయంటే భయం, ఒత్తిడి, ఆందోళన అంతే సర్వ సాధారణం. మార్చి వస్తున్నదంటే నూటికి తొంభై మంది విద్యార్థుల్లో బెరుకు బయల్దేరుతుంది. పరీక్ష తేదీ దగ్గర పడుతున్న కొద్దీ వణుకు. నిద్ర పట్టదు, భోజనం సహించదు, బుర్ర నిండా పిచ్చి పిచ్చి ఆలోచనలు,మనసులో ఓటమి భయం. వీటన్నిటికీ ఒకే కారణం.. పరీక్షా సమయం. ఈ ఒత్తిడిని చిత్తు చేయడం ఎలాగో తెలుసుకుంటే విద్యార్థిదే విజయం.**

పరీక్ష అనేది విద్యార్థికి ఓ పాజిటివ్ సవాల్. దాని గురించి నెగెటివ్‌గా ఆలోచిస్తే తీవ్రమైన సమస్య, కత్తి మీద సాము, ఏటికి ఎదురీదినంత కష్టం. పాజిటివ్‌గా ఆలోచిస్తే ఓ నిచ్చెన మెట్టు. చేయి పట్టుకొని ఒక్కొక్క మెట్టు ఎక్కించే మిత్రుడిలా కనిపిస్తుంది. ఉన్న స్థానం నుంచి ఉన్నత స్థానానికి తీసుకెళ్తుంది. అందుకే పరీక్షలను పాజిటివ్‌గానే తీసుకోవాలి, పాజిటివ్‌గానే ఎదుర్కోవాలి. ఆధునిక జీవితంలోని ప్రతి కోణంలో ఏదో ఒక రూపంలో ఎంతో కొంత ఒత్తిడి ఉండే తీరుతుంది. తట్టుకోవడం నేర్చుకోవాలి, పాజిటివ్‌గా మార్చుకునే ప్రయత్నం చేయాలి. మంచి మార్కులు రావేమో అన్న నెగెటివ్ థింకింగ్‌ను, మంచి మార్కులు తెచ్చుకోగలను అనే పాజిటివ్ ఆలోచనగా మార్చాలి.

కొంచెం ఒత్తిడి మంచిదే.. ఒత్తిడిని దెయ్యం లాగానో, భూతం లాగానో ఊహించుకోకూడదు. టీవీ ప్రకటనలో 'మరక మంచిదే' అన్నట్టు అలాగే ఒత్తిడి కూడా ఓ కోణంలో మంచిదే. విద్యార్థులు పరీక్షలు రాయటానికి, వారి సామర్థ్యాన్ని వెలికి తీయడానికి ఓ మోస్తరు ఒత్తిడి అవసరమే. దీన్ని యూ స్ట్రెస్ అంటారు. ఈ కొద్దిపాటి ఒత్తిడి కూడా లేకపోతే విద్యార్థుల్లో ప్రేరణ కలగదు. దీని మోతాదు మించితేనే సమస్య మొదలవుతుంది.

**రివిజన్ ఇలా..**

చదివింది బాగా గుర్తు పెట్టుకోవాలన్నా, పరీక్షల్లో విజయం సాధించాలన్నా రివిజన్ చాలా ముఖ్యం. చాలామంది విద్యార్థులు రివిజన్ అంటే అంతకుముందు చదివిన దాన్ని మళ్లీ చదవడం అనే పొరపాటు అభిప్రాయంతో ఉంటారు. రివిజన్ అంటే అసలు అర్థం, మెదడులో అప్పటికే నిల్వ ఉన్న సమాచారాన్ని దృశ్య రూపంలో గుర్తు తెచ్చుకోవడం. ఓ క్రమపద్ధతిలో రివిజన్ చేయడం ద్వారా పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవచ్చు. మొదటి రివిజన్ గంటలోపు, రెండో రివిజన్ 24 గంటల లోపు, మూడో రివిజన్ ఒక వారం లోపు, నాలుగో రివిజన్ నెల రోజుల లోపు చేస్తే ఆ సమాచారం అంతా లాంగ్ టర్మ్ మెమరీలోకి వెళ్తుంది. రాసేటప్పుడు చక్కగా గుర్తుకొస్తుంది.

**పరీక్ష ముందు రోజు..**

పరీక్షల ఒత్తిడి ఎదుర్కోవడానికి కొంత మానసిక సన్నద్ధత అవసరం. విద్యార్థికి ఏ లెక్కలో, ఫిజిక్స్, బయాలజీలో శత్రువులు కాదు. పరీక్షలంటే ఉండే భయమే అసలైన శత్రువు. కొన్ని నియమాలు పాటించడం ద్వారా ఆ భయాన్ని తరిమికొట్టొచ్చు.

శారీరకంగానూ, మానసికంగాను ఉత్సాహంగా ఉండాలంటే రోజూ 10 నిమిషాల వ్యాయామం తప్పనిసరి. జాకబ్‌సన్ రిలాక్సేషన్, డీప్ బ్రీత్ ఎక్సర్‌సైజెస్, విజువలైజేషన్ మొదలైనవి ఒత్తిడిని ఎదుర్కోవడానికి ఉపకరిస్తాయి. వీటిలో ఏదో ఒకటి సాధన చేయటం మంచిది.

పరీక్ష ముందురోజు ప్రశాంతంగా నిద్రపోయి శరీరాన్ని, మనసును రిలాక్స్ చేసుకోండి. రేపటి పరీక్షలు చక్కగా రాసినట్టు ఊహిస్తూ నిద్రలోకి జారుకోండి. మీ సబ్ కాన్షస్ మైండ్ మిమ్మల్ని పరీక్షకు సిద్ధం చేస్తుంది.

**పరీక్ష రోజు..**

పరీక్ష సమయంలో మితాహారం మంచిది. పరీక్షకు రెండు గంటల ముందు తక్కువ మోతాదులో తేలికగా జీర్ణమయ్యే ఆహార పదార్థాలు తీసుకోండి.

పరీక్ష హాల్లోకి వెళ్లే ముందు అరటిపండు తినండి. మెదడుకు కావాల్సిన గ్లూకోజ్ అందుతుంది. పరీక్షకు 15 నిమిషాల ముందు బబుల్ గమ్ నమలండి. దీంతో మెదడు ఉత్తేజితమవుతుంది. హాల్లోకి వెళ్లే ముందు బబుల్ గమ్ ఊసేయండి.

పరీక్షా కేంద్రానికి అరగంట ముందు చేరండి. కేంద్రం మొత్తం కలియ తిరగండి. ఇలా చేయడం ద్వారా ఆ ప్రదేశం కొత్తది అనే భావన మీ మనసు నుంచి పోతుంది. ధైర్యం పెరుగుతుంది.

**పరీక్ష హాలులో..**

పరీక్ష హాల్లో కూర్చున్న తర్వాత మనసు చలించకుండా స్థిరంగా ఉంచుకోండి. బొడ్డు కింది భాగంలో మీ సెంటర్ ఆఫ్ గ్రావిటీ ఉంటుంది, దానిపై అటెన్షన్ ఉంచండి. దీంతో శరీరానికి స్థిరత్వం వస్తుంది. మనసు కూడా స్థిరంగా ఉంటుంది.పరీక్ష హాలులో మీ చుట్టుపక్కల ఉన్నవారిని విచిత్ర వేషధారణలో ఊహించండి. వారి ముఖాలను ఫన్నీగా ఊహించుకోండి. మీలో మీరు నవ్వుకోండి. దీంతో మీ బాడీలో ఎండార్ఫిన్స్ రిలీజ్ అవుతాయి, మనసును తేలిక పరుస్తాయి. మెదడును చురుకుగా ఉంచుతాయి.ప్రశ్నపత్రం ఇచ్చిన వెంటనే సునిశితంగా పరిశీలించండి. ఏ సమాధానం రాయడానికి ఎంత సమయం కావాలో ముందుగానే నిర్ణయించుకోండి. రాసిన సమాధానాలు చెక్ చేసుకోడానికి పది నిమిషాలు మిగిలేటట్టుగా ప్లాన్ చేసుకోండి.

ప్రతి అరగంటకు ఓ నిమిషంపాటు విరామం తీసుకోండి. నెమ్మదిగా, బలంగా గాలి పీల్చి వదలటం ద్వారా మీ మెదడుకు ఆక్సిజన్‌ని అందించండి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. మధ్య మధ్యలో కొంచెం మంచినీళ్లు తాగుతూ ఉండండి. మీ బాడీ డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది.

**పరీక్ష తర్వాత..**

పరీక్ష రాసిన తర్వాత హాల్ నుంచి బయటికి వచ్చి తోటి విద్యార్థులతో చర్చించడం మంచిది కాదు. మీరు రాసిన జవాబు తప్పు అని ఎవరైనా అంటే ఆత్మవిశ్వాసం సన్నగిల్లే అవకాశం ఉంటుంది. దాని ప్రభావం మర్నాటి పరీక్షపై పడే ప్రమాదం ఉంటుంది. ఎవరితోనూ రాసిన పరీక్ష గురించి చర్చించవద్దు. అది ఏ విధంగానూ లాభం చేకూర్చదు. మరుసటి రోజు రాయాల్సిన పరీక్షపై ఫోకస్ చేయండి. ఒక సూర్య కిరణం ఏదీ సాధించలేదు. భూతద్దం వేల, లక్షల కిరణాలు ఏకం చేసి కాగితాన్ని కాల్చేయగలుగుతుంది. అదీ ఫోకస్‌కు ఉన్న శక్తి. ప్రతి విద్యార్థి అంతే ఫోకస్‌తో, తన భయాలను, అపోహలను బుగ్గి చేసి ఆత్మవిశ్వాసంతో పరీక్ష హాల్లో అడుగుపెడితే విజేతగా నిలవడం ఖాయం. విద్యార్థీ.. జయీభవ.. విజయీభవ!



# అందాన్ని కాపాడుకుందాం!

వేసవి మొదలైంది. మండే ఎండ.. ముఖ సౌందర్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా.. చర్మానికి, జుట్టుకు తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తుంది. అయితే, అందాన్ని కాపాడుకోవడానికి బ్యూటీ పార్లర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదనీ, ఆహారపు అలవాట్లలో కొన్ని మార్పులు చేర్పులు చేసుకుంటే చాలని అంటున్నారు బ్యూటీషియన్లు.వేసవిలో శరీరం డీహైడ్రేషన్‌కు గురవుతుంది. నీటిని ఎక్కువగా కోల్పోతుంది. ఫలితంగా.. చర్మం, జుట్టు నిర్జీవంగా మారుతాయి. పొడి చర్మం, చుండ్రు వంటి సమస్యలు ఇబ్బంది పెడతాయి. ఇలా కాకుండా ఉండాలంటే.. తగినన్ని నీళ్లు తాగాలి. అప్పుడే చర్మం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరం నుంచి టాక్సిన్స్‌ను బయటికి పంపుతుంది. జుట్టుకూ మేలుచేస్తుంది.ఎండలు, దాహం నుంచి ఉపశమనం పొందడానికి కూల్‌డ్రింక్స్‌ను ఎక్కువగా ఆశ్రయిస్తుంటారు. అంతేకాకుండా, చక్కెర కలిపిన ద్రవాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఇవి రెండూ.. రక్తంలో చక్కెర స్థాయులను పెంచేవే! ఫలితంగా, చర్మంపై ముడతలు ఏర్పడతాయి. అధిక చక్కెర.. జుట్టుకు చేటు చేస్తుంది. వెంట్రుకలను బలహీనపరుస్తుంది. చివరికి.. జుట్టు రాలే సమస్యను పెంచుతుంది. కాబట్టి.. వేసవిలో చక్కెరకు ఎంతదూరం ఉంటే.. అందానికి అంతమంచిది.

వేసవిలో చెమట రూపంలో శరీరం అధిక మొత్తంలో సోడియం కోల్పోతుందని కొందరు ఉప్పును ఎక్కువగా తీసుకుంటారు. ఇలా చేయడం.. ఆరోగ్యానికి ఏమాత్రం మంచిదికాదు. చర్మానికి, జుట్టుకు కూడా హానికరమే.ఇక జంక్ ఫుడ్ కూడా జుట్టుకు, చర్మానికి నష్టం చేకూరుస్తుంది. ఇందులో ఉండే అధిక క్యాలరీలు, చక్కెరలు, సంతృప్త కొవ్వులు.. ముఖ సౌందర్యాన్ని దెబ్బతీస్తాయి. మొటిమలు, బ్లాక్ హెడ్స్ రావడానికి కారణం అవుతాయి. జుట్టునూ బలహీనపరుస్తాయి.కాఫీ, టీలాంటి కెఫిన్ ఉన్న పానీయాలు తీసుకున్నా.. చర్మం డీహైడ్రేట్ అవుతుంది. విటమిన్లు, ఖనిజాలు లోపిస్తే.. జుట్టు, చర్మానికి ముప్పు వాటిల్లుతుంది. చర్మంపై దద్దుర్లు ఏర్పడటంతోపాటు జుట్టు సహజత్వాన్ని కోల్పోతుంది. మానసిక, శారీరక ఒత్తిడి కూడా..

జుట్టు, చర్మం ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. యోగా, ధ్యానంతో ఒత్తిడిని తగ్గించుకోవాలి. క్రమం తప్పని వ్యాయామం.. రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. జుట్టు, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.



# భవిష్యత్తుకు బంగారుబాట!

తరాలు మారుతున్న కొద్దీ.. పిల్లల పెంపకంలోనూ మార్పు వస్తున్నది. ఒకప్పుడు విలువలే.. తల్లిదండ్రుల తొలి ప్రాధాన్యంగా ఉండేది. ఆ తర్వాత కాలంలో.. చదువు, డబ్బుకు ప్రాధాన్యత పెరిగింది. అయితే, ఈ ఉరుకుల పరుగుల జీవితంలో.. పిల్లలకు సమయం కేటాయించడమే కష్టమైపోతున్నది. వారికి ఉన్నత విలువలు.. ఆరోగ్యకరమైన అలవాట్లను నేర్పించడం గగనమే అవుతున్నది. ఫలితంగా.. వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతున్నది. అలా కావొద్దంటే.. వారికి బాల్యం నుంచే ఉన్నత విలువలను నేర్పించాల్సిన అవసరం ఉన్నది. అప్పుడే వారి భవిష్యత్తుకు బంగారు బాట పడుతుంది.చిన్న కుటుంబాలు, పెద్దల పర్యవేక్షణ లేకపోవడం.. నేటితరానికి శాపంగా పరిణమిస్తున్నాయి. చాలామంది పిల్లల్లో మంచి, మర్యాద లోపిస్తున్నది. ఈక్రమంలో వారికి పెద్దలతో ఎలా ప్రవర్తించాలో నేర్పాల్సిన అవసరం ఉంది. థాంక్యూ, సారీ, ప్లీజ్.. లాంటి మాటలను బాల్యం నుంచే అలవాటు చేయాలి. అవసరంలో 'డిమాండ్' కాకుండా.. 'రిక్వెస్ట్' చేసేలా పిల్లల్ని ప్రోత్సహించాలి. ఇలాంటి మంచి, మర్యాదలే.. పిల్లల సామాజిక నైపుణ్యాలను పెంచుతాయి. వారి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాయి.

పిల్లలకు బాల్యం నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి. అప్పుడే.. పెద్దయ్యాక ఆర్థిక ఇబ్బందుల్లో పడకుండా ఉంటారు. ఆర్థిక సమస్యలు ఎదురైనా.. సులభంగా బయటపడతారు. పాకెట్ మనీని ఎలా వాడుకోవాలో నేర్పించాలి. ఖర్చులను ఎలా ప్లాన్ చేసుకోవాలో, డబ్బును ఎలా ఆదా చేసుకోవాలో చెప్పాలి. అంతేకాకుండా.. బ్యాంకు అకౌంట్‌ను నిర్వహించడం, చెక్కులు రాయడం, డిపాజిట్లు చేయడం వంటి బ్యాంకింగ్‌కు సంబంధించిన ప్రాథమిక నైపుణ్యాలపై అవగాహన కల్పించాలి.

'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే సత్యాన్ని.. పెద్దలు గ్రహించి, పిల్లలకూ బోధించాలి. పొద్దెక్కేదాకా పడుకోకుండా.. తెల్లవారుజామునే నిద్ర లేవడం అలవాటుగా మార్చాలి. ఉదయం వ్యాయామం నుంచి మొదలుపెడితే.. పోషకాహారం తినడం, ఆరుబయట ఆటలాడటం, కంటి నిండా నిద్రపోవడం వరకూ.. అన్నీ ఆచరించేలా ప్రోత్సహించాలి. ఆరోగ్యకరమైన అలవాట్లతోనే జీవితం ఆనందంగా సాగుతుందనే విషయాన్ని వారికి చెప్పాలి.


ప్రపంచాన్ని అరచేతిలో చూపిస్తున్న స్మార్ట్‌ఫోన్.. వారికి చెడు వ్యసనాలనూ పరిచయం చేస్తున్నది. అందుకే, ఎదిగే పిల్లల ఫోన్, కంప్యూటర్‌పై ఓ కన్నేసి ఉంచాలి. వారు ఏం చేస్తున్నారో.. ఏం చూస్తున్నారో ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలి. పిల్లలను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడానికి ముందు.. పెద్దలు మారాలి. ఏవైనా చెడు వ్యసనాలు ఉంటే వెంటనే మానేసి, పిల్లలకు ఆదర్శంగా నిలవాలి.

పిల్లల ముందే సిగరెట్లు, మద్యం తాగడం మానుకోవాలి. బాల్యం నుంచే బాధ్యతాయుతంగా ఉండటం నేర్పించాలి. డబ్బు విషయంలోనే కాదు.. అవసరం ఉన్నవారికి సహాయం చేయడం, ఉన్నదాన్ని ఇతరులతో పంచుకోవడం, చిన్నచిన్న ఇంటి పనులను చక్కబెట్టడం లాంటివి అలవాటు చేయాలి. ఇలాంటివి పిల్లల్లో మంచి వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తాయి.

# జుట్టుకి అద్దం అతికించేద్దాం!

జడ వేసినా ముడి వేసినా విరబోసినా దానికంటూ ఓ స్టైల్ ఉంటుంది. మనం వేసుకునే దుస్తుల్ని బట్టి హెయిర్ స్టైల్ మారిపోతూ ఉంటుంది. పూలు మొదలు రాళ్ల బ్రూచ్‌ల దాకా సిగను ఎన్నో విధాలుగా సింగారిస్తాం. అందులోనూ ఎవరి మోడల్ వారిది. దేని ఆకర్షణ దానిది. అయితే జడ అలంకారంలో పూలు మినహాయిస్తే మిగిలినవి చేసేందుకు కాస్త శ్రమ అవసరం. సమయమూ పడుతుంది. మనం ఏ తరహా హెయిర్ స్టైల్ వేసినా దాన్ని చిటికెలో వావ్ అనిపించేలా చేసేందుకు 'మిర్రర్ హెయిర్ స్టిక్ ఆన్ యాక్సెసరీలు' వస్తున్నాయి.ఇవే జడను అలంకరించే అద్దాలు. డైమండ్, త్రికోణం, బొట్టులాంటి మోడళ్లతో పాటు గుండ్రంగా ఉండేవీ ఇందులో వస్తున్నాయి. జడ వేసుకోవడం పూర్తయ్యాక అచ్చం బొట్టు బిళ్లలను అతికించుకున్నట్టు వెనక ఉన్న స్టిక్కర్ తీసేసి వెంట్రుకల మీద అతికించుకోవడమే. సాధారణమైన అద్దాల తరహాలో ఉండేవాటితో పాటు బంగారు రంగులోవీ ఇందులో దొరుకుతున్నాయి. అలంకారం చిటికెలో అయిపోవాలి, కొత్తగానూ కనిపించాలి అనుకుంటే ఇదో మెరుపులాంటి ఐడియా. జుట్టును తళతళా మెరిపించే ప్రక్రియ!





# 70 ఏండ్ల.. పరుగు

సిరిసిల్లలో మరమగ్గాలు నిరంతరం పరిగెడుతూనే ఉంటాయి. పట్నం ముందుండే మానేరు వేగంగా పరుగులు తీస్తుంటుంది.అదే సిరిసిల్లలో అలుపెరగని పరుగులు తీస్తున్న ఓ పెద్దావిడా ఉంది! ఆమె పేరు టమాటం రామానుజమ్మ. బాల్యంలో సరదాగా మొదలైన ఆమె పరుగు వయసు పెరిగే కొద్దీ.. కొత్త శక్తి పుంజుకుంది. ఏ పోటీకి వెళ్లినా.. పతకం గెలుచుకునేంత వేగం అందుకుంది. ఏడు పదుల వయసులోనూ ఓటమెరుగని పరుగుల రాణిగా పేరు గడించిన రామానుజమ్మ కథ ఇది..ఈ రోజుల్లోనూ బడిలో పరుగు పందెం ఉందంటే పేర్లు ఇవ్వడానికి విద్యార్థులు తటపటాయిస్తారు. ఈ తరం ఆడపిల్లలు కూడా.. పరుగు మనకు సంబంధించిన క్రీడ కాదనుకుంటారు. కానీ, అరవై ఏండ్ల కిందట.. 'పరుగు పందెంలో పాల్గొనాలని ఆసక్తి ఉన్నవాళ్లు పేర్లు ఇవ్వండి' అనగానే రామానుజమ్మ టక్కున లేచి నిల్చునేది. పేరు ఇవ్వడంలోనే కాదు.. తన పేరును నిలబెట్టుకోవడంలోనూ అంతే ఉత్సాహం కనబరచేది. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన రామానుజమ్మ తండ్రి చిన్నపాటి ప్రైవేట్ పాఠశాల నడిపేవాడు. ఆ రోజుల్లోనే ఆమె డిగ్రీ వరకు చదివింది. తర్వాత తండ్రి పాఠశాల బాధ్యతలు భుజానికెత్తుకుంది. చాలీచాలని జీతంతో బతుకు పందెంలో పరుగులు తీస్తూనే ఉంది.

**చిన్నప్పటి నుంచీ..:** చిన్నప్పటి నుంచీ రామానుజమ్మకు ఆటలంటే ఇష్టం. అందులోనూ పరుగంటే ప్రాణం. ఇంటి నుంచి బడికి, బడి నుంచి ఇంటికి తిన్నగా నడుచుకుంటూ వెళ్లడం చాలా అరుదుగా కనిపించేది. చిరుతలా పరుగులు తీసేది. బడిలో జరిగే పరుగు పందెంలో ఆమె బరిలో దిగితే, మిగతావాళ్లంతా రెండో స్థానం కోసమే పోటీపడేవారు. అంత మెరుపు వేగం ఆమె సొంతం. స్వతంత్ర, గణతంత్ర దినోత్సవాల సందర్భంగా పాఠశాలలో జరిగే ఆటల పోటీల్లో రామానుజమ్మ తప్పకుండా ఉండాల్సిందే! ప్రైజు గెలవాల్సిందే!! మరోవైపు బయట ఎక్కడ పరుగు పోటీ ఉన్నా బడి ఎగ్గొట్టి మరీ అందులో పాల్గొనేది. గెలిచి తీరేది!! డిగ్రీ పూర్తయ్యాక.. తండ్రి నిర్వహిస్తున్న పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా చేరింది. బడిలో పనిచేస్తూనే.. ఎక్కడ పరుగుల పోటీలు జరిగినా స్కూల్‌కు సెలవు పెట్టి వాటిలో పాల్గొనేది. ఆరోగ్యశాఖలో సూపర్‌వైజర్‌గా పనిచేసే భాషయ్యతో రామానుజమ్మ వివాహమైంది. పెండ్లి తర్వాత కూడా ఆమె తన పరుగు ఆపలేదు. భర్త కూడా ఆమెకు మద్దతుగా నిలిచాడు. మరింత పట్టుదలతో రాష్ట్రస్థాయి పోటీల్లోనూ పాల్గొని సత్తా చాటిందామె.



**బరిలో దిగితే:** రామానుజమ్మ 1996లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన పరుగుల పోటీల్లో పాల్గొని స్వర్ణ పతకం సాధించింది. అప్పటికి ఆమె వయసు సుమారు నలభై ఏండ్లు. 1997లో ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో నిర్వహించిన ఏపీ అమెచ్యూర్ అథ్లెటిక్స్‌లో బంగారు పతకం గెలుపొందింది. 1998-99లో హైదరాబాద్‌లో నిర్వహించిన అథ్లెటిక్స్‌లోనూ గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నది. 2004, 2005లో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి (100, 200 మీటర్ల) పోటీల్లోనూ రెండుసార్లు బంగారు పతకాలను గెలుపొందింది. 2007లో వరంగల్, 2012లో విశాఖపట్టణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రథమ స్థానంలో నిలిచింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అయోధ్యలో భారత్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరుగు పందెంలో 70 ఏండ్ల విభాగంలో రెండు పతకాలు (800, 1500 మీటర్లు) సాధించింది. తాజాగా, కర్ణాటకలోని మంగళూరులో నిర్వహించిన సౌత్ ఆసియా మాస్టర్ అథ్లెటిక్ ఓపెన్ చాంపియన్‌షిప్ అంతర్జాతీయస్థాయి పోటీల్లో (800 మీటర్లు) పాల్గొని కాంస్య పతకం పొందింది. మలేషియాలో జరిగిన అంతర్జాతీయ పోటీలో (200 మీటర్ల) పాల్గొని తృతీయ స్థానంలో నిలిచి తెలంగాణ కీర్తిపతాకాన్ని ఎగరేసింది. ఏటా నిర్వహించే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటూ పతకాలు దక్కించుకున్నది. మొత్తంగా 300 బంగారు, 250 వెండి, 50 కాంస్య పతకాలు సాధించింది.

**ఆరోగ్యమే మహాభాగ్యం:** 'చాలామందికి నాలుగు పదుల వయసు దాటగానే.. బీపీ, షుగర్ పలకరిస్తుంటాయి. మేమున్నామంటూ మోకాళ్ల నొప్పులు వచ్చేస్తాయి. పరుగును మించిన ఔషధం లేదు. నాకు ఏ బీపీ, షుగర్ లేదు. ఈ పరుగు నాకు పతకాలను మాత్రమే కాదు.. ఆరోగ్యాన్నీ అందించింది. సాత్విక ఆహారం మాత్రమే తీసుకుంటాను. ఉదయం అల్పాహారానికి బదులు వివిధ ఆకుల కషాయాలు తీసుకుంటాను. రాగులు, కొర్రలతో చేసిన పదార్థాలే తింటాను. మాంసాహారానికి దూరంగా ఉండటమే నా ఆరోగ్య రహస్యం' అంటున్నది రామానుజమ్మ. పరుగుతోపాటు జావెలిన్ త్రో, కరాటే, కర్రసాము, యోగా లాంటి పోటీల్లోనూ రామానుజమ్మ ప్రవీణురాలే. ఎన్నో పాఠశాలల్లో పిల్లలకు ఉచితంగా కరాటే, కర్రసాము, యోగాపై శిక్షణ ఇస్తున్నది. సిరిసిల్లవాసులంతా ఆమెను 'పరుగుల బామ్మా!' అని ఆప్యాయంగా పలకరిస్తారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో సుందర్ రాజ్ యాదవ్ ను సమిష్టిగా గెలిపించుకుందాం

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ సతీమణి ఆశాజ్యోతిహావరంగల్ జిల్లా నెక్కొండ మండల వ్యాప్తంగా ప్రచారంతో పాటు కరపత్రాలనుఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆశాజ్యోతి మాట్లాడుతూ సమాజ నవ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో కీలకమైందనన్నారు.



అలాంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రైవేటు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావాలంటే మీ మొదటి ప్రాధాన్యత ఓటు 19వ నెంబర్ లో వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికల్లో బీసీ సంఘాలుహౌఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలు బలపర్చిన అభ్యర్థి ఎస్ సుందర్ రాజ్ యాదవ్ ను గెలిపించుకోవడం కోసం నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూహౌ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ సతీమణి ఆశాజ్యోతి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ కుమార్ యాదవ్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్హౌనియోజకవర్గ నాయకులు మరుపల వీరస్వామి కురుమ, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి, నర్సంపేట మండల నాయకులు ఎల్లబోయిన కుమారస్వామి, నల్లబెల్లి మండల నాయకులు చల్లా నారాయణ, ప్రమోద్ కుమార్, గంద్రకోట రాకేష్ కుమార్హౌఉపాధ్యాయులుహౌల్గొన్నారు.

## ప్రజల ప్రాణాలకు ఎలాంటి హానీ జరగకుండా తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారింపు

### విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తప్పవు
### ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపిఎస్


ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 21(సాక్ష్యం న్యూస్)
ఇటీవల ములుగు జిల్లాలో కొంత మంది రైతులు వేటగాళ్లు వన్య ప్రాణుల కోసం అమర్చిన కరెంట్ తీగల వలన ములుగు మండలం అబ్బాపూర్ గ్రామ సమీపంలోని మొక్కజొన్న తోట వద్ద ఒక మహిళా చనిపోగా, మంగపేట మండలం పాలయిగూడెము గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ఒక మగ వ్యక్తి గాయాల పాలయినాడు, దీని పై స్పందించిన ములుగు ఎస్పీ. శబరిష్, పి ఐపిఎస్ జిల్లా పోలీస్ యంత్రాగాన్ని అప్రమత్తం చేయడం జరిగింది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మరే ఇతర ప్రజల ప్రాణాలకు హానిగలకుండా ములుగు జిల్లాలో వన్య ప్రాణుల వేట కోసం కరెంట్ తీగలు అమరుస్తున్న వారిని గ్రామాల వారిగా గుర్తించి వారిపై జిల్లా పోలీస్ అధికారులు బైండోవర్ కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ములుగు ఎస్పీ సమక్షంలో ములుగు , పోలీసు శాఖ ద్వారా ఈనెల 5న కరెంట్ తీగలు అమర్చడం వలన కలిగే ప్రమాదాలు ఈలాంటి కేసులలో నేరస్థులు చట్టపరంగా ఎదుర్కొనే జైలు శిక్షలు గురించి,నేరాలు చేసే వారి గురించి ముందస్తు సమాచారం ఇచ్చిన వారికీ 5,000/- రూపాయల నగదు బహుమతి ప్రోత్సహం, అందించడం జరుగుతుంది అని పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ పోస్టర్లను ములుగు మండలంలోని అన్ని మండల, గ్రామ ప్రజా కూడలిలో పోలీస్ అధికారులు అంటించారూ, మండలాల వారీగా ఆటోల సహాయంతో మైక్ ద్వారా ప్రచారం చేస్తూ ప్రజలలో అవగాహన పెంపోందిచడం జరిగింది.



ఈ ప్రచారానికి ప్రజల నుండి విశేష స్పందన రావడం జరిగింది, ఈ నెల 10న రాత్రి అబ్బాపూర్ గ్రామ శివారులో 19 న రాత్రి కుమ్మరపల్లి గ్రామ శివారులో పంట పొలాల్లో వన్య ప్రాణుల వేట కోసం కొంత మంది వేటగాళ్లు కరెంట్ తీగలను అమర్చినట్లు స్థానిక ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు ములుగు ఎస్ఐ వెంటనే సంఘటన స్థలంకి వెళ్లి వాటిని తొలగించడం జరిగింది ఆ కరెంట్ తీగలు అమర్చిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది, దీని వలన రాత్రి సమయంలో పొలాలకు వెళ్లే రైతుల ప్రాణాలకు ప్రమాదం తప్పింది, పై సమాచారం అందించిన వారి వివరాలు గొప్యంగా ఉంచి వారికీ 5000/- నగదు బహుమతి ఇవ్వడం జరిగింది, ఈ లాంటి వినూత్న ప్రోగ్రాం నిర్వహించినటువంటి ములుగు డీఎస్పీ రవీందర్,ములుగు. శంకర్, ములుగు వెంకటేశ్వరావుని ములుగు ఎస్పీ డాక్టర్ శభరిష్ ఐపిఎస్ అభినంధిచినారు. ఈ విధంగా వన్య ప్రాణులు వేట కోసం ఎవరైనా కరెంటు తీగలు అమర్చినట్లయితే చట్టపరమైన కఠిన చేర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నీటి సరఫరా లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారించాలి

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 21 (సాక్ష్యం న్యూస్):
గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యల పరిష్కారానికి ఫిర్యాదుల స్వీకరణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 18005994007 టోల్ ఫ్రీ నంబర్ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనికి సంబంధించిన కాల్ సెంటర్ హైదరాబాద్ మిషన్ భగీరథ హెడ్ ఆఫీసులో ఈ టోల్ ఫ్రీ నంబర్ 24/7 పనిచేస్తుంది. ఫిర్యాదు స్వీకరించిన 24 గంటల్లో సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. ములుగు జిల్లాలోని అన్ని గ్రామాలలో తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులున్నా ఈ నెంబర్ కాల్ చేయండినీ.సిహెచ్. సుభాష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మిషన్ భగీరథ ఇంట్రా డివిజన్, ములుగు జిల్లా వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు



# లొంగిపోయిన మావోయిస్టు ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
మావోయిస్టు పార్టీ గొత్తికోయ ఏరియా కమిటీ సభ్యురాలు మావోయిస్టు ప్రొటెక్షన్ గ్రూప్ మహిళ కమాండర్ వంజెం కేషా ఆలియాస్ జన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సీపీ అంబర్ కిషోర్ ఝా ముందు లొంగిపోయింది. లొంగుబాటుకు సంబంధించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. చత్తీస్ గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పామెడ్ మండలం, రాసపల్లి గ్రామానికి చెందిన వంజెం కేషా బాల్యం నుంచే చైతన్య నాట్య మండలిలో పనిచేయడంతో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులతో పరిచయాలు కావడంతో 2017లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టే కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరారు. రెండు సంవత్సరాల పాటు పున్నెం జోగ అధ్వర్యంలో చైతన్య నాట్యమండలిలో పనిచేసింది. ఇదే సంవత్సరం కేషాను పార్టీ నాయకత్వం అబుజ్మడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కడారీ సత్యనారయణ రెడ్డికి ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమించింది. 2021 సంవత్సరంలో కేంద్ర మావోయిస్టు నాయకత్వం కేషాను ఏరియా కమిటీ సభ్యురాలిగా నియమించింది. 2022 డిసెంబర్ వరకు ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా పనిచేసి కేషా మరో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు రమేష్ ను (ప్రస్తుతం మహరాష్ట్ర జైలులో వున్నాడు) వివాహం చేసుకోని ఉత్తర బస్తర్ డివిజన్ లో కొద్ది కాలం పనిచేసింది. అనంతరం 2024 ఎప్రిల్ మాసంలో తిరిగి కంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయన రెడ్డి ఆలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ బాధ్యతలు చేపట్టింది. కేషా తండ్రి హిడ్మా కూడా మావోయిస్టులలో పనిచేశాడు. ప్రస్తుతం అతను జైలులో ఉన్నాడు. పోలీసుల



ఎదుట లొంగిపోయిన వంజెం కేషాపై 4 లక్షల రూపాయల ప్రభుత్వ రివార్డు వున్నట్లుగా సీపీ వెల్లడించారు. పార్టీలో పనిచేసిన సమయంలో కేషా కొహిలబేడా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు పార్టీ సభ్యులతో పోలీసుల బలగాలపై కాల్పులు జరపడంతో ఒక పోలీస్ అధికారి మరణించగా మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటనతో పాటు అబుజ్మాడ్ ప్రాంతంలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో ఒక పోలీస్ అధికారి మరణించాడు. ఈ రెండు సంఘటనల్లో వంజెం కేషా నిందితురాలుగా ఉన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు అందిస్తున్న పునరావాస పథకాలకు ఆకర్షితులు కావడంతో పాటు, తాను సురక్షితంగా లొంగుబాటు అయ్యేందుకు పూర్తి సహయ సహకారాలు అందిస్తామన్న వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఇచ్చిన హామీలతో పాటు ప్రస్తుతం మావోయిస్టు పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడం, ఆరోగ్యం కుడా సహకరించక పోవడంతో కేషా లొంగిపోయిందని కమిషనర్ వెల్లడించారు

# నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ స్థాయి ప్రాజెక్ట్ ఎక్స్పో

హైదరాబాద్:
స్థానిక గుండ్లపోచంపల్లి పరిధిలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో "ఇగ్నైట్ 2%ఎ%25" పేరిట జాతీయ స్థాయి ప్రాజెక్ట్ ఎక్స్పో ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెఎన్టియుహెచ్ ఐ.టి విభాగాధిపతి శ్రీ డా. వనమాల ఉమారాణి గారు మరియు గౌరవ అతిథిగా సిబిఐటి ప్రిన్సిపాల్ శ్రీ డా. సి వి నర్సింహులు గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా జంత్రీ లాబ్స్ డైరెక్టర్, శ్రీ పి నరేంద్ర వర్మగారు, సిబిఐటి ఏఐ మరియు డిఎస్ ప్రొఫెసర్ డా. ఆర్ మదన మోహన్, ఐఏఆర్ఈ కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ డా. పి. గోవర్ధన్ గారు, ఎన్రిచ్ హెచ్సిఎం సొల్యూషన్స్ హెచ్ ఆర్ కన్సల్టెంట్ శ్రీ విభ కళ్యాణి గారు, గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రొఫెసర్ పి గోపాల్ కృష్ణ గారు, పేటెంట్ ఐపిఆర్ సొల్యూషన్స్ డైరెక్టర్ మరియు శాస్త్రవేత్త డా. ఎం శంకర్ రావు గారు, ఎంఎల్ఆర్ఐటి ప్రొఫెసర్ డా. వి త్రిమూర్తులు గారు హాజరయ్యారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథి డా. ఉమ రాణి గారు మాట్లాడుతూ, నేటి సమాజంలో ఎదురయ్యే సమస్యలను సమర్ధవంతంగా ఎదురుకోగల సత్తా నేటి యువత కు ఉండాలని అందుకు తగ్గ ఆవిష్కరణలు ఎప్పటికప్పుడు జరగాలని తెలిపారు. అందుకు ఇలాంటి విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన సిబిఐటి ప్రిన్సిపాల్ శ్రీ డా. సి వి నర్సింహులు గారు మాట్లాడుతూ నేటి సమాజం ఎదురుకుంటున్న నిజ జీవిత సమస్యలను గుర్తించి వాటికి అనుగుణంగా సృజనాత్మక పరిష్కారాలు ఉండాలని అందుకు తగ్గ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ఇటువంటి ప్రాజెక్ట్ ఎక్స్పోల వల్ల జ్ఞాన సముపార్జనే కాకుండా, నాయకత్వ లక్షణాలు కూడా మెరుగుపర్చుకోవడానికి ఇదొక సదవకాశం అని తెలిపారు. తదనంతరం కళాశాల కార్యదర్శి శ్రీ జె త్రిశూల్ రెడ్డిగారు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని తద్వారా నూతన ఆవిష్కరణలు జరుగుతాయని తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ శ్రీ డా. ఏ మోహన్ గారు మాట్లాడుతూ, నేడు జరిగిన ప్రాజెక్ట్ ఎక్స్పో వల్ల విజ్ఞార్జన జరుగుతుందని, అందువల్ల పరిశ్రమలు మరియు విద్యాసంస్థల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తుందని అందుకు తమ కళాశాలలో ఉన్న కేంద్ర గ్రంథాలయం కూడా ఎంతో సహకరించగలదని తెలిపారు. తదుపరి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డా. ఆర్ లోకనాథంగారు మాట్లాడుతూ, ఈ సదవకాశాన్ని అందరు ఉపయోగించావుకోవాలని, విద్యార్థుల ప్రతిభ వెలికితీసేందుకు, వర్ధమాన ఇంజనీర్లకు వారి సృజనాత్మకత మరియు సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తుందని తెలిపారు.





ఈ కార్యక్రమానికి నాలుగు రాష్ట్రాల 25 కళాశాలల నుండి 450 బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి. ఈ ప్రాజెక్ట్ ఎక్స్పోలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిన శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విద్యార్థుల కు ప్రథమ బహుమతిగా పదివేల రూపాయల నగదు, ద్వితీయ స్థానం లో నిలిచిన నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు ఏడు వేల రూపాయల నగదు, తృతీయ స్థానం లో నిలిచిన గోకరాజు రంగరాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులకు ఐదు వేల రూపాయల నగదు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమ సమన్వయకర్తలు డీన్ సీఎస్ఈ డా. డి మురళి గారు,సీఎస్ఈ విభాగాధిపతి డా. జి రాము గారు ఎఫ్ఎంఈ విభాగాధిపతి కిరణ్మయి గారు , ప్రొ. డా. డి వెంకట్రావు గారు, ఈఈఈ విభాగాధిపతి డా. శశికళ గారు , ప్రో. డా. దిలీప్ రెడ్డి గారు, ప్రొ. శ్రీ లక్ష్మి గారు, మెకానికల్ విభాగాధిపతి అశోక్ కుమార్ గారు, ఎంబీఏ విభాగాధిపతి నాగరాజు గారు,సివిల్ విభాగాధిపతి వెంకటేశ్ గారు, డీన్ ఐసిటి శ్రీనివాస్ గారు, ప్రొ. సౌమ్య గారు, ప్రొ. వరప్రసాద్ గారు, జనరల్ మనగెర్ గోపాల్ రెడ్డి గారు, ప్రొ. దినకరన్ గారు, రాజేష్ వివిధ విభాగపు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వరంగల్ నల్గొండ ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి

### భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

సాక్ష్యం న్యూస్ ఫిబ్రవరి 21
దంతాలపల్లి ప్రతినిధి
దంతాలపల్లి మండల కేంద్రంలోని పలు



పాఠశాలల్లో టాపస్ ల టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ...గత ప్రభుత్వం 317 జీవోను తీసుకువచ్చి ఉపాధ్యాయులను నానా ఇబ్బందులకు గురిచేసి వారి మనోభావాలు దెబ్బతీసింది అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలో అసలు ఉపాధ్యాయుల గురించి ఈరోజు వరకు కూడా ఎప్పుడు పట్టించుకోలేదు అన్నారు. ఇప్పటివరకు 5 డిఎల్ పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. ఓటమి భయంతోనే ఈరోజు అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ అభ్యర్థులను నిలబెట్టలేదని అన్నారు. ఈ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను చూసి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఈ ఎన్నికల నుండి పారిపోయాయని ఎద్దేవ చేశారు. బిజెపి అభ్యర్థిని గెలిపించినట్లయితే ఉపాధ్యాయుల పక్షాన తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన శాసనమండలిలో పోరాటం చేస్తాడని అన్నారు. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి



పులి సరోత్తమ్ రెడ్డిని బారి మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు, బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, మానుకోట పార్లమెంట్ కో కన్వీనర్ సింగారం సతీష్, డోర్నకల్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, దంతాలపల్లి మండల అధ్యక్షులు భరత్, డోర్నకల్ నియోజకవర్గ నాయకులు దాసరి మురళి, చిన్నాల ప్రవీణ్, మల్పరాజు ఉమేష్, నాగిరెడ్డి అనిల్, ఉమేష్ యాదవ్, సరెడ్డి రాణి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని కలిసిన ఆదివాసీలు

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 21(సాక్ష్యం న్యూస్):
ఆదివాసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర నాయకులు చందా లింగయ్య ఆధ్వర్యంలో భద్రాద్రి జిల్లా.ములుగు జిల్లా గిరిజన ఇసుక సొసైటీల అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని కలిసి నూతన ఇసుక పాలసీ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీలకు నష్టం జరుగుతుందని



గిరిజన సొసైటీల ద్వారానే ప్రభుత్వం ఇసుక నిర్వహించాలని వినతిపత్రాన్ని అందజేశారు ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న చట్టాలు హక్కులకు గిరిజన ఇసుక సొసైటీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తదనుగుణంగానే నూతన ఇసుక పాలసి ఉంటుందని ఒక క్యూబిక్ మీటర్ మీద ప్రస్తుతం ఉన్న ధరలకు తగ్గట్టుగానే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు ఈకార్యక్రమంలో గిరిజన సంఘలా నాయకులు దబ్బకట్ల.సుమన్. వట్టం శుభద్ర ముద్దబోయిన.రవి, టింగా.బుచ్చయ్య, ఈసం. రాజు, గోగ్గాలి.రామకృష్ణ, పుసం.కార్తిక్.ప్రశాంత్.మడి. శోభన్ మొదలగు వారు పాల్గొన్నారు

# నెరవేరిన గ్రామస్తుల కల, ఫలించిన అశోక్ సాదుల కృషి!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట.
శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి, భీమ్లాతాండ, శంకర్ తాండ, పాంబండ, పోతులబోగూడ గ్రామాల మీదుగా రోడ్డు రావాలని మా గ్రామస్తుల కల, నేడు ఆ కల నిజమైన వేళ అని అందుకు కారణం మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు అశోక్ సాదుల తెలియజేశారు. గతంలో ఈ రోడ్డు బాగలేక ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోయారని పోతులబోగూడ నుండి నవాబుపేట వరకు రోడ్డు కావాలని అశోక్ సాదుల చాలా సంవత్సరాల నుండి ఉద్యమాలు, పోరాటాలు మరియు భిక్షాటన చేయడం జరిగిందని అలాగే రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ను నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ని కలిసి ఈ రోడ్డు గురించి విన్నవించుకోవడం జరిగిందని, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి తో చాలాసార్లు విన్నవించుకున్న పట్టించుకోకపోవడంతో ఫోన్లో మాట్లాడుతూ మాకు రోడ్డు కావాలని అడిగినందుకు నాపై కేసులు పెట్టించడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ను కలిసి అశోక్ సాదుల ప్రజా సంగ్రామ యాత్రకు గ్రామ ప్రజలను భారీ ఎత్తున తీసుకెళ్లి రోడ్డు సమస్య గురించి వివరించి వినతి పత్రాలను అందజేయడం జరిగింది. వారు వెంటనే స్పందించి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజనలో భాగంగా సిఆర్ఎఫ్ సెంట్రల్ రోడ్ ఫండ్స్ లో నుండి ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, నిధులు మంజూరైన కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్ దొరకడం లేదని కాలయాపన చేయడం జరిగింది. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్డు పనులు మొదలైన నత్త నడకన సాగుతున్నాయని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ను అశోక్ కలిసి



నిధులు మంజూరైన కూడ పనులు నత్తనడకన సాగుతున్నాయని ఎంపీకి వివరించగా అధికారులతో ఆఫీసర్లతో మాట్లాడి రోడ్డు పనులు వేగవంతం చేపించి పూర్తి చేపించడం జరిగిందని అన్నారు. ఆయన ఇన్నాళ్లు చేసిన కృషికి ఫలితం దక్కిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రామస్తుల తరపున దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి మెదక్ ఎంపీ రఘునందన్ రావు కి ధన్యవాదాలు తెలియజేశారు అలాగే చండీ, భోజ్య తాండ, రెడ్యా తాండ, గోమారం, లచ్చిరెడ్డిగూడెం, నవాబ్ పేట్ గ్రామాల మీదుగా రోడ్డు పనులు త్వరగా మొదలుపెట్టి పూర్తి చేయాలని తెలియజేశారు. అది పూర్తయిన వెంటనే గోమారంలో మన ప్రధాని నరేంద్ర మోడీ కి పెద్ద ఎత్తున పాలాభిషేకం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసిత ఆదివాసులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు ..

### భట్టి విక్రమార్కకు మెమోరండం... చందా

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 21,( సాక్ష్యం న్యూస్ )
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితులైన ఆదివాసీలకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని ఆదివాసి సంఘాల జేఏసీ జాతీయ అధ్యక్షులు చందా లింగయ్య దొర మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డిమాండ్






చేశారు. శుక్రవారం హైదరా బాద్ ప్రజా భవన్ లో నిర్వహించిన ప్రజాదర్బార్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ బి టి పి ఎస్ నిర్మాణంలో భూములు కోల్పోయిన ఆదివాసీలకు 2014 సంవత్సరం నుండి ఇప్పటివరకు ఆదివాసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గిరిజన భూములపై గిరిజనేతరులకు కాస్తు లో ఉన్నట్లు తప్పుడు రికార్డులు సృష్టించి గ్రామస్థాయి అధికారుల నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికారులు ప్రభుత్వం కేటాయించిన భూమి ఖరీదు మొత్తం సొమ్ము రూ.400 కోట్లు మింగారని తెలిపారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి దోషులను శిక్షించి నష్టపోయిన ఆదివాసీలకు భూమి ఖరీదు తో పాటు కుటుంబానికి ఒక ఉద్యోగం, ప్రత్యేక ప్యాకేజీ, గృహ నిర్మాణం పునరావాసం కల్పించాలని కోరారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్కకి మెమోరాండం అందజేశారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన ఆయన తక్షణమే విచారణ జరిపించి ఆదివాసీలకు న్యాయం చేస్తానని ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి బాధితులు కుంజ వెంకటరమణ, చిడెం నాగేశ్వరరావు, పూనెం జయ గోపాల్, కుంజా నాగేశ్వరరావు, మడకం పెంటయ్య, కుంజ ఆదిలక్ష్మి, పూనెం విజయలక్ష్మి, మడకం నాగమణి, కొడె%శీ% నరసమ్మ, ఏనిక మంగమ్మ, మునిగల శారద, సోలం రోజ, బొగ్గం శిరీష, పాయం నిరోషా, కారం మమత,జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘంనాయకులు , జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర ,పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను, పోలిశెట్టి హరీష్, కొమరం శేఖర్, బిల్లం సాంబశివరావు, జట్ల నరసింహారావు, తదితరులు , పాల్గొన్నారు.

## తునికాకు సేకరణ పనులు ప్రారంభించాలి నిమ్మల వెంకన్న

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 21,( సాక్ష్యం న్యూస్ )
గిరిజనులు, గిరిజనేతర పేదలకు ఉపాధిని కల్పిస్తున్న తునికాకు సేకరణ పనులను వెంటనే ప్రారంభించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు



నిమ్మల వెంకన్న అటవీ శాఖ అధికారులను , ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పినపాక మండలం ఏడుల్ల బయ్యారం క్రాస్ రోడ్ లో గల అటవీ శాఖ కార్యాలయంలో ఆయన అధికారులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ అటవీ శాఖ ప్రతి సంవత్సరం జనవరి నాటికే టెండర్ల ప్రక్రియను పూర్తి చేస్తుంది, కానీ ఈ ఏడాది తాత్సారం చేసిందని తెలిపారు. టెండర్ల పనులు పూర్తవ్వకపోవడంతో ఆదివాసీలు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు , తదితరులు,పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలి

### ఎమ్మెల్సీ పోలింగ్ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి.

### పీఓలు, ఏపీఓ, ల శిక్షణ తరగతుల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 21 (సాక్ష్యం న్యూస్)
వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కోరారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వరంగల్- ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలను ఉద్దేశించి కలెక్టర్ కీలక సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఇదివరకు నిర్వహించిన ఎన్నికల విధులే కదా అని శిక్షణ తరగతులను తేలికగా తీసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని తెలుసుకోవాలని సూచించారు. ప్రధానంగా అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే, శాసన మండలి ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొంత భిన్నంగా ఉంటుందన్నారు. బ్యాలెట్ పద్ధతిన జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియలో ఓటింగ్ నిర్వహణకు ఒకింత ఎక్కువ వ్యవధి పట్టే అవకాశాలు ఉన్నందున ఓపిగ్గా, సంయమనంతో వ్యవరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. 27వ తేదీన ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్ లో ఉన్న వారికి వరుస క్రమంలో టోకెన్ నెంబర్లు అందించి వారిచే ఓటింగ్ జరిపించాలన్నారు. పోలింగ్ కు ఒక రోజు ముందుగానే ఈ నెల 26వ తేదీన ఉదయం 8.00 గంటలకు ప్రిసైడింగ్ అధికారులు తమ బృందంతో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. పంపిణీ కేంద్రాల వద్ద అందించే పోలింగ్ సామాగ్రి, బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, చెక్ లిస్ట్ లో పొందుపర్చబడిన దానికి అనుగుణంగా మెటీరియల్ అంతా కేటాయించబడినదా లేదా అన్నది జాగ్రత్తగా సరిచూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ సామాగ్రిని పరిశీలించుకున్న మీదట తమ బృందంతో కలిసి అధికార యంత్రాంగం సమకూర్చిన వాహనంలోనే నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎంతో బాధ్యతాయుతంగా,



జాగ్రత్తగా పోలింగ్ ప్రక్రియను జరిపించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ చిన్న తప్పిదానికి కూడా తావు లేకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. నిర్లక్ష్యానికి తావిస్తూ, తప్పిదాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల లోనికి సెల్ ఫోన్లు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ముందస్తుగానే పోలింగ్ విధుల గురించి పరిపూర్ణమైన అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ రోజు బ్యాలెట్ బాక్సులు తీసుకొని, పోలింగ్ ప్రక్రియ ముగిసిన మీదట వాటిని నల్గొండ లోని రిసెప్షన్ సెంటర్ లో అప్పగించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులను పీ.ఓలు తమ పర్యవేక్షణలో తమ వెంటే ఉంచాలని జాగ్రత్తలు సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళి ప్రకారంగా ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పక్కాగా విధులు నిర్వహించాలన్నారు. ఓటర్లు, అభ్యర్థుల ఏజెంట్లు వివిధ అంశాలపై సందేహాలను లేవనెత్తే అవకాశాలు ఉన్నందున వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత పి.ఓలదే అని అన్నారు. పోలింగ్ పూర్తయిన అనంతరం పక్కాగా రికార్డు బుక్కులలో వివరాలను పొందుపరుస్తూ నివేదిక తయారు చేయాలని సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పి.ఓ లు, ఏ.పీ.ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ హమీద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.
ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ.ఓ. రాజ్ కుమార్, ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, పర్యవేక్షకులు సలీమ్, శివకుమార్, తదితరులు ఉన్నారు.

## మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 21 (సాక్ష్యం న్యూస్)
జిల్లాలో మాదకద్రవ్యాల నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయాలని, మాదకద్ర వ్యాల వల్ల కలిగే అనర్థాలపై జిల్లాలో ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో మాదకద్రవ్యాల నిషేధం ( నార్కోటిక్ డ్రగ్స్ )పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని జూనియర్, డిగ్రీ కళాశాలలో యా%శీ%టీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేశారా? లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. యా%శీ%టీ డ్రగ్ కమిటీల ద్వారా మాదకద్రవ్యాల నిషేధంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలలోనూ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు డ్రగ్స్ పై క్షేత్రస్థాయిలో నిఘా పెట్టలని అన్నారు. కేవలం



పోలీసు శాఖ మాత్రమే కాకుండా ఆబ్కారీ శాఖ అధికారులు కూడా మాదకద్రవ్యాల నిషేధంపై కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ఇంటర్ ఎడ్యుకేషన్ అధికారి నేతత్వంలోనూ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్యశాఖ అధికారులు సైతం ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల నెలవారి సమావేశాలలో డ్రగ్స్ నిషేధం గురించి తెలిపి క్షేత్రస్థాయిలో వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇక ముందు జరిగే యాంటి నార్కోటిక్ సమావేశాలకు ఆయా శాఖల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిషేధంపై నిర్వహించిన కార్యక్రమాల నివేదికను తయారుచేసి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. మాదకద్రవ్యాలను జిల్లాలో పూర్తిగా నిషేధించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు.
ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, డి సి ఆర్ బి డిఎస్పీ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి, డిఇఓ వైద్య ఆరోగ్యశాఖ అధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పై కేసు పెట్టిన రాజలింగమూర్తి దారుణహత్య.

- రాజలింగమూర్తి హత్య ముమ్మాటికి టిఆర్ఎస్ హత్య.
- హత్య రాజకీయాలను ప్రేరేపించడమే మీ లక్ష్యమా కేసిఆర్
- మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 21(సాక్ష్యం న్యూస్)
తెలంగాణలో హత్య రాజకీయాలు మొదలుపెట్టిన టిఆర్ఎస్ పార్టీ. నీ ప్రజలు ఎన్నికలలో ఓడించి తగిన బుద్ధి చెప్పిన వారు మారలేదునీ కాలేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టు స్కాం పై కేసు పెట్టినందుకు చంపేస్తారా అంటూ తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.మాజీ సీఎం కెసిఆర్, హరీష్ రావు, ఇతర అధికారుల పై కేసు వేసిన రాజలింగమూర్తి. నేడు కోర్టులో కేసు విచారణ ఉండగా నిన్న హత్యకు గురైన రాజలింగమూర్తి.భూపాలపల్లి లో నడిరోడ్డుపై కత్తులతో దాడి. నీ తీవ్రంగా ఖండించారు. మేడిగడ్డ కుంగుబాటుపై కొన్నేళ్లగా రాజలింగమూర్తి పోరాటం. చేస్తున్నారు అన్నారు' మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల



కాంగ్రెస్ పార్టీ నాయకులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ కాళేశ్వరంలోని మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు విషయంలో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్రావు, ఇతర అధికారులపై కోర్టులో కేసు వేసిన నాగవెల్లి రాజలింగమూర్తి హత్యకు గురయ్యారు.భూపాలపల్లి పట్టణంలో నడిరోడ్డుపై ఆయనను గుర్తుతెలియని వ్యక్తులు దారుణంగా చంపేశారు. కడుపులో, తలపై కత్తులతో పొడిచారు. పేగులు బయటపడి అక్కడికక్కడే మృతి చెందారు.మాజీ సీఎం కెసిఆర్ పై కేసు పెట్టిన రాజలింగమూర్తి దారుణహత్య,రాజలింగమూర్తి హత్య ముమ్మాటికి టిఆర్ఎస్ హత్యే,హత్య రాజకీయాలను ప్రేరేపించడమే మీ లక్ష్యమా కేసిఆర్ అంటున్న ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.కాలేశ్వరం, మేడిగడ్డ ప్రాజెక్టు స్కాం పై కేసు పెట్టినందుకు చంపేస్తారా అంటూ ప్రశ్నిస్తున్న తెలంగాణ ప్రజలు.మాజీ సీఎం కెసిఆర్, హరీష్ రావు, ఇతర అధికారుల పై కేసు వేసిన రాజలింగమూర్తి.నేడు కోర్టులో కేసు విచారణ ఉండగా నిన్న హత్యకు గురైన రాజలింగమూర్తి.భూపాలపల్లి లో నడిరోడ్డుపై కత్తులతో దాడి.మేడిగడ్డ కుంగుబాటుపై కొన్నేళ్లగా రాజలింగమూర్తి పోరాటం చేస్తున్నారని కక్షపూరితంగా హత్య చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,గ్రామ నాయకులు, అన్ని అనుబంధాల సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన నూతన కమిటీ సభ్యులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,ఫిబ్రవరి 21 ,(సాక్ష్యం న్యూస్)
పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ను 14 టైర్స్ టిప్పర్ ఓనర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు ఈశ్వర్ రెడ్డి ,సెక్రటరీ నాగభూ షణం ,ట్రెజరర్ శాంతి కుమార్ , శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , 14 టైర్ టిప్పర్ ఓనర్స్ , కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.



## భారత్ ను కర్బన ఉద్గార రహిత నెట్ జీరో దేశంగా మార్చడమే లక్ష్యం..

### జాతీయ స్థాయి సదస్సులో సిఎండి బలరాంమ్.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి 21,( సాక్ష్యం న్యూస్)
2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత నెట్ జీరో దేశంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్నామని




సింగరేణి సంస్థ చైర్మన్ ఎండి ఎన్ బలరాం అన్నారు. శుక్రవారం హైదరాబాద్ కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వహించిన జాతీయ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్ వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని, ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత నెట్ జీరో దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ కీలక ఖనిజాల ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని, ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారు 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని అన్నారు. కావునా పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి



చేయటం ఎంతో అవసరమని,ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే ,ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ మరియు ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడి కోల్ మూమెంట్, జీ.ఎం కో-ఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జీ.ఎం లు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పోరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు,తదితరులు, పాల్గొన్నారు

## క్రాఫ్ట్ టీచర్ కరుణ కుమారికి ఎక్సెలెన్సీ అవార్డు

హన్మకొండ, 21 ఫిబ్రవరి సాక్ష్యం

అంతర్జాతీయ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, హన్మకొండ అసంతా భవన్లో ఫ్రాన్సిస్ మిషన్ ఆఫ్ సోషల్ సర్వీసెస్ సొసైటి ఆధ్వర్యంలో నిన్న జరిగిన కార్యమంలో కరేమబాద్ ఉన్నత పాఠశాల లో క్రాఫ్ట్ టీచర్ కరుణ కుమారి గారికి



గతసంవత్సరంలో బాలల రక్షణ మరియు మహిళా సాధికారత, బాలల హక్కులు, బాల్యవివాహాల నిరోధం ఇతర సామాజిక అంశాలపైన విద్యార్థులకు ఇతరులకు అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్న అందుకుగాను " ఎక్సలెన్సీ అవార్డుతో " సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, బాలల సంక్షేమ కమిటి సభ్యులు, కరుణ, కోర్డినేటర్ సుదర్శన్, శ్రీకాంత్, డాక్టర్ సుధాకర్, పోలీస్ శాఖ అధికారులు, ఇతర సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా శ్రీ చైతన్య కళాశాలలో ఏపీ విద్యార్థిని ఆత్మహత్య?



ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 21:

ఖమ్మం జిల్లాలోని శ్రీ చైత న్య జూనియర్ కళాశాలలో ఈరోజు విషాదం నెలకొంది, ఇంటర్ ఫస్టియర్ చదువు తున్న విద్యార్థిని దేగల యోగానందిని (17) అనే విద్యార్థిని ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది, తన హాస్టల్ గదిలోనే ఉరి వేసుకున్నట్లు తెలుస్తుంది.. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె చనిపోయి నట్లు వైద్యులు నిర్ధారించా రు. ఆమె స్వస్థలం ఏపీ లోని అల్లూరి జిల్లా ఏట పాక గ్రామానికి చెందినదిగా గుర్తించారు. ఈ విషయాన్ని ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కాగా విద్యార్థిని ఆత్మహ త్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు హాస్పిటల్ వద్ద ఆందోళన చేపట్టారు...ఆమె కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘట నపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా సాధికారత దిశగా అడుగులు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

మహిళా సాధికారత దిశగానైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం, మ్యానుఫాక్చరింగ్ యూనిట్ ను ప్రణాళికతో ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డీఆర్డీఏ, వి-హబ్ అధికారులతో దామెర మండలం ల్యాదెళ్ల గ్రామంలో ఏర్పాటు



చేయనున్న పరకాల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ఏర్పాటుకు కలెక్టర్ సమీక్షించారు. ల్యాదెళ్లలో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఉదయం వి-హబ్ (ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్స్ హబ్) ప్రతినిధులు, ఇతర అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధికి, ఉత్పత్తి తయారీకి సంబంధించి వార్షిక ప్రణాళికను రూపొందించాలన్నారు. పరకాల నియోజకవర్గ పరిధిలోని మహిళా గ్రూపులకు ఏయే అంశాల్లో శిక్షణను అందించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో శిక్షణానంతరం మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ నెలకొల్పడానికి ఉన్న అవకాశాలను వి-హబ్ సహకారంతో అంచనా వేసేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయగా అక్కడ పరిశీలించిన అంశాలను కలెక్టర్ కు వివరించారు. డీఆర్డీఏ, వి-హబ్ ఆధ్వర్యంలో ల్యాదెళ్లలో నైపుణ్యాభివృద్ధి, మాన్యూఫాక్చరింగ్ హబ్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో మహిళలకు జ్యూట్ బ్యాగ్స్ తయారీ, ఫుడ్ ప్రాసెసింగ్, కంప్యూటర్ ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్స్, బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్ తదితర అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ మేన శ్రీను వి- హబ్ డైరెక్టర్ జాహిద్ షేక్ అసోసియేట్ డైరెక్టర్ ఊహాసజ్జ పాల్గొన్నారు.

## ఖేడ్ నిరుపేద ఆడబిడ్డ కుటుంబానికి అండగా ఉంటాం ఖేడ్ ముస్లిం కమిటీ..

నారాయణఖేడ్ ఫిబ్రవరి 21(సాక్ష్యం న్యూస్ )..

నారాయణఖేడ్ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ఖేడ్ కు చెందిన ఆడపిల్ల వివాహానికి 22,500 రూపాయలు మరియు ఒక క్వింటల్ బియ్యం విరాళంగా ఇచ్చిన కమిటీ ఎప్పటికీ కూడా ముస్లిం కమిటీ ప్రతి ఒక్క ఆడపడుచులకు వివాహానికి తోడుగా ఉంటామని తెలిపారు ఖేడ్ ముస్లింలు ప్రతి ఒక్కరికి అండగా ఉంటాం అని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ప్రెసిడెంట్ వసీం హతీబ్, వైస్ ప్రెసిడెంట్ అక్బర్ ఖాన్, జాయింట్ సెక్రెటరీ ఎండి ఇసాక్, అడ్వైజర్ ఇమ్రాన్ హతీబ్ , సాయిలు పటేల్, నర్వ మల్లేశం, బాబా ఖాన్, మొహమ్మద్ ముజీబ్, షారుఖాన్, ముక్రం ఖాన్, అజీమ్ సాబ్ ఆర్టీసీ, జమీల్ సాబ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా పంచవటి విద్యాలయ 21వ వార్షికోత్సవం

మహబూబ్ నగర్ , 21 ఫిబ్రవరి సాక్ష్యం

మహబూబ్ నగర్ పట్టణంలోని పంచవటి విద్యాలయ 21వ వార్షికోత్సవాన్ని పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పంచవటి పాఠశాల ఆవరణలోనికి ప్రవేశించిన వెంటనే నాడు సీతారామ లక్ష్మణులు సేదతీరిన , మునులు ఋషులు నివాసం ఏర్పరచుకొన్న గోదావరి నదీ తీరంలోని పంచవటి గుర్తుకు వచ్చింది అన్నారు. నాటి మన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ ప్రాంతం ఉందని తెలిపారు. నాటి మధురస్మృతులు నేను ఇక్కడ పునశ్చరణ చేసుకుంటున్నాని తెలిపారు. చిన్నారుల నృత్యరూపకాలు, వారి అభినయాలు మనల్ని మరో లోకంలోకి తీసుకెళతాయని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి అనిత రెడ్డి మాట్లాడుతూ తమ పిల్లలకు చదువుతో పాటుగా మంచి సంస్కారం కూడా అందిస్తున్నామని తెలిపారు. తమ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశ విదేశాలలో ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. పంచవటి పాఠశాల విద్యార్థులు ప్రతి సంవత్సరం జిల్లాలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు, అత్యుత్తమమైన ర్యాంకులు సాధించి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత స్థాయిలో గుర్తింపు తెస్తున్నారని తెలిపారు. విద్యానిధికి విరాళం: విద్యాభివృద్ధికి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా విద్యానిధి కార్యక్రమాన్ని మన జిల్లాలో ప్రారంభించామని తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించాలని కోరారు. పంచవటి పాఠశాల యాజమాన్యం విద్యానిధికి రూ.5 లక్షల విరాళం శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో చిన్నారుల నృత్యరూపకాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ తూము శ్రీకాంత్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీమతి అనిత రెడ్డి, ప్రిన్సిపల్ వెంకటరమన, స్టాఫ్, విద్యార్థులు, అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.









## ఎంలు మారారే గానీ తెలంగాణ పాలనలో ఎలాంటి మార్పు లేదు

మెదక్ జిల్లా ప్రతినిధి 21 ఫిబ్రవరి సాక్ష్యం

సీఎంలు మారారే గానీ తెలంగాణ పాలనలో ఎలాంటి మార్పు లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను మేధావులు గెలిపించి సత్తా చాటాలన్నారు. ఎన్నికల తరువాత ప్రజా సమస్యలపై ఉద్యమబాటలో పయనిస్తామన్నారు. అనేక రాష్ట్రాల్లో మోదీ నేతృత్వంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధిలో దూసుకుపోతుందో చూస్తున్నారని చెప్పారు. కర్ణాటక, హిమాచల్, తెలంగాణలో అవినీతి, అక్రమ ప్రభుత్వాల చేతకాని విధానాల వల్ల కనీసం జీతాలివ్వలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన గ్యారెంటీలు, సబ్ గ్యారెంటీల మాట దేవుడెరుగు, కనీస హామీలను కూడా అమలు చేయలేని పరిస్థితుల్లో 14 నెలలుగా తెలంగాణలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణను అప్పులకుప్పగా మార్చాయని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి మండిపడ్డారు. దశ, దిశను సూచించే ఎన్నికలు..తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర దశ దిశను సూచించే ఎన్నికలని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ లో శుక్రవారం ఉదయం ఉపాధ్యాయులతో జరిగిన మీట్ అండ్ గ్రీట్ లో పాల్గొని ప్రసంగిస్తూ బీఆర్ ఎస్, కాంగ్రెస్ విధానాలను తూలనాడారు. మేధావులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, రైతులు, రైతు కూలీలు, మహిళలు, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీల అమలులో చతికిలపడిందని ఎద్దేవా చేశారు. నిరుద్యోగ భృతి రూ. 4వేలు, మహిళలకు రూ. 2500, ప్రతీ దళిత కుటుంబానికి రూ. 12 లక్షలు, రైతులు, రైతు కూలీలకు ఆదుకుంటామన్న హామీలన్నీ నీటిమూటలుగానే




మిగిలాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీలిచ్చి ఇప్పుడు వారిని కనీసం కలవడం కూడా లేదని మండిపడ్డారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చినవి, చేసినవన్నీ మోసపూరిత హామీలేనని, ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఇంకేం లేవన్నది తేలిపోయిందని కేంద్రమంత్రి విమర్శించారు. దివాళా తీసిన ఆర్థిక పరిస్థితి ..తెలంగాణలో ఆర్థిక పరిస్థితి పూర్తిగా దివాళా తీసిందని, ఉద్యోగులకు జీతాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఐదు డీఏలపై మాట్లాడే పరిస్థితి లేదన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అప్పుల కుప్పగా మార్చిందని అదే దిశలో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పాలన కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలు, అహంకారపూరిత చర్యలు, అధికార దుర్వినియోగం తప్ప ఇరు ప్రభుత్వాల పాలనలో మార్పు ఏమీ లేదన్నారు. మార్పు వచ్చిందంటే కేవలం కేసీఆర్, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ కుటుంబాల్లోనే వచ్చిందని విమర్శించారు. రాష్ట్రాన్ని గాడిన పెట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. ఈ శాసనమండలి ఎన్నికల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ వైఫల్యానికి వ్యతిరేకంగా రానుందని బీజేపీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఈ మార్పులో విద్యావంతులు, ఉపాధ్యాయులు, మేధావులు కీలక పాత్ర పోషించి మోదీ ప్రభుత్వాన్ని అక్కున చేర్చుకోవాలని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయంతో తమ పార్టీకి మరింత మద్దతు లభిస్తుందని దీంతో మరింత బలపడి ప్రభుత్వాల మెడలు వంచే ఉద్యమబాటలో పయనిస్తామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

## నూతన నేత్రం కంటి ఆసుపత్రి ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంపీ.

నారాయణఖేడ్ ఫిబ్రవరి 21(సాక్ష్యం న్యూస్ )

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "నేత్రం కంటి ఆసుపత్రి" ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ ఆసుపత్రిని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి శేఖర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యేలు







మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలో అధునాతన సౌకర్యాలతో కూడిన కంటి ఆసుపత్రి ప్రారంభమవడం ఎంతో గర్వకారణమని, రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు ఆసుపత్రి బృందం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ ఆసుపత్రి ఆధునిక చికిత్సా పద్ధతులనుఅందించడంతోపాటు, పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయనున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం యాక్షన్ కమిటీ సభ్యులు, జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, వివిధ సంఘాలు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.ఈ ఆసుపత్రి ప్రారంభంతో నారాయణఖేడ్, పరిసర గ్రామాల ప్రజలకు అధునాతన కంటి చికిత్స అందించే ఒక మంచి అవకాశం లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## మార్కెట్ మాయాజాలంలో దివాళ తీస్తున్న రైతులు

### మిర్చి కొనుగోళ్ళలో కోలమానం లేకపోవడం అన్యాయం

### మార్కెట్లను సందర్శించిన రైతు నాయకులు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను మార్కెట్ మాయాజాలంలో సరైన గిట్టుబాటు ధర రాక దోపిడికి గురవుతూ దివాలా తీస్తున్నారని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి అన్నారు. శుక్రవారం అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్), తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఖమ్మం ,మహబూబాద్ జిల్లా కేసముద్రం వ్యవసాయ మార్కెట్లను సందర్శించి రైతుల పంటలు కొనుగోళ్ళను పరిశీలించి రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆయా మార్కెట్ చైర్మన్లు సిబ్బందితో మార్కెట్ వసతులపై చర్చించారు. హాఈ సందర్భంగా నాయకులు రైతు సంఘం పెద్దారపు రమేష్ సోమిడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు పండించే అన్ని పంటలకు శాస్త్రీయ పద్ధతిలో నిర్ణయించకపోవడం వల్ల దళారులు వ్యాపారులు కుమ్మక్కై అతి తక్కువ ధర కొనుగోలు చేస్తున్నారన్నారు. దీంతో పెట్టిన పెట్టుబడి సైతం రాక రైతులు ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నారన్నారు. ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమే మిర్చి పండించిన రైతులని ధరలు భారీగా పడిపోవడంతో తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో అర్థం కాని పరిస్థితులలో మిర్చి రైతులు ఆందోళనతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ ఎనుమాముల మార్కెట్లో సరైన మార్కెట్ ధర రావడంలేదని దోపిడీ ఎక్కువగా ఉన్నదని చాలామంది రైతులు ఖమ్మం మార్కెట్ రావడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. కేసముద్రం మార్కెట్లో ఈనామ్ విధానంతో పంటల కొనుగోళ్ళ వల్ల రైతులకు మేలు జరుగుతుందని పాలకులు చెప్పినప్పటికీ ఆచరణలో అందుకు విరుద్ధంగా నడుస్తుందన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానం అమలు అయితే ప్రభుత్వ మార్కెట్ సిస్టం దెబ్బతిని మార్కెట్ వ్యవస్థ పూర్తిగా కార్పోరేట్ శక్తుల చేతుల్లోకి వెళుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావాలన్నా ఉత్పత్తి ఖర్చులు తగ్గాలన్న మార్కెట్లో కనీస వసతులు ఉండాలన్న రాజకీయాలకతీతంగా ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు. రైతాంగ సమస్యలపై ఉద్యమ కార్యాచరణ చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ సందర్భన బృందంలో ఏఐకేఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఓదేల రాజన్న శ్రీనివాస్ లింగయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





## బొడ్డు బాబురావుకు డాక్టరేట్..

చిట్యాల ఫిబ్రవరి 21(సాక్ష్యం):

చిట్యాల పట్టణానికి చెందిన బొడ్డు బాబురావు కు మనం ఫౌండేషన్ ద్వారా హైదరాబాద్ లో గురువారం రాత్రి డాక్టరేట్ అవార్డు పొందడం పట్ల మాజీ సర్పంచ్ జిట్ట నగేష్ హర్షం వ్యక్తం



చేశారు.సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులుగా బొడ్డు బాబురావు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు మనం ఫౌండేషన్ గుర్తించి ఈ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు తెలిపారు.హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత పరిషత్ భవనం లో గురువారం రాత్రి మాజీ బి.సి కార్పొరేషన్ చైర్మన్ ఒకలా భరణం క్రిష్ణ మోహన్దా,డా ఆది నారాయణ,రిటైర్డ్ జడ్జి నేరళ్ళ మాల్యాద్రి చేతుల మీదుగా బాబురావు అవార్డు పొందటం శుభపరిణామం అని కొనియాడారు.అవార్డు కు సహకరించిన మనం ఫౌండేషన్ చైర్మన్ డా,కె చక్రవర్తి,ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జగన్ రాకతోనే మిర్చి రైతుల సమస్యలు తెలిసాయి

**ఇన్నాళ్లూ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదో చెప్పాలి**

**వైఎస్ షర్మిల వ్యక్తిగత ఎజెండాతో మాట్లాడుతున్నారు**

**వైకాపా నేత, మాజీమంత్రి బొత్స విమర్శలు**

విశాఖపట్నం,ఫిబ్రవరి21(సాక్ష్యం): ఏపీలో కక్ష సాధింపు రాజకీయాలు జరుగుతున్నాయని మాజీ మంత్రి, వైసీపీనేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. జగన్ నేరుగా వెళ్లి మిర్చి రైతులు పడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారని తెలిపారు. ఆ పర్యటన తర్వాతే మిర్చి రైతులు సమస్య ప్రభుత్వానికి తెలిసిందని అన్నారు. ఢిల్లీలో సంబంధిత మంత్రి లేకపోయినా మిర్చి రైతుల సమస్యలు కోసం మాట్లాడటానికి వెళ్తున్నామని సీఎం చంద్రబాబు ఎలా చెబుతారని ప్రశ్నించారు. జగన్ వెళ్తే కానీ మిర్చి రైతులు ఇబ్బందులు ప్రభుత్వానికి తెలియలేదా అని నిలదీశారు. ఈ ప్రభుత్వానికి రైతులు, వ్యవసాయం పట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. మిర్చి రైతుల సమస్యలు తెలుసుకోవడానికి జగన్ వెళ్తే ఈల్లీగల్ యాక్టివిటీ ఎలా అవుతుందని ప్రశ్నించారు. తమరి మ్యూజికల్ నైట్‌కు వెళ్లడం ఏ ఆక్టివిటీ అవుతుందని నిలదీశారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ప్రాధాన్యం లేదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. భూ కుంభకోణాలపై వేసిన సిటీ నివేదికను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆది ఏ ప్రభుత్వ హయాంలో జరిగిన నివేదిక బయటపెట్టాలన్నారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యక్తిగత అజెండాతో మాట్లాడుతున్నారని విమర్శించారు. వ్యక్తిగత ఎజెండాలకు రాజకీయాల్లో తావులేదని చెప్పారు. జగన్మోహన్ రెడ్డికి మిర్చి యార్డ్‌కు వెళ్లవద్దని ఎన్నికల కమిషన్ ఏం చెప్పలేదని అన్నారు. కోడి కత్తి కేసులో జగన్మోహన్ రెడ్డి హాజరకాకపోతే కోర్టు నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. గ్రూప్ 2లో రోస్టర్ విధానంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. అభ్యర్థులకు ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సూపర్ సిక్స్ హామీలు పూర్తిగా అమలు చేయడంలో సీఎం చంద్రబాబు విఫలమయ్యారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు వైసీపీ దూరంగా ఉందని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

## చెట్లు నరకితే కఠిన చర్యలు

**మొక్కల రక్షణకు ఏర్పాట్లు**

నిజామాబాద్,ఫిబ్రవరి21(సాక్ష్యం): మొక్కల పెంపకంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా అటవీ అధికారులు అన్నారు. అక్రమంగా చెట్లను నరికే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కోతుల బెడద పేరుతో చెట్లను నరుకుతున్నారని అన్నారు. ఇలా చేయడం వల్ల గ్రామాల్లో పచ్చదనం కరువవుతుందన్నారు. చివరకు పీల్చడానికి గాలికూడా దక్కదని అన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా చెట్లను నరికినా, దొంగకర్ర ఎగుమతి చేసినా తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. మానవాళికి ప్రాణవాయువును అందించే చెట్ల సంరక్షణ పౌరుల సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. మొక్కల నర్సరీల్లో ఎండాకాలం వాటిని కాపాడడానికి అటవీ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను ఎండల నుంచి కాపాడటానికి సన్నాహాలు చేస్తున్నారు. మొక్కలు ఎండల నుంచి తట్టుకునేలా షెడ్‌నెట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది మొక్కలను నాటి టార్గెట్ పూర్తిచేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి ఒకరు అన్నారు. ఎండల నుంచి మొక్కలకు రక్షణ ఉండేందుకు గ్రీన్‌షెడ్‌నెట్‌లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మొక్కల పెంపకంపై ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. వీటి పెంపకంలో క్షేత్రస్థాయి సిబ్బందిని కూడా అలర్ట్ చేశాం.గ్రామప్రాంతాల్లో మొక్కలు నాటడానికి అనువుగా అన్నీ సిద్ధం చేశామని అన్నారు. పంపిణీ చేయడానికి మొక్కలను వననర్సరీల్లో సిద్ధం చేసామన్నారు. ఆయా నర్సరీల్లో గ్రామాల్లో అందజేయడానికి మొక్కలు సిద్దంగా ఉన్నాయి. వివిధ రకాల నీడనిచ్చే, పండ్ల, పువ్వుల మొక్కలను సైతం పెంచుతున్నారు. ప్రధానంగా టేకు, వేప, కానుగ, ఖర్జూర, ఈత, నెమలినార, చింత, దానిమ్మ, జామ, గుల్మోర్గ, మర్రి, రావి తదితర మొక్కలు అందుబాటులో ఉన్నాయి. వేసవిని తట్టుకునే మొక్కలు కూడా ఉన్నాయి. కాగా ఎండల నుంచి మొక్కలను కాపాడుకోవడానికి షెడ్‌నెట్‌లను విరివిగా ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి అధికారులు కూడా నర్సరీలను సందర్శించి మొక్కల వివరాలను సేకరించారు.

## మాతృభాష ఔన్నత్యాన్ని తెలియచేయాలి

**విద్యార్థుల్లో సృజనను పెంపొందించాలి**

**అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో మంత్రి దుర్గేశ్**

నిడదవోలు,ఫిబ్రవరి21(సాక్ష్యం): విద్యార్థుల్లో మాతృభాషపై అనురక్తిని పెంపొందించేందుకు కృషి చేయాలని అధ్యాపకులకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. అరతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా తెలుగు భాష గొప్పతనాన్ని వివరించిన మంత్రి మాతృభాష పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. తెలుగు భాష కోసం కృషి చేసిన గొప్ప సాహితీ వేత్తల శ్రమను నేటి తరానికి తెలిపే బాధ్యతను తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఉపాధ్యాయులను కోరారు. శుక్రవారం నిడదవోలు పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. శ్రీకృష్ణదేవరాయలుతో సహా తెలుగు భాష గొప్పతనాన్ని విశ్వవినువీధుల్లో విహరింపజేసిన అనేక మంది మహానుభావులను మంత్రి దుర్గేష్ స్మరించుకున్నారు. ఈ క్రమంలో వారి స్ఫూర్తిని కొనసాగిస్తూ మాతృభాషపై విద్యార్థుల్లో అనురక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆంగ్లంతో పాటు మాతృభాష అవసరాన్ని విద్యార్థులకు తెలపాలని సూచించారు. తమిళనాడు తరహాలో తెలుగువారు సైతం మాతృభాష కోసం దోహదపడాలన్నారు. మాతృభాష పరిరక్షణ కోసం , తెలుగు భాష వ్యాప్తికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తెలుగు భాషా సాంస్కృతిక వికాసం కోసం సహకరించేందుకు సాంస్కృతిక శాఖ మంత్రిగా తానున్నానని తెలిపారు. తెలుగు భాష అంతరిస్తే తెలుగుజాతి అంతరిస్తుందని తెలుపుతూ మాతృభాష అభివృద్ధికి, ఔన్నత్యానికి పాటుపడాలన్నారు.

## గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులకు న్యాయం చేయండి

విజయవాడ,ఫిబ్రవరి21(సాక్ష్యం): గ్రూప్-2 మెయిన్స్ అభ్యర్థులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గ్రూప్-2 మెయిన్స్‌కు అర్హత సాధించిన 92,250 మంది అభ్యర్థుల తరుపున కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఇవాళ(శుక్రవారం) విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ... 2023 డిసెంబర్ 11వ తేదీన ఇచ్చిన నోటిఫికేషన్ రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని వైఎస్ షర్మిల చెప్పారు. తప్పులను సరిదిద్దకుంటే నష్టం జరుగుతుందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వైఎస్ షర్మిల అన్నారు. న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే పరిస్థితులు ఉంటాయని అభ్యర్థులు చెబుతున్నారని తెలిపారు. రోస్టర్ విధానంలో తప్పుల తడకతో ఝార్ఖండ్‌లో నోటిఫికేషన్ రద్దయ్యిందని గుర్తుచేశారు. ఉద్యోగాలు పోయే పరిస్థితులు ఏపీలో కూడా ఎదురవుతాయని అభ్యర్థులు భయపడుతున్నారని వైఎస్ షర్మిల చెప్పారు. తప్పులు సరిదిద్దాలని అభ్యర్థులు కోరుతున్నారని వైఎస్ షర్మిల అన్నారు.

# మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు లక్ష్యం

**పటిష్టమైన పాలనకు 30 సూత్రాల ఎజెండా**

**ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు అమలు**

**వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

అమరావతి,ఫిబ్రవరి21(సాక్ష్యం): ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు, వైద్య,ఆరోగ్య శాఖ పర్యవేక్షణ, పరిపాలనను పటిష్టం చేసే లక్ష్యంతో మంత్రి సత్యకుమార్ యాదవ్ 30 అంశాలతో కూడిన ఎజెండాను రూపొందించారు. ఆయా అంశలపై నిర్దిష్ట కాలపరిమితుల మేరకు నిరంతర ప్రయాస, పనితీరు, ఫలితాల సమీక్షలు జరపాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబును మంత్రి ఆదేశించారు. గతేడాది జూన్‌లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ఆరోగ్య శాఖకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిర్వహించిన వివిధ సమీక్షా సమావేశాల్లో ఇచ్చిన ఆదేశాలు, ఆలోచనలు, వైద్య సేవలు, మంత్రిత్వ శాఖ పనితీరుపై మంత్రి సత్యకుమార్ యాదవ్ చేసిన సమీక్షల్లో వెల్లడైన అంశాల ఆధారంగా ఈ ఎజెండాను ఆయన రూపొందించారు. ఎజెండాలోని ప్రధానాంశాల మేరకు.. ఆరోగ్యరంగానికి సంబంధించి స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ పత్రంలోని లక్ష్యాల్ని, మార్గాల్ని ప్రజలకు తెలిపి లక్ష్య సాధన ప్రయత్నంలో సంబంధిత అందర్నీ భాగస్వాములను చేయడం. వాట్సాప్ ద్వారా ప్రజలకందించే వైద్య సేవల్ని గుర్తించి తగు చర్యల్ని చేపట్టడం.. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు త్వరితగతిన నిర్ణయాల్ని తీసుకునేందుకు అవసరమైన వికేంద్రీకరణ చేపట్టడం, వైద్య సేవల్లో కృత్రిమ మేథ పూర్తి వినియోగ అవకాశాల్ని గుర్తించి ఆమేరకు చర్యల్ని చేపట్టడం జరుగుతందన్నారు. డిజిటల్ వైద్య సేవల్ని విస్తృతం చేయడంతో పాటు... వైద్యులు, ఇతర సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. వివిధ పథకాల కింద కేంద్ర ప్రభుత్వ సాయాన్ని రాబట్టడం, వివిధ విభాగాధిపతులు, వైద్యులు, అధికారుల పనితీరును నిస్పక్షపాతంగా ఫలితాల ప్రాతిపదికన మదింపు చేయడం, వివిధ స్థాయిల్లో జవాబుదారీతనం కోసం పటిష్ట చర్యలు, పర్యవేక్షణ అవసరమని గుర్తించామని అన్నారు. అవినీతిని అరికట్టడానికి పటిష్ట చర్యలు తీసుకుంటూ... విభాగాధిపతులు, వివిధ పథకాల నోడల్ అధికారులు పథకాల అమలు, పనితీరుపై నెలవారీ నివేదికల్ని అందించడం-వాటిని సమీక్షించడం జరుగుతందని మంత్రి అన్నారు. ప్రజల్లో సరైన శుభ్రత, ఆరోగ్యపు అలవాట్లను పెంచడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం, రాష్ట్రం, దేశ విదేశాల్లో ఆరోగ్య సేవల తీరును మదింపు చేసి సేవల నాణ్యత, తీరు పెంచడానికి మంత్రిత్వ శాఖకు సలహాలిచ్చేందుకు వైద్య, ఆరోగ్యరంగ నిష్ణాతులతోసలహా /సంప్రదింపుల కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ఆగస్టు నెలలో విడుదల చేసిన 30-సూత్రాల ప్రణాళిక మేరకు ప్రభుత్వాసుపత్రుల్లో ప్రగతిని నిరంతరం సమీక్షించడం,అన్నిఅసెంబ్లీ నియోజక వర్గాల్లో స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు చేస్తామన్నారు. హైబ్రిడ్ విధానంలో రూ.25 లక్షల బీమాను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా త్వరలో ప్రవేశపెట్టడం, పిపిపి విధానంలో 10 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్వహణ దిశగా వేగవంతమైన చర్యల్ని చేపట్టడం ముఖ్యమని చెప్పారు. ఈ ఎజెండా అమలుపై వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ నెలవారీ సమీక్షలు నిర్వహిస్తామన్నారు.

# మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలి

**ఎగుమతులకు అనుగుణంగా అవకాశాలు**

**అంతర్జాతీయంగా మిర్చికి మార్కెట్ కల్పించాలి**

**శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో రామ్మోహన్ నాయుడు చర్చలు**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21(సాక్ష్యం): ఏపీలోని మిర్చి రైతులను ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కోరామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. మిర్చికి రూ.11,600 పైగా మద్దతు ధర ఇవ్వాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశామన్నారు. ఢిల్లీలో కేంద్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కీలక సమావేశం అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మిర్చి ఎగుమతులు, ఏపీ మిర్చికి అంతర్జాతీయ మార్కెట్ కల్పించే అంశంపై భేటీలో చర్చించామని అన్నారు. సమస్య చెప్పిన వెంటనే కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ స్పందించారు. ఎగుమతిదారులతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని



అన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చుకు మధ్య తేడా పరిశీలిస్తామన్నారు. ఏపీలో మిర్చి రైతులు కష్టాల్లో ఉన్నారని చెప్పాం. రాయలసీమ, గుంటూరు, పల్నాడు జిల్లాల మిర్చి రైతులకు లబ్ది కలిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ నాయుడు తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజ్ఞప్తితో ఏపీ మిర్చి రైతుల సమస్యలపై కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి చర్యలు చేపట్టినట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. మిర్చి రైతుల సమస్యలను సీఎం చంద్రబాబు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని, మిర్చి ఎగుమతులు పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. మిర్చి రైతుల సమస్యలపై శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సుదీర్ఘ సమావేశం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు సమావేశంలో పాల్గొన్నారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకునే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మిర్చి ఉత్పత్తి వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం లెక్కిస్తే రూ. 11,600 వచ్చిందని.. అంతకంటే ఎక్కువ మొత్తంలో రైతులకు అందేలా చర్యలు తీసుకుంటు న్నారని వెల్లడించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు మిర్చి ఎగుమతులు జరగడం లేదన్నారు. మిర్చి ఎగుమతులు పెంచడం గురించి కూడా ఇవాల్టి సమావేశంలో చర్చించామన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతులు, ఎగుమతిదారులతో సదస్సు పెట్టాలని నిర్ణయించామని తెలిపారు. సదస్సు ద్వారా వచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా మిర్చి ఎగుమతులు పెంచడంపై దృష్టి పెడతామన్నారు. మిర్చి రైతుల ఆదాయం ఎలా పెంచాలన్నదే అందరం ఆలోచిస్తున్నామని చెప్పారు. చంద్రబాబు నాయుడు నేరుగా ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తెచ్చారన్నారు. రైతుల కష్టం తెలిసిన వ్యక్తి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అని.. నిన్న ఢిల్లీలో లేనప్పటికీ మధ్యప్రదేశ్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ సీఎంతో మాట్లాడారని తెలిపారు. ఈరోజు ఢిల్లీ వచ్చిన వెంటనే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించారన్నారు.మార్కెట్ రేటుకు, రైతుల పెట్టుబడి వ్యయానికి మధ్య ఉన్న గ్యాప్‌ను కేంద్రం నుంచి నిధులు తెచ్చి ఆదుకోవాలని చూస్తున్నామన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని రూ. 11,600 కంటే ఎక్కువగా నిర్ణయించాలని ఐసీఏఆర్‌ను కోరినట్లు చెప్పారు. మిర్చి ఎక్స్‌పోర్ట్స్ గతంలో జరిగినట్టు ఇప్పుడు జరగడం లేదని అన్నారు. మిర్చి పంట సేకరణను అత్యవసరంగా చేయిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. మార్కెట్ ఇంటర్వెన్షన్స్ స్కీం కింద 75? వరకు పొడిగిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్నారు. ఏపీలో మిర్చికి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద క్వింటాల్‌కు 11600 లేదా ఉత్పత్తి వ్యయం జోడించి రూ.12,000 పైచిలుకు ధరను అందించాలని అడిగామన్నారు. ధర విషయంలో ఐసీఏఆర్ అధికారులకు కేంద్రమంత్రి ఆదేశాలిచ్చారని.. ఎగుమతులను స్థిరీకరించే అంశంపైన సమావేశంలో చర్చకు వచ్చిందన్నారు. ఎగుమతుల సమస్యను పరిష్కరించడానికి ఎగుమతి దారులతో సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మిర్చి రైతుల విషయంలో వీలైనంత త్వరగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## విదేశాలతో పోలిస్తే పెట్రో ధరలు మనవద్దే తక్కువ

**ఎపికి అనేక రంగాల్లో భారీగా కేటాయింపులు**

**విజవాడ బడ్జెట్ రివ్యూలో కేంద్రమంత్రి హరదీప్ సింగ్ పూరి**

విజయవాడ,ఫిబ్రవరి21(సాక్ష్యం): పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హరదీప్ సింగ్ పూరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. అలాగే పెట్రోలియం రేట్లు మిగతా దేశాలతో పోలిస్తే వినియోగించే క్రూడ్ ఆయిల్ రోజుకు 5.5 మిలియన్ బ్యారల్స్ కు పెరిగింది.. మోడీ సారథ్యంలో భారతదేశ వైభవం విశ్వ వ్యాప్తం అయ్యింది.. ప్రపంచ దేశాలు మన భారత్ వైపు చూస్తున్నాయి.. దేశ ప్రజల కోసం పలు ఆంధ్రప్రదేశ్ లో 2,525 కి.మీ. జాతీయ రహదారి కారిడార్ల అభివృద్ధి. ఏపీలో 14,000 కోట్ల విలువైన బెంగళూరు- కడప-విజయవాడ ఎక్స్ ప్రెస్ హైవేలకు 14 ప్యాకేజీలకు శంకుస్థాపన చేశారు. 2024-25 కేంద్ర బ్జడెట్




భారత్‌లో తగ్గాయన్నారు.. విజయవాడలో కేంద్ర బ్జడెట్ అవగాహన సమావేశానికి హాజరైన ఆయన.. ముందుగా మీడియాతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లను ఢిల్లీ సీఎం ప్రమాణ స్వీకారంలో కలిసానన్నారు.. ట్రంప్ తన మార్క్ చూపించాలనుకున్నా దున్నారు.. ఢిల్లీలో బీజేపీ సర్కార్ వచ్చింది.. బీహార్ లో కూడా గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.. అయితే, కాంగ్రెస్ నేతల కామెంట్లపై స్పందించాల్సిన అవసరం లేదని హరదీప్ సింగ్ పూరి అన్నారు. 2022లో శ్రీకాకుళంలో నేచురల్ గ్యాస్ ప్రాజెక్టుకు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.. 2014 నుంచి మంచి నెట్‌వర్క్ ఏపీకి ఇచ్చాం.. శ్రీశైలం, సిహాచలం ఆలయాల అభివృద్ధికి ప్రసాద్ స్కీం కింద నిధులు ఇచ్చాం అని అన్నారు ఏపీ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందజేస్తోందన్న ఆయన.. ఏపీకి డైనమిక్ సీఎం చంద్రబాబు ఉన్నారని ఉద్ఘాటించారు. ఆయన దూరదృష్టి, ముందుచూపుతో ఏపీని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. సీఎం, డిప్యూటీ సీఎం.. రాష్ట్ర ప్రజల క్షేమం, అభివృద్ధి కోసం వారు ఎంతో కష్ట పడుతున్నారని తెలిపారు. మోడీ 3.0లో ఇది పూర్తి బడ్జెట్.. 4వ అతి పెద్ద ఆర్థిక శక్తిగా భారత్ ఎదగనుంది.. భారత్ లో ఎయిర్‌పోర్టులు 75 నుంచి 150కి పెరిగాయి? భారత్ సంక్షేమ పథకాలతో పాటు, ఉచితంగా బియ్యం ఇస్తున్నాం.. ఏపీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కేంద్రం సహకారం అందిస్తుందన్నారు.. ఇరిగేషన్ ప్రాజెక్టులు, రాజధాని, పోర్ట్ ల నిర్మాణం కోసం నిధులు కేటాయించారు.. ప్రధానమంత్రి మోదీ ఎయిమ్స్ మంగళగిరిని జాతికి అంకితం చేశారు.. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద అమరావతి, కాకినాడ, తిరుపతి, విశాఖపట్నం ఎంపిక చేశారు. ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద 3 ఇండస్ట్రియల్ కారిడార్లను అభివృద్ధి చేస్తున్నారు.. పోలవరం నీటిపారుదల ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి, త్వరితగతిన పూర్తి చేస్తాం.. దేశవ్యాప్తంగా పౌర/రక్షణ రంగంలో 85 కొత్త కేంద్రీయ విద్యాలయాల్లో 8 ఆంధ్రప్రదేశ్ లో ఉన్నాయి.. ఏపీలోని దగదర్తి, భోగాపురం, ఓర్వకల్లు (కర్నూలు) వద్ద గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను ఏర్పాటుకు ఆమోదం తెలిపాం.. తిరుపతి, విజయవాడలోని విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేస్తున్నాం.. ప్రధానమంత్రి మోడీ కడప విమానాశ్రయం కొత్త టెర్మినల్ భవనానికి శ్రీకారం చుట్టారు.. ఏపీలో 4,741 కి.మీ.కు పైగా జాతీయ రహదారులు నిర్మాణం చేశాం.. భారతమాల ప్రాజెక్ట్ కింద 5 గ్రీన్ ఫీల్డ్ కారిడార్లు నిర్మాణం.. భారతామాల పరియోజన దశ 1 కింద లో రైల్వే రంగంలో మౌలిక సదుపాయాల కొరకు ఏపీకి రికార్డు స్థాయి కేటాయింపులు జరిగాయన్నారు. 2009-2014 నుండి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండింటికీ సగటు కేటాయింపు 886 కోట్లు.. 2024-25లో ఆంధ్రప్రదేశ్ కు కేటాయింపు 11 రెట్లు అదనంగా 9,417 కోట్లు.. ఎర్రుపాలెం అమరావతి మీదుగా నంబూరు మధ్య 57 కి.మీ.ల కొత్త లైన్ నిర్మాణం 5 సంవత్సరాలలో పూర్తి అవుతుంది.. ఏపీ 100 శాతం విద్యుదీకరణ చేయబడింది. ఏపీలో 6 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి.. 2014 నుండి 743 రైల్వే ÷÷-లఓల్గ÷వర్లు మరియు అండర్ బ్రిడ్జిలు నిర్మించబడ్డాయి.. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో 73 రైల్వే స్టేషన్లను పునరుద్ధరిస్తున్నారు.. విశాఖపట్నంలో రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు.. ఎయిమ్స్ మంగళగిరిలో సౌకర్యాలు,సేవలను మరింత విస్తరించారు.. వైద్య పరికరాలు మరియు బల్క్ డ్రగ్స్ కోసం ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం కింద కాకినాడలో ప్రాజెక్టును ప్రారంభించారు .. అచ్యుతపురంలో ఇ÷ూఎ ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. ఇలా బ్జడెట్ లో కేటాయింపులు చేసినవే కాకుండా అదనంగా ఏపీ అభివృద్ధికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందన్నారు.

## మహిళల రక్షణ విషయంలో రాజీపడరాదు

**పోలీసులు కఠిన వైఖరి అవలంబించాల్సిందే**

**ఉన్నతాధికారులతో సమీక్షలో హోంమంత్రి అనిత**

అమరావతి,ఫిబ్రవరి21(సాక్ష్యం): మహిళల రక్షణ విషయంలో పోలీసులు కఠిన వైఖరి అవలంబించాలని ఏపీ హోంమంత్రి అనిత ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇతర పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహిళల రక్షణ విషయంలో కూటమి ప్రభుత్వం స్పష్టమైన వైఖరి కలిగి ఉందని.. విద్య, సాధికారత, భద్రత విషయంలో రాజీ ఉండదన్నారు. మహిళల రక్షణ కోసం హెల్ప్ డెస్కుల ఏర్పాటు, అవసరమైన సిబ్బంది ఏర్పాటుపై చర్చించారు. 'సురక్ష' పేరుతో ప్రత్యేక యాప్ రూపకల్పనపై కీలక సూచనలు చేశారు.. ఏదేమైనా మహిళల రక్షణ విషయంలో ఎట్టి





పరిస్థితుల్లో రాజీ పదద్దని స్పష్టం చేశారు.. మహిళల రక్షణ కోసం స్పెషల్ వింగ్ ఏర్పాటు చేసి.. అవసరమైన సిబ్బంది ఏర్పాటు, వారికి ట్రైనింగ్ ఇవ్వాలని ఆదేశించారు. యాప్ రూపకల్పన మహిళా దినోత్సవమైన మార్చి 8 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.. మహిళలు, చిన్నారుల రక్షణ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. పోక్సో కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేలా ఛార్జిషీట్‌లు పకడ్బందీగా తయారు చేయాలని సూచించారు. ప్రతి జిల్లాలో సురక్ష టీమ్ లు పెట్టి 24 గంటలు నిఘా ఉంచాలని ఆదేశించారు. 112, 181, 1098 వంటి హెల్ప్ లైన్లపై ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని.. ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలకు దగ్గరై.. నేరాలు తగ్గించాలని సూచించారు.. రాష్ట్రవ్యాప్తంగా నేరాలు జరిగే ఆస్కారమున్న ప్రతి ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు, నిఘా పెంపు వంటి చర్యలు చేపట్టాలని.. అదే సమయంలో టెక్నాలజీని ఉపయోగించుకొని డ్రోన్ల వినియోగం కూడా పెంచాలన్నారు. సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో మహిళలను దూషిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దానిపై యువతలో అవగాహన పెంచే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళల రక్షణ కోసం పోలీస్ కాల్ సెంటర్ ఏర్పాటు చేసి 24 గంటలు డీఎస్పీ స్థాయి అధికారులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

## హార్దిక్‌ను ట్రోల్ చేస్తున్న నెటిజన్లు

ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో శుభ్‌మాన్ గిల్ 101 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. బంగ్లాదేశ్‌పై గిల్ చేసిన ఈ సెంచరీలో 2 సిక్సర్లు, 9 ఫోర్లు బాదాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో గిల్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ వరించింది. గిల్ చేసిన ఈ సెంచరీలో కేఎల్ రాహుల్ పాత్ర చాలా ఎక్కువ ఉందని సోషల్ మీడియాలో అభిమానులు కితాబు ఇస్తున్నారు.



గిల్ తన సెంచరీ పూర్తి చేయడానికి తన అర్ధ సెంచరీని రాహుల్ త్యాగం చేశాడు. ఒక వేళ రాహుల్ ఔటై ఉంటే హార్దిక్ పాండ్యా వచ్చే వాడని అతను పెద్ద షాట్లు ఆడేవాడని ట్రోల్ చేస్తున్నారు. హార్దిక్ వచ్చి ఉంటే మాత్రం గిల్ సెంచరీ గురించి మర్చిపోవాల్సిందనంటూ సెటైర్లు వేస్తున్నారు. 229 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు రోహిత్ శర్మ, గిల్ అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 69 పరుగులు జోడించారు. ఈ జోడీ జోరు మీద ఉన్న టైంలో రోహిత్ వికెట్ పడింది. ఆ తర్వాత మ్యాచ్ కాస్త నెమ్మదించింది. ఇలా 144 పరుగుల వద్ద నాల్గు వికెట్లను కోల్పోయింది టీమిండియా. ఒకవైపు వికెట్లు పడుతుంటే గిల్ మాత్రం ఏకాగ్రతతో ఆడుతూ వచ్చాడు. తర్వాత అతనికి కెఎల్ రాహుల్ మంచి మద్దతు ఇచ్చాడు. దీంతో ఇద్దరూ కలిసి జట్టును విజయపథంలోకి తీసుకెళ్లారు. రాహుల్ 47 బంతుల్లో 41 పరుగులు చేశాడు. కెఎల్ రాహుల్ తన అర్ధ సెంచరీ గురించి ఏ మాత్రం పట్టించుకోలేదు. శుభ్‌మాన్ గిల్ సెంచరీ పూర్తి చేసేలా సహకారం అందించాడు ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులు రాసుకొస్తున్నారు. రాహుల్ ఔట్ అయ్యి, హార్దిక్ పాండ్యా మైదానంలోకి వచ్చి ఉంటే దూకుడుగా ఆడేవాడని గుర్తు చేస్తున్నారు. ఈ దూకుడుతో గిల్ సెంచరీ కోల్పోవాల్సి వచ్చేదని అంటున్నారు. "2023 ప్రపంచ కప్‌లో కూడా విరాట్ కోహ్లీ సెంచరీకి రాహుల్ సహకరించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు అభిమానులు. అప్పుడు కూడా తన అర్ధ సెంచరీ గురించి కెఎల్ రాహుల్ పట్టించుకోలేదు ఇప్పుడు కూడా అదే చేశాడని అంటున్నారు.

## బ్యాటింగ్ చేస్తున్నప్పుడు డ్రెస్సింగ్ రూమ్ నుంచి మెసేజ్ వచ్చింది

### శుభ్‌మన్ గిల్ కీలక వ్యాఖ్యలు



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని టీమిండియా ఘనంగా ఆరంభించింది. తాజాగా దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్ లో 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. బౌలింగ్‌లో షమీ 5 వికెట్లతో చెలరేగి ఆడగా.. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్ అదిరే శతకంతో మెరిశాడు. చివరి వరకు క్రీజులో ఉండి జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ నేపథ్యంలో తన ప్రదర్శనపై సంతోషం వ్యక్తం చేశాడు శుభ్‌మన్ గిల్. తాను బ్యాటింగ్ చేస్తున్నప్పుడు డ్రెస్సింగ్ రూమ్ నుంచి వచ్చిన మెసేజ్ గురించి తెలిపాడు. "నేను ఆడిన అత్యంత సంతృప్తికరమైన ఇన్నింగ్స్‌లలో ఇదీ ఒకటి. ఐసీసీ ఈవెంట్లలో నా తొలి సెంచరీ. నా ప్రదర్శనతో చాలా చాలా ఆనందంగా ఉన్నాను. నేను, రోహిత్ భాయ్ క్రీజులోకి వెళ్లినప్పుడు.. ఆఫ్ స్టంప్ వెలుపల ఉన్న బంతులు బ్యాట్‌పైకి రాకపోవడంతో బంతిని కట్ చేయడం అంత సులభం కాదని భావించాం. అందుకే నేను ఫాస్ట్ బౌలర్లపై ముందుకు వెళ్లి ఆడటానికి ప్రయత్నించాను. ఆ తర్వాత స్పిన్నర్లు వచ్చినప్పుడు, ఫ్రంట్ ఫూట్ తో సింగిల్స్ తీయడం అంత సులువు కాదని నేను కోహ్లీ మాట్లాడుకున్నాం. అందుకే బ్యాక్ ఫూట్ తో సింగిల్స్ తీసేందుకు ప్రయత్నించాం. ఓ దశలో మాపై కాస్త ఒత్తిడి ఏర్పడింది. అప్పుడు ఓ బ్యాటర్ చివరి వరకు క్రీజులో ఉండి బ్యాటింగ్ చేయాలని డ్రెస్సింగ్ రూమ్ నుంచి సందేశం వచ్చింది. నేను అదే చేశాను. ఇక నేను బాదిన రెండు సిక్స్ లలో మొదటి నాలో చాలా కాన్ఫిడెన్స్ ఇచ్చింది. రెండోది నేను సెంచరీ దగ్గర అవ్వడానికి తోడ్పడింది. ఫైనల్ గా రెండు నాకు ఎంతో సంతృప్తినిచ్చాయి." అని మ్యాచ్ అనంతరం తన ప్రదర్శన గురించి గిల్ హర్షం వ్యక్తం చేశాడు. బంతితో షమి (5/53), బ్యాటుతో శుభ్‌మన్ గిల్ (129 బంతుల్లో 9x4, 2x6 సాయంతో 101 నాటౌట్) అద్భుతంగా రాణించి.. బంగ్లాదేశ్ పై భారత జట్టు గెలవడంలో కీలకంగా వ్యవహరించారు. షమితో పాటు హర్షిత్ రాణా (3/31), అక్షర్ పటేల్ (2/43) కూడా చెలరేగి ఆడారు. దీంతో బంగ్లాదేశ్.. 49.4 ఓవర్లలో 228 పరుగులకు ఆలౌట్ అయింది. బ్యాటర్లలో హృదోయ్ (118 బంతుల్లో 6x4, 2x6 సాయంతో 100), జేకర్ అలీ (114 బంతుల్లో 4x4 సాయంతో 68) సెంచరీలో మెరవడంతో బంగ్లా ఆ స్కోర్ చేసింది. అనంతరం లక్ష్యాన్ని 46.3 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది టీమిండియా. ఇక తన తర్వాతి మ్యాచ్ ను ఆదివారం పాకిస్థాన్‌తో పోటీపడనుంది.

## జింబాబ్వే, ఐర్లాండ్‌లతో పోటీ పడండి

### పాక్ జట్టుకు మాజీల చురకలు

తాజాగా స్వదేశంలో ప్రారంభమైన ఛాంపియన్స్ ట్రోఫీని ఘోర పరాజయంతో ప్రారంభించింది పాకిస్థాన్ జట్టు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. దీంతో ఇప్పుడు పాక్ జట్టుపై ఆ దేశ మాజీ క్రికెటర్ల నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో తాజాగా పాక్ మాజీ వికెట్ కీపర్ కమ్రాన్ అక్మల్ ఆ జట్టు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జింబాబ్వే-ఐర్లాండ్‌తో సిరీసుల్లో ఆడుకోవాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అక్కడ గెలిచి ఛాంపియన్స్ ట్రోఫీలోకి రావాలంటూ చురకలంటించాడు. "ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి పాకిస్థాన్ వైదొలగాలి. జింబాబ్వే, ఐర్లాండ్‌ల మధ్య జరగనున్న సిరీస్‌లో పోటీపడాలి. అక్కడ గెలిచాక మా టీమ్‌కు ఛాంపియన్స్ ట్రోఫీలో పోటీపడే అర్హత ఉన్నట్లు. అయితే నేను ఇలా అనడానికి ఓ కారణం ఉంది. మా టీమ్ ఆటతీరు ఇలానే ఉంది. గత ఆరేడేళ్ల నుంచి మా జట్టు క్రికెట్ స్టాండర్డ్స్ అతి ఎ౹ ౦౹ ౦ ౦ ౧ా పడిపోయాయి" అని కమ్రాన్ అక్మల్ అన్నాడు. "పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో కివీస్ నిలకడైన ఆటతీరును కనబరిచింది.



మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ స్ట్రైక్‌ను రొటేట్ చేస్తూ ఆ జట్టు బ్యాటర్లు పరుగులు సాధించారు. తొలుత నెమ్మదిగా ఆడి మ్యాచ్ తమ కంట్రోల్‌లోకి వచ్చిందని భావించాక మళ్లీ దూకుడు పెంచారు. పరిణితి చెందిన జట్టు చేసే పని కూడా అదే. కనీసం కివీస్‌ను చూసైనా సరే పాక్ నేర్చుకోవాలి. టామ్ లేథమ్, విల్ యంగ్ నిలకడగా ఆడి సెంచరీ సాధించారు" అంటూ కమ్రాన్ అక్మల్ పేర్కొన్నాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, బుధవారం కివీస్ తో జరిగిన మ్యాచ్‌లో 60 పరుగుల తేడాతో ఓడింది. 321 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో పాక్ 47.2 ఓవర్లలో 260 స్కోర్‌కు ఆలౌట్ అయ్యింది. కుష్‌దీల్ షా (69 పరుగులు, 49 బంతుల్లో), బాబార్ అజామ్ (64 పరుగులు, 90 బంతుల్లో) హాఫ్ సెంచరీలు సాధించగా, సల్మాన్ అఘ (42 పరుగులు) ఆకట్టుకున్నాడు. కివీస్ బౌలర్లలో శాంట్నర్, ఓ రూర్కీ చెరో 3, హెన్రీ 2, బ్రెస్‌వెల్, స్మిత్ తలో 1 దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన కివీస్ 320-5 పరుగుల చేసింది.

## విరాట్ కోహ్లీ అద్భుతమైన బ్యాటర్



**దేశం కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు**

**ఛేజింగ్‌లో మాత్రం సచిన్ కంటే కోహ్లీనే గొప్ప**

**మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్**

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. విరాట్ కోహ్లీ అద్భుతమైన బ్యాటర్ అని, దేశం కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడని కొనియాడాడు. సచిన్ టెండూల్కర్ తనకు రోల్ మోడల్ అని చెప్పిన సెహ్వాగ్.. ఛేజింగ్‌లో మాత్రం సచిన్ కంటే కోహ్లీనే గొప్ప అని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. బంగ్లాదేశ్ విధించిన 229 పరుగుల లక్ష్యాన్ని 46.3 ఓవర్లలోనే పూర్తి చేసింది. అయితే ఈ లక్ష్యాన్ని టీమిండియా 35 ఓవర్లలోనే పూర్తి చేస్తుందని భావించానని సెహ్వాగ్ తెలిపాడు. ఈ టార్గెట్ ఛేజింగ్ విషయంలో ఏ మాత్రం కంగారు పడలేదని తెలిపాడు. తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడిన సెహ్వాగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'ప్రతీ ఆటగాడి ఫేవరేట్, నా రోల్ మోడల్ సచిన్ టెండూల్కర్. అతనితో కలిసి మైదానంలో అడుగుపెడుతుంటే సింహంతో అడవిలోకి వెళ్తున్నట్లు ఉండేది. ప్రతీ ఒక్కరు సచిన్‌ను చూసేవారు. అప్పుడు నేను నిశ్శబ్దంగా పరుగులు చేసేవాడిని. అయితే, లక్ష్య ఛేధనలో మాత్రం సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలో ఎవరు అంటే మాత్రం నేను కోహ్లీవైపే మొగ్గు చూపిస్తాను. 2011-12 నుంచి ఇప్పటి వరకు కోహ్లీ చాలా మారిపోయాడు. ముఖ్యంగా అతని ఫిట్‌నెస్, ఆటలో నిలకడ అద్భుతం. దేశం కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు. భారత్-బంగ్లాదేశ్ మ్యాచ్‌లో నేను ఏ దేశలో కంగారు పడలేదు. ఎందుకంటే ప్రత్యర్థి బంగ్లాదేశ్. నేను ఆడే సమయంలోనే బంగ్లాదేశ్‌ను చూసి ఎప్పుడూ భయపడలేదు. అలాంటిది ఇప్పుడు ఎలా టెన్షన్ పడుతాను. అసాధారణ ప్రదర్శన చేయడానికి బంగ్లాదేశ్ ఏమైనా పాకిస్థానా? ఆస్ట్రేలియానా? మ్యాచ్‌లో భారత్ నాలుగు వికెట్లు కోల్పోయినా సరే ఇబ్బందేమి లేదు. అయితే చాలా తేలికగా విజయం సాధించాల్సిన మ్యాచ్. రోహిత్, విరాట్, శ్రేయస్ అయ్యర్‌లో ఒకరు క్రీజులో ఉ ఒడుంటే భారత్ 35 ఓవర్లలోనే మ్యాచ్ ముగించేది.'అని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు.

### వన్డే క్రికెట్‌లో మరో అద్భుతమైన ఘనత

భారత స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ గురువారం వన్డే క్రికెట్‌లో మరో అద్భుతమైన ఘనత సాధించాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లో అతను మహ్మద్ అజారుద్దీన్ రికార్డును సమం చేస్తూ వన్డేల్లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన భారతీయుడిగా నిలిచాడు. 43వ ఓవర్‌లో లాంగ్-ఆన్ వద్ద మహమ్మద్ షమీ బౌలింగ్‌లో జాకర్ అలీ టాప్-ఎడ్జ్ ఇచ్చిన క్యాచ్‌ను కోహ్లీ పట్టి, తన 156వ వన్డే క్యాచ్‌ను నమోదు చేశాడు. ఈ ఘనతతో కోహ్లీ, అజారుద్దీన్ ఇప్పుడు భారత జట్టు తరపున అత్యధిక వన్డే క్యాచ్‌లు పట్టిన ఆటగాళ్లుగా నిలిచారు. ఈ జాబితాలో వారి తర్వాతి స్థానాల్లో సచిన్ టెండూల్కర్ (140), రాహుల్ ద్రవిడ్ (124), సురేష్ రైనా (102) ఉన్నారు. ఇదే మ్యాచ్‌లో, భారత స్టార్ పేసర్ మహమ్మద్ షమీ మరో అరుదైన రికార్డు నమోదు చేశాడు. అతను వన్డేల్లో 200 వికెట్లు తీసిన అత్యంత వేగవంతమైన భారతీయుడిగా నిలిచాడు. ఈ ప్రయాణంలో అతను జహీర్ ఖాన్ రికార్డును అధిగమించి, %×జజ% వైట్-బాల్ టోర్నమెంట్లలో భారతదేశం తరపున అత్యధిక వికెట్లు (60) తీసిన బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. బంగ్లాదేశ్ 5 వికెట్లకు 35 పరుగులతో తీవ్ర ఒత్తిడిలో ఉన్నప్పటికీ, జాకర్ అలీ-తోహిద్ హ్రిడోయ్ మధ్య గొప్ప భాగస్వామ్యం చోటు చేసుకుంది. హ్రిడోయ్ అద్భుతమైన శతకం సాధించడంతో బంగ్లాదేశ్ 228 పరుగుల గౌరవప్రదమైన స్కోర్‌ను సాధించగలిగింది. విరాట్ కోహ్లీ ఆటలో ఎక్కడైనా ఫీల్డింగ్ చేయగల సామర్థ్యం కలిగిన ఆటగాడు. ఫీల్డింగ్‌లో అతను చూపిన అథ్లెటిసిజం వలననే అతను ఈ మైలురాయిని అందుకున్నాడు. కోహ్లీ రాబోయే రోజులలో మహ్మద్ అజారుద్దీన్‌ను అధిగమించి భారత క్రికెట్ చరిత్రలో అత్యధిక వన్డే క్యాచ్‌ల రికార్డును తన పేరిట లిఖించుకోవడం ఖాయమని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేకాదు, శ్రీలంక మాజీ కెప్టెన్ మహేల జయవర్ధనే (218 క్యాచ్‌లు), ఆస్ట్రేలియా గ్రేట్ రికీ పాంటింగ్ (160o) వంటి దిగ్గజాలను అధిగమించి, వన్డే క్రికెట్‌లో అత్యుత్తమ ఫీల్డర్ల జాబితాలో ఉన్నత స్థాయికి చేరే అవకాశం కూడా అతనికి ఉంది. ఒక ఫీల్డర్‌గా, బ్యాటర్‌గా కోహ్లీ నిరూపించుకున్న ప్రతిభ అతనిని ప్రత్యేకంగా నిలబెట్టింది. ప్రతి మ్యాచ్‌లోనూ అతని అంకితభావం, చురుకుదనం భారత క్రికెట్‌కు ఒక విలువైన ఆస్తిగా మారింది. ఇక 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు విజయ సాధనంలో అతని ఫీల్డింగ్, బ్యాటింగ్ ఎంతటి ప్రభావం చూపుతుందో చూడాలి!

## గుజరాత్, కేరళ సెమీఫైనల్‌లో వివాదాస్పద అవుట్

కేరళ క్రికెట్ జట్టు 2024-25 రంజీ ట్రోఫీ ఫైనల్లోకి ప్రవేశించడం ద్వారా కొత్త చరిత్ర సృష్టించింది. కేరళ రంజీ ఫైనల్‌లోకి ప్రవేశించడం చరిత్రలో ఇదే తొలిసారి. ఫిబ్రవరి 26 నుంచి ప్రారంభమయ్యే ఫైనల్ మ్యాచ్‌లో విదర్భతో తలపడనుంది ఆ జట్టు. సెమీ-ఫైనల్స్‌లో కేరళ గుజరాత్‌తో హోరాహోరీగా తలపడి డ్రా చేసుకుంది. కానీ మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం ఉన్నందున కేరళను ఫైనల్‌కు పంపించారు. గుజరాత్ చివరి వికెట్ విషయంలో భారీ వివాదం చెలరేగింది. దీంతో ఈ మ్యాచ్ హాట్ టాపిక్ అయింది. సెమీఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన కేరళ 457 పరుగులు చేసింది. కేరళ తరఫున మహ్మద్ అజారుద్దీన్ 177 పరుగులతో అజేయంగా నిలిచాడు. 458 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ 9 వికెట్ల నష్టానికి 455 పరుగులు చేసింది. అప్పుడు మూడు పరుగులు చేస్తే గుజరాత్ గెలుస్తుంది ఒక వికెట్ తీస్తే కేరళ విజయం సాధిస్తుంది. ఇక్కడ రంజీ ట్రోఫీలో మ్యాచ్ డ్రా అయితే, మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం సాధించిన జట్టు గెలుస్తుంది. గుజరాత్ కేరళపై కనీసం ఒక పరుగు ఆధిక్యం పొందేలా చూసుకోవాలి. కానీ గుజరాత్ స్కోరు 455/9గా ఉన్నప్పుడు నాగవాస్వాలా క్రీజులో బ్యాటింగ్ చేస్తున్నాడు. అతను షాట్ కొట్టాడు. బంతి 'సిల్లీ మిడ్-ఆన్'లో ఉన్న ఫీల్డర్ హెల్మెట్‌ను తాకి పైకి లేచింది. గాల్లో ఉన్న బంతిని మరోవైపు ఉన్న సచిన్ బేబీ క్యాచ్ పట్టాడు. బంతి గాల్లో ల్యాండ్ కాలేదు కాబట్టి కేరళ ఆటగాళ్లు క్యాచ్ అవుట్ కోసం గట్టిగా అప్పీల్ చేశారు. నాగ్‌వాస్వాలా అవుట్ అయినట్టు అంపైర్ కూడా ప్రకటించేశాడు. దీంతో గుజరాత్ 455 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. దీంతో కేరళకు తొలి ఇన్నింగ్స్‌లో 2 పరుగుల ఆధిక్యం లభించింది. ఈ ఆధిక్యం ఆధారంగా, కేరళ ఫైనల్‌లోకి ప్రవేశించగలిగింది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ 2017 సంవత్సరంలో ఒక కొత్త రూల్ తీసుకొచ్చింది. ఈ రూల్ ప్రకారం బంతి ఫీల్డర్ హెల్మెట్‌ను తాకి క్యాచ్ పట్టినా రన్ అవుట్ చేసినా అది అవుట్‌గాని చూస్తారు. ఈ రూల్ ప్రకారం కేరళ జట్టు 74 ఏళ్ల తర్వాత రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకుంది. కేరళ క్రికెట్ జట్టు 1950 సంవత్సరంలో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆ జట్టు రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకోలేదు. ఇప్పుడు తొలిసారి ఫైనల్‌లో ఆడబోతోంది.



## ఐపీఎల్‌లో ఆడాలని ఉంది

### ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఆశాభావం



గాయం నుంచి త్వరగా కోలుకొని 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) కల్లా అందుబాటులోకి రావాలని ఉందంటూ ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఆశాభావం వ్యక్తం చేశాడు. చీలమండ గాయం కారణంగా 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైన కమిన్స్ ప్రస్తుతం నెమ్మదిగా కోలుకుంటున్నాడు. దీంతో తన టైమ్‌ను ఇప్పుడు ఈ సమయాన్ని రికవరీ కోసం అలాగే ఫ్యామిలీతో గడిపేందుకు ఉపయోగించుకున్నట్లు పేర్కొన్నాడు. ఈ బ్రేక్‌ని రాబోతున్న కీలక టోర్నీలు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, ఐపీఎల్‌కి ముందు పూర్తిగా కోలుకునేందుకు లభించిన అవకాశంగా భావిస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియాకు గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. కమిన్స్ సహా ఫాస్ట్ బౌలర్ హేజిల్‌వుడ్, ఆల్-రౌండర్లు మార్కస్ స్టాయినస్, మిచెల్ మార్ష్ వంటి కీలక ఆటగాళ్లను కోల్పోయింది. కమిన్స్ స్థానంలో వైస్ కెప్టెన్ స్టీవెన్ స్మిత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.ఇటీవల పాట్ కమిన్స్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'ఇది నాకు ఓ అద్భుతమైన నెల. ట్రైనింగ్ లేదా రాబోయే పర్యటన గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎలాంటి ఆలోచనలు లేకుండా పూర్తిగా ఫ్యామిలీతో సమయం గడపడం నిజంగా ప్రత్యేకమైంది. వచ్చే వారం నుంచి బౌలింగ్ చేయడం ప్రారంభించాలి. క్రమంగా కోలుకుని ఐపీఎల్‌కి సిద్ధంగా ఉండాలి.' అని చెప్పాడు. మొదట ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన ఆస్ట్రేలియా టీమ్‌లో కమిన్స్ ఉన్నాడు. తర్వాత అతడి ఫిట్‌నెస్‌పై సందేహాలు తీరకపోవడంతో పక్కన పెట్టారు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీ తర్వాత అతడు గాయపడ్డాడు. అతడి కెప్టెన్సీలో 2025 జనవరిలో ఆస్ట్రేలియా భారత్‌పై 3-1 తేడాతో టెస్ట్ సిరీస్ గెలిచింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 22న లాహోర్‌లో ఆడుతుంది. గ్రూప్ బీలోని మరో జట్టు ఇంగ్లండ్‌తో తలపడుతుంది. ఈ తరుణంలో కమిన్స్ ఇంకా రికవరీలోనే ఉన్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రానుండటంతో కమిన్స్ రికవరీకి క్రికెట్ ఆస్ట్రేలియా తగినంత సమయం ఇవ్వాలని భావించింది.

## ముంబై ఇండియన్స్ 2025 జెర్సీ విడుదల

ఐపీఎల్ 18వ షెడ్యూల్ ప్రకటించబడింది. కొన్ని ఫ్రాంచైజీలు రాబోయే సీజన్ కోసం తమ వ్యూహాన్ని రూపొందించడం ప్రారంభించాయి. ఇదిలా ఉండగా.. శుక్రవారం నాడు ఐపీఎల్ 2025 కోసం ముంబై ఇండియన్స్ తమ కొత్త జెర్సీని విడుదల చేసింది. దీంతో పాటు కెప్టెన్ హార్దిక్ పాండ్యా అభిమానులకు, జట్టు సభ్యులకు తన భావోద్వేగ సందేశాన్ని కూడా ఇచ్చాడు. పాండ్యా, కోర్ ప్లేయర్లు రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలకవర్మలతో కలిసి ఫ్రాంచైజీ అద్భుతమైన వారసత్వాన్ని కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. హార్దిక్ పాండ్యా మాట్లాడుతూ.. 2025లో ముంబై ఇండియన్స్ సత్తా చాటుతుందన్నాడు. ముంబై ఇండియన్స్ వారసత్వాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే అవకాశం వచ్చిందని అన్నాడు. నీలం, బంగారు రంగులతో ఈ జట్టు గర్వంగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. ఇది కేవలం జెర్సీ మాత్రమే కాదని.. ఇది



మేము ఇచ్చిన వాగ్దానమంటూ హార్దిక్ సందేశం ఇచ్చాడు. ముంబై ఇండియన్స్ కొత్త జెర్సీ చాలా ఆకర్షణీయంగా కనిపిస్తోంది. ఎప్పటిలాగే ముంబై ఇండియన్స్ జెర్సీలో నీలం, బంగారు రంగులను నిలుపుకుంది. నీలం రంగు జట్టు నమ్మకం, ఆత్మవిశ్వాసం, అపారమైన సామర్థ్యాన్ని సూచిస్తుంది. బంగారు రంగు గర్వం, విజయం, శ్రేష్ఠతను సూచిస్తుంది. జెర్సీ ఛాతీకి కుడి వైపున స్పాన్సర్ లోగో కనిపిస్తుంది. ముంబై ఇండియన్స్ లోగో ఎడమ వైపున కనిపిస్తుంది. ఐపీఎల్ 2025 వేలానికి ముందు ముంబై ఇండియన్స్ 5 మంది ఆటగాళ్లను నిలుపుకుంది. ఇందులో జస్ప్రీత్ బుమ్రా, రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, సూర్యకుమార్, తిలక్ వర్మ పేర్లు ఉన్నాయి. గత ఏడాది నవంబర్ లో జెడ్డాలో జరిగిన రెండు రోజుల మెగా వేలంలో ముంబై ఇండియన్స్ 18 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసి తన జట్టులో చేర్చుకుంది. ఐపీఎల్ 18వ సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనుంది. ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ తొలి మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడనుంది. ఈ రెండు జట్లు మార్చి 23న సీఎస్కే సొంత మైదానం చెపాక్ స్టేడియంలో తలపడతాయి.



## ఆకట్టుకుంటోన్న దండోరా' ఫస్ట్ బీట్ వీడియో

నేషనల్ అవార్డ్ గెలుచుకున్న చిత్రం 'కలర్ ఫోటో'..బ్లాక్‌బస్టర్ మూవీ 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించి అందరి దృష్టిని ఆకర్షించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ నుంచి మేకర్స్ ఫస్ట్ బీట్ పేరుతో వీడియో గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు.

ఫస్ట్ బీట్ వీడియోను గమనిస్తే.. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిల ప్రేమించి పెళ్లి చేసుకున్న, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండ జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కించారు. టెక్నాలజీ పరంగా ఎన్నో మలుపులు తీసుకుని ముందుకెళుతోన్న నేటి సమాజంలో ఇప్పటికీ ఇలాంటి దురాగతాలు జరుగుతున్నాయా? అని ఫస్ట్ బీట్ వీడియోను గమనిస్తుంటే ఆశ్చర్యమిస్తోంది.
తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు, రవికృష్ణ, మనీక చిక్కాల, అనూష తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

ప్రముఖ సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రఫీ, గ్యారీ బి.హెచ్ ఎడిటింగ్, క్రాంతి ప్రియమ్ ఆర్ట్ డైరెక్టర్, రేఖ భోగవరపు కాస్ట్యూమ్ డిజైనర్, ఎడ్వర్డ్ స్టీవ్‌సన్ పెరెజీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, అనీష్ మరిశెట్టి కో ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు.

## ఈ రోజు నుంచి 'ఆహా'లో స్ట్రీమింగ్ అవుతున్న బ్లాక్ బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ "మార్కో"

ఉన్ని ముకుందన్ బ్లాక్ బస్టర్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ మార్కో ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా ఈ రోజు నుంచి ఆహాలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రాన్ని దర్శకుడు హనీఫ్ అదేని రూపొందించారు. క్యూబ్ ఎంటర్ టైన్ మెంట్స్, ఉన్ని ముకుందన్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మించాయి. ఉన్ని ముకుందన్ తో పాటు సిద్ధిక్, జగదీష్, అభిమన్యు ఎస్ తిలకన్, కబీర్ దుహాన్ సింగ్, అన్సన్ పాల్, యుక్తి తరేజా కీలక పాత్రల్లో నటించారు. గతేడాది డిసెంబర్ 20న వరల్డ్ వైడ్ రిలీజ్ మలయాళ చిత్ర పరిశ్రమలో అత్యధిక వసూళ్లు సాధించింది. మార్కో తెలుగులోనూ రిలీజై ఘన విజయాన్ని అందుకుంది. ఆహా ఓటీటీ ద్వారా మార్కో సినిమా మరింతమంది మూవీ లవర్స్ కు రీచ్ కానుంది.



## మా అమ్మ అంజనమ్మ గారు క్షేమంగానే ఉన్నారు : మెగాస్టార్ చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి మాతృమూర్తి అంజనమ్మ గారు ఆరోగ్యం మీద సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వచ్చాయి. అంజనమ్మ గారికి అస్వస్థత అంటూ మీడియాలో వచ్చిన వార్తలను మెగాస్టార్ చిరంజీవి గారు ఖండించారు. ఈ మేరకు ఆయన ఈరోజు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా స్పందించారు.

'మా అమ్మ గారి ఆరోగ్యం బాగా లేదని, హాస్పిటల్‌లో చేర్పించామని మీడియాలో వస్తున్న వార్తలు నా దృష్టికి వచ్చాయి. కొన్ని రోజుల క్రితం ఆమె అస్వస్థతకు గురయ్యారు. కానీ ఆమె ప్రస్తుతం క్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నారు. మా అమ్మ గారి ఆరోగ్యం గురించి ఎలాంటి రూమర్లను మీడియా ప్రచురించొద్దని మనవి చేసుకుంటు న్నాను' అని అన్నారు.



## నవీన్ చంద్ర 'లెవెన్' నుంచి ఆండ్రియా జర్మియా పాడిన 'ఇక్కడ రా' సాంగ్ రిలీజ్

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో రూపొందిన రేసీ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ 'లెవెన్'. ఏఆర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై అజ్మల్ ఖాన్, రేయా హరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీని తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. శ్రుతిహాసన్ పాడిన 'ది డెవిల్ ఈజ్ వెయిటింగ్' సాంగ్ సెన్సేషన్ క్రియేట్ చేసింది.



తాజాగా మేకర్స్ ఈ మూవీ నుంచి ఇక్కడ రా సాంగ్ రిలీజ్ చేశారు. డి. ఇమ్మాన్ ఈ సాంగ్ ని ఫుట్ ట్యాపింగ్ డ్యాన్స్ నెంబర్ గా కంపోజ్ చేశారు. రాకేందు మౌళి రాసిన లిరిక్స్ క్యాచీగా వున్నాయి. ఈ పాటని ఆండ్రియా జెరెమియా పాడటంతో పాటు పెర్ఫార్మ్ చేయడం విశేషం. ఈ సాంగ్ లో ఆండ్రియా డ్యాన్స్ మూమెంట్స్ ఆకట్టుకున్నాయి. సిల నెరంగలిల్ సిల మణిధర్గళ్' చిత్రంలో నటించిన రేయా హరి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో 'విరుమండి' ఫేమ్ అభిరామి, 'వత్తికూచి' ఫేమ్ దిలీపన్, 'మద్రాస్' ఫేమ్ రిత్విక కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు. డి.ఇమ్మాన్ సంగీతం అందిస్తుండగా, బాలీవుడ్‌లో అనుభవం ఉన్న కార్తీక్ అశోక్ సినిమాటోగ్రఫర్ గా పని చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత శ్రీకాంత్ ఎన్.బి ఎడిటర్. సమ్మర్ లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# కోర్ట్' సినిమా తీసినందుకు చాలా గర్వపడుతున్నాను

### మార్చి 14న అద్భుతమైన సినిమా చూడబోతున్నారు

### సినిమా పూర్తయినప్పటికీ ఆడియన్స్ నిలబడి క్లాప్స్ కొడతారు

### ఖచ్చితంగా బ్లాక్ బస్టర్ కావాల్సిన సినిమా ఇది: నేచురల్ స్టార్ నాని

నేచురల్ స్టార్ నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పించిన మూవీ 'కోర్ట్' – స్టేట్ వర్సెస్ ఎ నోబడీ' ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటిస్తున్న నటిస్తున్న ఈ చిత్రాన్ని రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు.
ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. దీప్తి గంటా సహ నిర్మాతగా వ్యవహరించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై



మంచి బజ్ క్రియేట్ చేసింది. ఈ చిత్రం మార్చి 14న హోలీ పండుగ సందర్భంగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ కి మూవీ ప్రెజంటర్ నేచరల్ స్టార్ నాని చీఫ్ గెస్ట్ గా హాజరయ్యారు.

ప్రెస్ మీట్ లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. వీళ్ళందరితో 'కోర్టు' సినిమాని తీసి నేరం చేసింది నేనే. కావాలంటే అరెస్ట్ చేసుకోండి.(నవ్వుతూ) కానీ మార్చి 14 సినిమాని బ్లాక్ బస్టర్ చేయండి. ఈ సినిమా బ్లాక్ బస్టర్ కావాలి. వెరీ బ్యూటీఫుల్ ఫిల్మ్. దర్శి, రోషన్, శ్రీదేవి, డైరెక్టర్ జగదీశ్ అందరూ అద్భుతంగా చేశారు. ఈ సినిమా తీసినందుకు గర్వపడుతున్నాను. నాలోని కాన్ఫిడెన్స్ చూసి మీరే డిసైడ్ అవ్వండి..మార్చి 14న మీరు ఎంత మంచి సినిమా చూడబోతున్నారో. ఈ సినిమా చూశాను. ఇందులో ఎవరు హీరో అని చెప్పడం కష్టం. ఈ కథ చాలా సెన్సిటివ్ మేటర్. చాలా జాగ్రత్తలు తీసుకొని చేశాం. జగదీశ్ చాలా రీసెర్చ్ చేశారు. సినిమా పూర్తయినప్పటికీ నిలబడి క్లాప్స్ కొడతారు. ఇది నా గ్యారెంటీ. కోర్ట్ మూవీ గ్రేట్ ఐడియా, బ్యూటీఫుల్ లవ్ స్టోరీ. చాలా గ్రిప్పింగ్ డ్రామా. మైండ్ బ్లోయింగ్ పెర్ఫార్మెన్స్. ఇది అద్భుతమైన కోర్ట్ రూమ్ డ్రామా. గ్రేట్ మెసేజ్ వుంటుంది. ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకునే సినిమా అవుతుంది. జగదీశ్ చాలా హానెస్ట్ గా కథ చెప్పాడు. నేను అనుకున్న దానికంటే నెక్స్ట్ లెవల్ లో తీశాడు. కోర్టు సినిమా బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటు న్నాను. ఇలాంటి సినిమా బ్లాక్ బస్టర్ అయితే ఇండస్ట్రీ, ఆడియన్స్ ఒక అడుగు ముందుకి వేసినట్లే. ఎలాంటి సినిమాలు చేయడానికి ఇష్టపడతానో మీ అందరికీ తెలుసు. మార్చి 14న ఇంకోసారి క్లారిటీ వస్తుంది. ఒక కోర్ట్ రూమ్ డ్రామా చూసినప్పుడు ఆడియన్స్ కావాల్సిన అన్ని హైస్ ఇందులో వుంటాయి'అన్నారు.

నిర్మాత దీప్తి గంటా మాట్లాడుతూ.. నాని, ప్రశాంతి ప్రొడక్షన్ హౌస్ లో రెగ్యులర్ ప్రొడ్యూసర్ రూల్ బుక్ వుండదు. కథ నచ్చితే ఎంత అయినా పెడతారు. మా టీం విషయంలో చాలా ప్రౌడ్ గా వున్నాను. జగదీశ్ అద్భుతమైన స్క్రిప్ట్ రాశారు. అంతే అద్భుతంగా సినిమాని తీశాడు. మార్చి 14న చాలా మంచి సినిమా చూడబోతున్నారు. నిర్మాతగా ఈ అవకాశం ఇచ్చిన నానికి థాంక్ యూ. కోర్ట్ గ్రేట్ ఫిల్మ్. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది'అన్నారు

హీరో ప్రియదర్శి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. తెలుగు సినిమాకి స్వర్ణయుగం నడుస్తోంది. ఇలాంటి సమయంలో నాని అన్న అద్భుతమైన కథలతో సినిమాలు తీస్తున్నారు. నాని అన్నతో నటిస్తూ, స్ఫూర్తి పొందుతూ, అన్న బ్యానర్ లో సినిమా చేయడం లక్కీగా భావిస్తున్నాను. తెలుగు సినిమా గారాల చిన్నకొడుకు నాని అన్న. ఒక్క సిట్టింగ్ లో కథని ఓకే చేశారు. ఇప్పటి వరకూ సినిమాకి ఇచ్చిన రెస్పాన్స్ కి థాంక్ యూ. మీ నుంచి మరింత ప్రేమ కావాలి. ఇలాంటి సినిమాని సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను'అన్నారు

డైరెక్టర్ రామ్ జగదీష్ మాట్లాడుతూ..నాని గారి ప్రొడక్షన్ లో అన్నీ సక్సెస్ ఫుల్ సినిమాలే వచ్చాయి. అలాంటి సక్సెస్ ఫుల్ సినిమా ఇవ్వడం నా రెస్పాన్స్ బులిటీ, నన్ను బిలివ్ చేసిన నాని గారికి థాంక్ యూ. ఒక్క డౌట్ లేకుండా స్క్రిప్ట్ ని నమ్మి సినిమా చేశారు. గంటసేపు దర్శి క్యారెక్టర్ సినిమాలో ఉండదని తెలిసినా ఆయన ఒప్పుకున్నారంటే దర్శి ఎలాంటి నటుడు అర్ధం చేసుకోవచ్చు. లవ్ యూ అన్న. ఇలాంటి సినిమా చేయడానికి గొప్ప మనసు కావాలి. చందు జాబిల్లి మై లవ్. వారి క్యారెక్టర్స్ ఈ సినిమాకి బలం. దీప్తి గారు సెట్స్ లో వుంటే ఎప్పుడూ భయం వుండదు. చాలా కంఫర్ట్ ఫుల్ గా సినిమాని చేశాను. మా టీం అందరికీ థాంక్ యూ'అన్నారు.

యాక్టర్ రోషన్ మాట్లాడుతూ.. నన్ను సపోర్ట్ చేస్తున్న నాని అన్నకి థాంక్ యూ. ఈ పాత్రలో నన్ను ఎంపిక చేసిన డైరెక్టర్ గారికి, ప్రొడ్యూసర్ దీప్తి అక్క ప్రశాంతి గారికి థాంక్ యూ. దర్శి అన్న చాలా సపోర్ట్ చేశారు. మార్చి 14న సినిమా విడుదల కానుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది, చందు జాబిల్లితో ప్రేమలో పడిపోతారు'అన్నారు

యాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ.. ఈ సినిమా అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. నాపై నమ్మకం వుంచిన దర్శక నిర్మాతలు థాంక్ యూ. రోషన్ చాలా సపోర్ట్ చేశారు. మార్చి 14 రిలీజ్ అవుతుంది. తప్పకుండా వచ్చి చూడండి'అని కోరారు.


## ఓటిటిలోకి వస్తోన్న ఎమర్జెన్సీ

కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'ఎమ్జ్గ్గ÷న్సీ'. పలుమార్లు వాయిదా పడుతూ వచ్చి చివరకు జనవరి 17న థియేటర్లలో విడుదలై బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలకే పరిమితమైంది. త్వరలో ఇది ఓటీటీ వేదికగా ప్రేక్షకులకు అందుబాటులో ఉండనుందని కంగన తాజాగా ప్రకటించారు. నెట్‌ఫ్లిక్స్ వేదికగా మార్చి 17 నుంచి ఇది స్ట్రీమ్రింగ్ కానుందని తెలిపారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రాజకీయ జీవితాన్ని ఆధారంగా చేసుకొని 'ఎమర్జెన్సీ' చిత్రాన్ని రూపొందించారు. అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాన్ని ఆధారంగా చేసుకొని దీనిని సిద్ధం చేశారు. ఇందిరాగాంధీగా కంగనా నటించగా.. జయప్రకాశ్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, అటల్ బిహారీ వాజ్‌పేయిగా శ్రేయాస్ తల్పడే నటించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. రూ.60 కోట్లతో దీనిని రూపొందించగా.. రూ.21 కోట్లు మాత్రమే ఈ సినిమా రాబట్టినట్లు అంచనా.




## హరిహర వీరమల్లు నుంచి కొల్లగొట్టినాదిరో..పాట

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'హరిహర వీరమల్లు' నుండి సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ఫిబ్రవరి 24న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. కథానాయకుడు పవన్ కళ్యాణ్ తో పాటు కథానాయిక నిధి అగర్వాల్ పై ఈ పాటను నైట్ ఎఫెక్ట్స్ లో చిత్రీకరించారు. విశేషం ఏమంటే... ఇందులో అనసూయ భరద్వాజ్‌తో పాటు పూజిత పొన్నాడ కూడా స్పెషల్ అప్పీయరెన్స్ ఇచ్చింది. 'కోర కోర మీసాలతో, కొదమ కొదమ అడుగులతో... కొంటెకొంటె చణుకులతో, కొలిమి లాంటి మగటిమితో... సరసర వచ్చినాడు చిచ్చర పిడుగంటి వాడు' అంటూ సాగే ఈ పాటను చంద్రబోస్ రాశారు. దీనిని ఎం.ఎం. కీరవాణి స్వరపర్చగా, దీనిని మంగ్లీ , రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు.ఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు 'హరిహర వీరమల్లు' సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. అయితే బాలెన్స్ ఉన్న చిత్రీకరణ ను పూర్తి చేసే బాధ్యతను ఎ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ భుజానికి కెత్తుకున్నాడు. పవన్ కళ్యాణ్ పాల్గొనగా నాలుగు రోజుల ఎ÷–లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒక్కటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, అది మినహా మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.





## ఓ భామ అయ్యో రామ' చిత్రంతో అతిథి పాత్రలో మెరవమున్న సెన్సేషనల్ మాస్ దర్శకుడు హరీష్ శంకర్

వైవిధ్యమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యువ కథానాయకుడు సుహాస్ , మరో అందమైన ప్రేమకథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నాడు. ఈ చిత్రంలో ప్రతి ఫ్రేమ్‌లో ఎంటర్‌టైన్‌మెంట్ అందిస్తూ అందరిని అలరించడానికి సిద్ధమయ్యాడు హీరో సుహాస్ 'ఓ భామ అయ్యో రామ' అనే ఈ ప్రేమకథలో మలయాళ నటి మాళవిక మనోజ్ (జో ఫేమ్) కథానాయికగా పరిచయమవుతోంది. ఈ సినిమాను రామ్ గోధల తన తొలి ప్రయత్నంగా దర్శకత్వం చేస్తున్నారు,వీ ఆర్ట్స్ పతాకంపై హరీష్ నల్ల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ కథానాయకుడు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ఈ చిత్రాన్ని విడుదల చేయనుంది. కాగా ఈ చిత్రంలో ప్రముఖ మాస్ దర్శకుడు హరీష్ శంకర్ ఓ అతిథి పాత్రలో కనిపించబోతున్నాడు. సినిమాలో ఆయన గెస్ట్ రోల్ అందరిని సర్‌ప్రైజ్ చేస్తుంది. ఈ పాత్ర ఆయన చేస్తేనే బాగుంటుందని భావించిన మేకర్స్ హరీష్ శంకర్‌ను ఒప్పించి ఆయన పాత్రకు సంబంధించిన షూటింగ్‌ను ఇటీవల పూర్తిచేశారు. నిర్మాత మాట్లాడుతూ "సుహాస్ కెరీర్‌కు మైలురాయిగా నిలిచే చిత్రంగా ఇది ఉంటుంది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఓ బెస్ట్ క్వాలిటీ సినిమాను అందించబోతున్నాం. ఈ చిత్రంలో సున్నితమైన ప్రేమ భావోద్వేగాలతో పాటు అంతకు మించిన ఫన్ ఉంటుంది. ఈ చిత్రంలోని వినోదం ఆడియన్స్‌ను ఎంతో ఎంటర్‌టైన్ చేస్తుందనే నమ్మకం వుంది. హరీష్ శంకర్ గారు అడ్గగానే మా చిత్రంలో అతిథి పాత్రను చేసినందుకు ఆయన కృతజ్ఞతలు. ఈ వేసవిలో ఓ భామ అయ్యో రామ బెస్ట్ ఎంటర్ టైనర్ చిత్రంగా నిలుస్తుందనే నమ్మకం ఉంది' అన్నారు.
అంతేకాకుండా, కథలో మరిన్ని అంశాలను అందించేందుకు సీనియర్ నటి అనితా హసనందిని మరియు ప్రముఖ నటుడు అలి కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి అత్యుత్తమ సాంకేతిక బృందం పనిచేస్తోంది – మనికందన్ సినిమా టోగ్రఫీ చేయగా, రథన్ సంగీతాన్ని అందిస్తున్నారు. భవిన్ షా ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టగా, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైన్‌ను సమకూరుస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ చిత్రం 2025 వేసవి లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756